19-12Pg1exHMNWJQE.qxd:19-12Pg1exHMNWJQE.qxd 1/1/02 6:49 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

19-12-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 321 పేజీలు: 12 వెల: 6.50

భారత్‌పై ప్రతీకార పన్నులు తప్పవు: ట్రంప్ 5లో


99వ రాకెట్ ప్రయోగానికి షార్‌లో చురుగ్గా ఏర్పాట్లు

# భూకబ్జాదారులపై కొరడా

## ఆక్రమణలు చేస్తే 'పిడి' ప్రయోగం

## ఫ్రీహోల్డ్ భూముల్లో 4.47 లక్షల ఎకరాల్లో అవకతవకలు గుర్తించాం

## లాండ్ గ్రాబింగ్ చట్టం కఠినంగా అమలు: సిఎం చంద్రబాబు



**విజయవాడ, డిసెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీ తీసుకువచ్చిన లాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా ప్రజల్లో భయం పట్టుకుందని సిఎం చంద్రబాబు అన్నారు.ప్రజలకు వారి స్థలాలపై హక్కు కోల్పోకుండా గత ప్రభుత్వం పెట్టిన యాక్ట్‌ను రద్దు చేసామన్నారు. భూకబ్జాదారుల ఆట కట్టించేందుకు లాండ్ గ్రాబింగ్ యాక్ట్‌ను తీసుకుని రావడం జరిగిందన్నారు. అప్పటి ప్రభుత్వ పెద్దలు భూ వ్యవహారాలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేసి దందాలు చేశారని మండిపడ్డారు. ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా రాజ్యాంగ విరుద్ధంగా లాండ్ టైట్లింగ్ యాక్ట్ గత ప్రభుత్వం తెచ్చిందని సిఎం అన్నారు. సివిల్ జడ్జి అధికారాలన్నీ రెవెన్యూ ఉద్యోగులకు ఇచ్చారని తెలిపారు. ఇకనుంచి భూమిని ఆక్రమిస్తే శిక్షతో పాటు భూమి కూడా ఉండదని హెచ్చరించారు. శాంతిభద్రతలు అదుపులో ఉంటేనే పెట్టుబడులు వస్తాయని అందువల్ల పోలీసు వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నామని తెలిపారు. 'ఎక్స్' వేదిక ద్వారాను, సిఎంఓ కార్యాలయంలో విడుదల చేసిన సమాచార పత్రంలో సిఎం చంద్రబాబు పలు అంశాలు ప్రస్తావించారు. రాజకీయ ముసుగులో నేరాలు చేసే వాళ్లను వదిలిపెట్టమని హెచ్చరించారు. ఇష్టానుసారం చేయాలనుకుంటే మీ ఆటలు సాగవని అన్నారు. కర్నూలులో త్వరలోనే హైకోర్టు బెంచ్ ఏర్పాటు అవుతుందని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. లోకాయుక్త, ఎపి హెచ్ఆర్సీ తదితర సంస్థలు కూడా అక్కడే ఉంటాయని తెలిపారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలు కూడా అభివృద్ధి కావాలని సిఎం ఆకాంక్షించారు. గత ప్రభుత్వం 3 రాజధానుల పేరుతో >>2

## జల్‌జీవన్ ద్వారా

# ప్రతి ఇంటికి కొళాయి నీరు

## ఒక్కొక్కరికి 55 లీటర్ల నీరు ఇచ్చే ప్రణాళిక: డిప్యూటీ సిఎం పవన్



**విజయవాడ,డిసెంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** జల జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయి ఏర్పాటుచేసి మంచి నీరు అందిస్తామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.జల్ జీవన్ మిషన్ అమలు అమృతధార కార్యక్రమం వర్క్ షాపును ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ. జల జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయి ఏర్పాటుచేసి త్రాగునీరు అందిస్తామన్నారు. కుళాయిద్వారా నాణ్యమైన మంచి నీరు అందించాలన్నదే ఈ పథకంలక్ష్యమన్నారు. 2019 ఆగష్టులో ఈ పథకం ప్రారంభమైనా బోర్ వెల్స్ ద్వారా నీటిని అందించడానికే పరిమితమయ్యింది ఒక మనిషికి 55 లీటర్లు నీటిని ఇచ్చేలా కార్యాచరణ రూపొందించాం. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్రంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కలను మరింత సాకారం చేసేలా అడుగులు వేస్తున్నాం. నీటి సరఫరాలో వచ్చే ఇబ్బందులు గుర్తించి పరిష్కారం చూస్తున్నాం.

రాష్ట్రంలో జల్ జీవన్ మిషన్‌ను అమృత ధార పేరుతో అమలు చేస్తాం. జెల్ జీవన్ మిషన్‌లో లోపాలు, ఇబ్బందులు సరిచేసి త్రాగు నీటిని అందిస్తాం. నేను పంచాయత్ రాజ్ శాఖ మంత్రిగా రివ్యూ చేస్తే ఇందులో అనేక లోపాలు తెలిశాయి. ఈ పథకం అమలుకు ఒక్కో రాష్ట్రం ఒక్కో విధంగా లక్ష కోట్ల నుంచి 30 వేల కోట్ల వరకు అడిగారు. 2019 లో చిన్న రాష్ట్రం కేరళ రూ. 46 వేల కోట్లు అడిగితే.. గత ప్రభుత్వం మన ఏపిలో మాత్రం రూ. 26వేలకోట్లే అడిగింది. రిజర్వాయర్‌ల ద్వారా నీటిని తీసుకోవాల్సి ఉండగా.. వాటిపై దృష్టిపెట్టలేదు. కూటమిప్రభుత్వం వచ్చాక >>2

## రాష్ట్రంలో డైకిన్

# వెయ్యికోట్ల పెట్టుబడులు

**విజయవాడ డిసెంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** జపాన్‌కు చెందిన ఇండస్ట్రీస్ రూ.1000 కోట్ల పెట్టుబడితో కంప్రెసర్ల తయారీ యూనిట్‌ను శ్రీసిటీలో ఏర్పాటు చేయనుంది. ఎయిర్ కండిషనర్లు, రిఫ్రిజిరేషన్ పరికరాల తయారీ కంపెనీ డైకిన్‌కి మంచి గుర్తింపుఉంది. తైవాన్‌కు చెందిన రెచి ప్రిసిషెన్ కలిసి, ఇన్వర్టర్, నాన్ ఇన్వర్టర్ ఏసీలలో వినియోగించే రోటరీ కంప్రెసర్లను తయారు చేసి ఇక్కడి నుంచి కొన్ని దేశాలకు ఎగుమతి చేయనున్నట్లు ఆ సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ప్రాజెక్టులో >>2

# పెనుగొండకు కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు



**విజయవాడ, డిసెంబరు 18, ప్రభాత వార్త ప్రతినిధి :** అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షుడు, ప్రముఖ రచయిత పెనుగొండ లక్ష్మీనారాయణకు ప్రతి ష్మాకరమైన కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు దక్కింది. 'దీపిక' అభ్యుదయ వ్యాస సంపుటికి గాను కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వరిం చింది. కేంద్ర సాహిత్య అకాడమీ అధ్యక్షుడు మాధవ్ కౌశిక్ అధ్యక్షతన బుధవారం సమావేశమైన సాహిత్య అకాడమీ ఎగ్జిక్యూటివ్ బోర్డు ఈ పురస్కా రానికి ఎంపికైన పుస్తకాల పేర్లను ప్రకటిచింది. >>2

# అమరావతిలో శాశ్వత సివిల్స్ స్టడీ సర్కిల్

## రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత

**విజయువాడ,డిసెంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** కార్పొరేట్ స్టడీ సర్కిళ్లకు దీటుగా రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని బిసి సివిల్ సర్వీసెస్ స్టడీ సర్కిల్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర బీసీ సంక్షేమం; ఈడబ్ల్యూఎస్ సంక్షేమం; చేనేత, జౌళి శాఖామంత్రి ఎస్. సవిత అన్నారు.. అభ్యర్థులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బుధవారం విజయవాడ రూరల్, గొల్లపూడిలో రాష్ట్ర బిసి సివిల్ సర్వీసెస్ స్టడీ సర్కిల్‌ను మంత్రి సవిత.. శాసనసభ్యులు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, అధికారులతో కలిసి ప్రారంభించారు. డిజిటల్ తరగతిగదులు, డిజిటల్ లైబ్రరీ, డిస్కషన్ రూమ్స్ తదితరాలను కూడా ఆమె ప్రారంభించారు.

మహాత్మా జ్యోతిబా ఫూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ 600 మంది అభ్యర్థులు అర్హత పరీక్ష రాయగా.. 100 మంది ఉచిత సివిల్స్ శిక్షణకు ఎంపికయ్యారని వివరించారు. యువత స్టడీసర్కిల్‌లోని అవకాశా లను ఉపయోగించుకొని మంచి ఫలితాలు సాధించా >>2



బుధవారం విజయవాడలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి సవిత

# వాహనాలకు 'టోల్' వాత

## కొత్త నిబంధనలతో గగ్గోలు

**విజయవాడ డిసెంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** జాతీయ రహదారులపై టోల్‌ప్లాజా ఆకస్మికంగా పెంచారు. విజయవాడ - గుంటూరు మధ్య జాతీయ రహదారిపై కాజ వద్ద ఉన్న టోల్‌ప్లాజాలో వాహనాదారులు ఒకరోజులో ఎన్నిసార్లు రాకపోకలు సాగిస్తే అన్నిసార్లూ టోల్ మోత మోగుతోంది. రాష్ట్రంలోని 65 టోల్ ప్లాజాల్లో ఇదే పరిస్థితి. వీటీ బీవోటీ గడువు ముగియడంతో అక్టోబరు నుంచి కొత్త నిబంధన ప్రకారం టోల్ వసూళ్లు జరుగుతున్నాయి. సెప్టెంబరు వరకు ఒకసారి వెళితో కారుకు రూ.160 తిరుగు ప్రయాణంలో రూ.80 చెల్లిస్తే సరిపోయేది. 24 గంటల వ్యవధిలో మళ్లీ ఎన్నిసార్లు తిరిగినా టోల్ వసూళ్లు ఉండేవి కావు. కానీ అక్టోబరు నుంచి అమలులోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వ కొత్త నిబంధనల ప్రకారం ఎన్నిసార్లు తిరిగితే అన్నిసార్లూ ఒకవైపు పూర్తి ఫీజు, రెండోసారి సగం ఫీజు చొప్పున వసూలు చేస్తున్నారు. విజయవాడ గుంటూరు మధ్య నిత్యం వందలమంది వాహనాల్లో రాకపోకలు సాగిస్తుంటారు. వారిపై టోల్ రూపంలో >>2






బుధవారం విశాఖలో రక్షణశాఖ సహాయమంత్రి సంజయ్ సేథ్ నావికాదళం గౌరవ వందనం స్వీకరిస్తున్న దృశ్యం. 'నిర్దేశక్' నౌకను జలప్రవేశం చేయిస్తున్న కేంద్రమంత్రి

## నౌకా దళంలోకి శక్తిమంతమైన
# ఐఎన్ఎస్ 'నిర్దేశక్'
### జలప్రవేశం చేయించిన రక్షణ శాఖ సహాయమంత్రి సంజయ్‌సేథ్

**విశాఖపట్నం, డిసెంబరు 18, ప్రభాతవార్త:** భారత నౌకాదళంలోకి మరో శక్తివంతమైన నౌక అడుగు పెట్టింది. అత్యధిక సాంకేతిక పరిజ్ఞానాన్ని తనలో ఇముడ్చుకొని సముద్రం నిఘావిభాగంలో తనదైన ప్రతిభను కనబరిచేందుకు సిద్ధమైంది ఐఎన్ఎస్ నిర్దేశక్. 'నిర్దేశక్' అంటే నాయకత్వ లక్షణాలతో దిశా నిర్దేశం చేయడం. ఇదే లక్ష్యంగా ఈ నౌక పనిచేయబోతోంది. భారత నౌకాదళం ఇటువంటి నాలుగు నౌకల నిర్మాణానికి అనుమతులు ఇచ్చింది. ఇందులో ఇప్పటికే ఒక నౌక జల ప్రవేశం చేసి కార్యకలాపాలను కొనసాగిస్తుంది. ఇప్పుడు మరిన్నిఅత్యాధునిక హంగులతో నిర్మించిన ఈ నౌక సేవలందించేందుకు సిద్ధంగా ఉంది ఈ నౌకను రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్ బుధవారం డాక్యార్డ్‌లో లాంఛనంగా ప్రారంభించారు. తూర్పు నౌకాదళ ప్రధాన అధికారి వైస్ అడ్మిరల్ పెన్దార్కర్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. హైడ్రో గ్రాఫిక్ సర్వే కోసం ఐఎన్ఎస్ సంధాయక్ ఇప్పటికే భారత నౌకదళంలో సేవలందిస్తుండగా, దానికి అదనంగా ఇప్పుడు "ఐఎన్ ఎస్ నిర్దేశక్ నౌక" తూర్పు నౌక దళంచేరి .. హిందూ మహాసముద్రప్రాంతంలో అత్యంత కీలకమైన హైడ్రో గ్రాఫిక్ మేపింగ్ కోసం ఇది ఉపయోగపడనుంది. ముప్పై ఏళ్ల నుంచి సేవల అనంతరం పాత ఐఎన్ఎస్ నిర్దేశక్ 2014లో నౌకాదళం నుంచి వీడ్కోలు తీసుకుంది. దీని స్థానంలో కొత్త నౌక నిర్మాణం 2020 డిసెంబరు 1న ప్రారంభించారు. కోల్‌కతాలోని గార్డెన్ రీచ్ షిప్ బిల్డర్స్ సంస్థ ఈ నిర్మాణం చేపట్టింది. మే 2022లో ఈ నౌక బేసిన్ ట్రయిల్స్ నిర్వహించారు. విశాఖలోనిఐఎన్ఎస్ సర్కార్స్‌లో నిర్దేశక్ కార్యకలాపాలను సమన్వయం చేసేందుకు ప్రత్యేకంగా సెల్‌ను 2024 ఫిబ్రవరిలో ఏర్పాటు చేశారు. మే 2024లో 9నుంచి 13 వరకు కాంట్రాక్టర్ సీ ట్రయిల్స్ చేపట్టారు. జూలై 2024లో 15 నుంచి 17 వరకు ఫైనల్ మెషినరీ ట్రయిల్స్ పూర్తయ్యాయి.

కొల్‌కతా నిర్మాణ కేంద్రం నుంచి విశాఖకు ఈ ఏడాది ఆక్టోబరు 28న బయలు దేరి 30న చేరుకుంది. అక్టోబరులోనే ఈ నౌకను నిర్మాణ సంస్థ నేవీకి అప్పగించింది. ఈ సందర్భంగా కేంద్రమంత్రి సంజయ్ సేథ్ మాట్లాడుతూ ఈ నౌకను కోల్కతాలోని గార్డెన్ రీచ్ షిప్ బిల్డర్స్ అండ్ ఇంజనీర్స్‌లో 80 స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించామని తెలియజేశారు సముద్ర ప్రయాణ సమయంలో స్పష్టమైన హైడ్రోగ్రాఫిక్ సర్వేకు ఈ నౌకను వినియోగించడం ఉన్నామని చెప్పారు. ఈ నౌక భారత నౌకాదడానికి అత్యంత ప్రత్యేకమైనదని ఆయన కొనియాడారు. మిత్ర దేశాలకు సైతం ఈ నౌక సేవలను అందించనున్నామని ఆయన తెలిపారు. అత్యాధునిక సాంకేతిక నైపుణ్యం కలిగిన ఈ నౌకలో మల్టీ బీ్మ ఎకో సౌండ్, సైడ్ స్కానర్ సోనార్, అటానమస్ అండర్ వాటర్ వెహికల్ వంటి అధునాతన సాంకేతికత అందుబాటులో ఉంటుందని మంత్రి వివరించారు. అంతకుముందు తూర్పు నౌకాదళానికి చేరుకున్న మంత్రి సేథ్ సైనిక వందనాన్ని స్వీకరించారు. ఈ నౌక 110 మీటర్ల పొడవు.16 మీటర్ల వెడల్పు ఉంది. లోతు 3.9 మీటర్లు, బరువు 3813 టన్నులు కాగా, ఇందులో 230 మంది సిబ్బంది పని చేస్తారు. ఈనౌకకు కమాండింగ్ అధికారిగా కెప్టెన్ అజయ్ చౌహాన్ బాధ్యతలను నిర్వర్తిస్తారు. రెండు ఇంజన్లు ఉన్న ఈ నౌక గరిష్ట వేగం 18 నాటికల్ మైళ్లు.

# భూకబ్జాదారులపై కొరడా

>> మూడు ముక్కలాట ఆడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని సీఎం అన్నారు. తెలుగు గంగ, హంద్రీనీవా, గాలేరునగరి లాంటి ప్రాజెక్టులను అప్పట్లో టిడిపి ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. నదుల అనుసంధానంతో అన్ని ప్రాంతాలను సస్యశ్యామలం చేస్తామని అన్నారు. సీమకు తాగు, సాగునీటి సమస్య లేకుండా చేస్తామని ఎయిర్‌పోర్ట్స్, విద్య, పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దుతున్నామన్నారు. కొప్పర్తి, ఒర్వకల్ క్లస్టర్ల కోసం 5వేల కోట్లు కేటాయించినట్లు సీఎం స్పష్టం చేశారు. కడప, ప్రకాశం, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో భూ అక్రమాలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 4 లక్షల ఎకరాలకు పైగా ఫ్రీ హోల్డ్ భూముల అక్రమాలు జరిగాయని ఆరోపించారు. అందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి ల్యాండ్ గ్రాబింగ్ యాక్టు తీసుకువచ్చామని సిఎం స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో జరిగిన అవకతవకలన్నీ సరి చేయాల్సి ఉందని వెల్లడించారు.

జగనన్న కాలనీల్లో అనర్హులకు ఇచ్చిన ఇళ్లస్థలాల విషయంపై రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ విచారణ చేయాలని ఆదేశించారు. రెవెన్యూ అంశాలకు సంబంధించి పోలీసులకు వచ్చే ఫిర్యాదులపై జాయింట్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. భూ అక్రమాలకు సంబంధించి లాగిన్ వివరాలను సైబర్ నిపుణుల ద్వారా తెలుసుకుని సంబంధిత వ్యక్తులపై కేసులు పెట్టాలని ఆదేశించారు. భూ ఆక్రమణలపై కఠినంగా వ్యవహరిస్తే తప్ప భవిష్యత్తులో ఈ తరహా నేరాలు తగ్గవన్నారు. అంతిమంగా ప్రజలు మెచ్చుకునేలా కలెక్టర్లు వ్యవహరించాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో భూ కబ్జాలు జరగకుండా ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ తీసుకువచ్చామని రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా వెల్లడించారు. భూ ఆక్రమణల లాంటి వాటిని నేరంగా పరిగణిస్తూ నిందితులపై పీడీ యాక్ట్ పెట్టేలా చర్యలు చేపట్టామని వివరించారు. రీసర్వేలో చాలా పొరపాట్లు దొర్లాయని వాటిని సరిదిద్దేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. భూహక్కు పత్రాల్లో పార్టీలు, వ్యక్తుల ఫొటోలు లేకుండా ప్రభుత్వ అధికారిక ముద్రమాత్రమే ఉండేలా చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు.

2,444 గ్రామాల్లో రీసర్వే ప్రక్రియ జరిగితే 41 వేల వివాదాలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయని వీటి పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 4చోట్ల జోనల్ సదస్సులు కూడా నిర్వహిస్తున్నామని వెల్లడించారు. రెవెన్యూ శాఖలో తెచ్చిన సంస్కరణల కారణంగా కేంద్రం కూడా కొన్ని ప్రోత్సాహకాలు ఇచ్చిందని తెలిపారు. ఫ్రీహోల్డ్ భూముల్లో 4.47 లక్షల ఎకరాల్లో అవకతవకలు గుర్తించామని ఇందులో 25,284 ఎకరాలు రిజిస్ట్రేషన్లు చేసేశారని ప్రస్తుతం వాటిని నిలుపుదల చేశామన్నారు. అన్నమయ్య, సత్య సాయి, చిత్తూరు జిల్లాల్లో పెద్ద ఎత్తున ఫ్రీహోల్డ్ భూముల అవకతవకలు జరిగాయని అన్నారు. అక్రమంగా జరిగిన రిజిస్ట్రేషన్ పత్రాలను రద్దు చేయాలని ఆదేశించారు. వృద్ధులు యాచకుల్లా మారుతున్నారు: ప్రభుత్వానికి ప్రతిరూపంగా జిల్లా కలెక్టర్లు ప్రజల దృష్టిలో ఉంటారని సిసోడియా వ్యాఖ్యానించారు. ట్రాఫిక్ జంక్షన్ల వద్ద వృద్ధులు ఇళ్లకు దూరంగా ఉంటూ యాచకుల్లా మారుతున్నారని, వారు ఇళ్లకు దూరంగా ఉండకుండా చూడాలని సూచించారు. సీఆర్పీసీ 133 సెక్షన్ ప్రకారం వారి కుమారులు, కుమార్తెలకు నోటీసులు జారీ చేయాలని సూచించారు.

రెగ్యులేటరీ రోల్‌ను కలెక్టర్లు మర్చిపోవద్దని ఆర్పీ సిసోడియా విజ్ఞప్తి చేశారు. ఎంతమంది యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించారన్నది ముఖ్యమని సిఎం వ్యాఖ్యానించారు. అమరావతి తరహాలోనే పరిశ్రమ లకు భూములిచ్చే అంశంలో స్థానిక రైతులను కూడా భాగస్వాములను చేయాలని చంద్రబాబు ఆదేశించారు. ఆర్సెలార్ మిట్టల్ పరిశ్రమ, రామాయపట్నం వద్ద బిపిసిఎల్ రిఫైనరీ ఇలా వేర్వేరు పరిశ్రమలకు భూమి అవసరమని చంద్రబాబు తెలిపారు. వివిధ రంగాల్లో ఎంఎస్ఎంఈలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఒక పరిశ్రమ తయారు చేసిన ఉత్పత్తి మరో పరిశ్రమకు ముడి సరుకు అవుతుందని చంద్రబాబు వెల్లడించారు. డిజిటల్ కార్పొరేషన్ ఉద్యోగుల చేత అసభ్యంగా పోస్టులు పెట్టించారని ఇక భవిష్యత్‌లో ఎవరైనా ఆడబిడ్డల జోలికొస్తే ఏం చేయాలో చేసి చూపిస్తామని హెచ్చరించారు. ఆడబిడ్డల కోసం దేశమంతా అధ్యయనం చేసి చట్టాలు చేశామని నేరస్తుల గుండెల్లో రైళ్ల పరిగించేలా లా అండ్ ఆర్డర్ ఉంటుందని తెలిపారు.

రాష్ట్రంలో పోలీసు శాఖను బలోపేతం చేస్తున్నామని చంద్రబాబు తెలిపారు. పోలీసులు వేరేవాళ్లపై ఆధారపడకుండా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. 2,812 కొత్త పోలీసు వాహనాల కొనుగోలుకు నిధులు మంజూరు చేశామని కాని గత ప్రభుత్వం పోలీసులకు బకాయిలు పెట్టిందని తెలిపారు. వీలైనంత త్వరలో వాటిని చెల్లిస్తామని తెలిపారు. ప్రతి జిల్లాలో సైబర్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయబోతున్నామని సీఎం అన్నారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 18/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:25
1st Prize Rs.100000/- 247088
2nd Prize Rs.7000/- 11880
3rd Prize Rs.3500/-
03540 19364 30531 36752 37375
50748 70434 70696 83276 96809
4th Prize Rs.200/-
0497 1542 1743 2378 2396
3789 4644 8409 9005 9645
5th Prize Rs.100/-
0265 0863 1220 1370 3264
3298 6248 8382 8850 9834
6th Prize Rs.50/-
0038 2158 4849 6023 7791 9169
0039 2198 4912 6062 7867 9239
0058 2497 4936 6118 7871 9326
0231 2637 5068 6767 7885 9604
0550 2895 5207 6905 8198 9701
0764 2949 5209 6915 8337 9708
0973 3025 5314 7235 8404 9719
1055 3098 5315 7237 8421 9730
1068 3695 5368 7324 8434 9753
1157 3703 5466 7419 8498 9799
1251 3807 5522 7528 8574 9814
1356 3808 5601 7543 8678 9919
1547 3921 5611 7561 8748 9937
1640 4185 5688 7578 8756 9955
1672 4313 5744 7650 8798 9987
1830 4415 5813 7679 8875
2100 4714 5974 7719 9099

SINGAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 209569
2nd Prize Rs.7000/- 50431
3rd Prize Rs.3500/-
03966 07365 09738 53748 68873
73619 83540 84291 89883 96582
4th Prize Rs.200/-
1020 1255 1936 3103 3212
3675 4694 7130 7348 7809
5th Prize Rs.100/-
0274 1310 2717 3764 4570
5798 6092 7248 7976 8529
6th Prize Rs.50/-
0100 2076 4183 5662 7354 8584
0145 2527 4309 5773 7506 8616
0350 2821 4315 5938 7536 8667
0491 2852 4331 6140 7620 8685
0628 3000 4335 6195 7646 8733
0724 3432 4455 6289 7699 8919
0756 3543 4530 6536 7713 8957
0778 3556 4551 6657 7732 8982
0891 3632 4606 6690 7810 9154
1045 3668 4785 6761 7819 9297
1158 3685 4829 6928 7946 9458
1237 3688 4950 6959 8155 9533
1589 3917 4994 7020 8175 9648
1664 3931 5101 7044 8282 9835
1850 3950 5123 7113 8360 9946
1951 4166 5260 7145 8425
1961 4175 5559 7295 8443

KUIL SERIES Dr No:25
1st Prize Rs.100000/- 674924
2nd Prize Rs.7000/- 99140
3rd Prize Rs.3500/-
25299 25942 39992 41473 67515
69386 71731 77710 88438 99757
4th Prize Rs.200/-
0352 1048 2130 3522 6605
6874 7487 7994 8797 9310
5th Prize Rs.100/-
0635 1221 1921 1937 2576
3316 3703 4808 5052 7245
6th Prize Rs.50/-
0045 2174 3001 4970 6563 7978
0114 2318 3020 4995 6879 8163
0231 2331 3028 5127 6883 8224
0373 2399 3091 5254 7003 8294
0526 2469 3275 5315 7012 8316
0643 2524 3350 5474 7140 8383
0850 2560 3496 5563 7163 8384
0858 2563 3519 5634 7289 8575
0926 2611 3608 5737 7388 8788
1536 2675 3694 5765 7404 8849
1666 2689 3739 5821 7408 9392
1765 2703 4030 6034 7539 9700
1812 2787 4317 6168 7622 9737
1820 2816 4337 6313 7624 9791
1840 2960 4377 6418 7638 9997
1928 2964 4894 6422 7679
2018 2971 4927 6524 7917

ROSA SERIES Dr No:25
1st Prize Rs.100000/- 354450
2nd Prize Rs.7000/- 45995
3rd Prize Rs.3500/-
12216 18587 21423 27218 58561
63486 69053 75779 83617 92124
4th Prize Rs.200/-
0642 0663 3079 3294 4249
4666 5871 6256 6948 9754
5th Prize Rs.100/-
0522 0622 0711 1191 1382
6660 7619 8971 9272 9883
6th Prize Rs.50/-
0028 1668 3324 4398 5713 8247
0152 1676 3401 4408 5799 8392
0232 1779 3475 4430 5836 8404
0301 1967 3488 4435 5966 8462
0527 2022 3543 4461 6568 8536
0615 2067 3721 4516 6884 9195
0635 2121 3917 4665 6938 9219
0734 2236 3966 4709 7002 9234
0748 2359 4036 4787 7304 9255
0871 2397 4055 4914 7350 9398
0970 2402 4080 4924 7377 9495
0972 2534 4139 4970 7792 9607
0982 2682 4193 5183 7882 9707
1228 2863 4200 5213 8035 9811
1253 3007 4309 5424 8049 9904
1310 3064 4337 5459 8073
1358 3083 4391 5707 8208

DEAR SERIES Dr No:25
1st Prize Rs.100000/- 267837
2nd Prize Rs.7000/- 21044
3rd Prize Rs.3500/-
00072 12097 28855 41157 43221
63158 63297 69210 86312 95145
4th Prize Rs.200/-
0036 0696 1190 2765 2804
3357 4431 5126 5907 9107
5th Prize Rs.100/-
0941 0971 1615 3200 3308
4687 6557 7730 7881 8948
6th Prize Rs.50/-
0051 1466 3296 5502 7029 8815
0078 1637 3484 5503 7210 8823
0345 1768 3714 5543 7221 8885
0459 1779 3777 5590 7251 9003
0486 1787 3979 5698 7336 9135
0504 1875 4046 5830 7381 9298
0519 1927 4290 6142 7652 9428
0596 2074 4408 6183 7758 9577
0615 2306 4417 6194 7996 9737
0740 2339 4474 6200 8073 9756
0903 2346 4636 6401 8116 9789
0921 2756 4818 6553 8245 9816
1037 2826 4944 6601 8509 9841
1040 2853 4950 6690 8619 9896
1119 2868 5023 6824 8623 9913
1328 3256 5114 6852 8755
1408 3279 5491 7008 8765

THANGAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 495412
2nd Prize Rs.7000/- 85616
3rd Prize Rs.3500/-
12584 16784 20468 30801 49495
67829 73017 76802 80883 89040
4th Prize Rs.200/-
1001 1823 3529 5882 6723
6794 6971 7044 7161 9385
5th Prize Rs.100/-
1798 2119 3199 4297 4630
4868 5384 6306 7846 8985
6th Prize Rs.50/-
0027 1259 2775 4197 6579 8374
0207 1317 2780 4288 6601 8412
0213 1424 3082 4496 6861 8490
0258 1433 3108 4501 7042 8620
0294 1596 3149 4685 7085 8727
0301 1617 3193 4789 7112 8733
0506 1712 3312 4893 7237 8925
0570 1815 3432 4978 7520 9057
0607 1942 3501 5002 7577 9101
0646 2109 3630 5103 7688 9257
0701 2234 3637 5139 7886 9262
0709 2270 3704 5345 7971 9402
0741 2366 4053 5458 8035 9627
0843 2463 4069 5949 8070 9741
0855 2635 4110 6265 8153 9767
0891 2643 4154 6387 8353
1020 2667 4194 6406 8372

THE GOVERNMENT OF BODOLAND
Results of 18/12/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:25
1st Prize Rs.100000/- 572983
2nd Prize Rs.7000/- 64371
3rd Prize Rs.3500/-
12658 42126 49583 49634 51747
53142 61399 64348 87386 97710
4th Prize Rs.200/-
0714 1390 2985 4020 5033
6437 6455 6604 8793 8890
5th Prize Rs.100/-
1752 2029 3169 5673 5862
6573 7096 8520 8964 9329
6th Prize Rs.50/-
0137 1688 2990 5164 6854 8599
0240 1724 3156 5197 6875 8667
0313 1843 3176 5275 6989 8738
0396 1998 3224 5605 7055 8779
0501 2064 3337 5637 7071 8909
0554 2093 3395 5672 7126 8943
0771 2447 3478 5771 7163 9024
0785 2459 3543 5835 7280 9074
0814 2552 3725 6090 7462 9155
0868 2567 3776 6135 7482 9216
1016 2623 3808 6308 7621 9290
1197 2629 4178 6322 7703 9377
1209 2802 4414 6323 7740 9519
1245 2822 4509 6470 7838 9904
1291 2837 4515 6552 7968 9983
1401 2881 4700 6592 8136
1412 2970 4994 6636 8224

NALLANERAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 613339
2nd Prize Rs.7000/- 73816
3rd Prize Rs.3500/-
03640 08813 09639 12085 21674
26425 40646 65796 94992 95043
4th Prize Rs.200/-
1041 1652 1972 3205 4298
4530 4826 6180 6304 6761
5th Prize Rs.100/-
0065 1068 1565 2191 2379
2648 3122 4253 8065 8894
6th Prize Rs.50/-
0016 2513 4469 5726 7002 8494
0156 2573 4566 5824 7008 8635
0265 2583 4588 6019 7042 8643
0906 2636 4621 6064 7056 8679
0913 2782 4627 6110 7070 8758
1030 3214 4695 6262 7143 8765
1086 3226 4732 6305 7374 8889
1309 3406 4868 6308 7377 9019
1407 3544 4965 6430 7432 9287
1616 3571 4971 6443 7546 9326
1636 3678 4976 6512 7586 9328
1675 3765 5049 6602 7615 9427
1793 3851 5262 6633 7819 9699
1813 3861 5285 6791 7867 9700
2020 4275 5384 6959 8057 9839
2082 4379 5452 6966 8138
2502 4399 5527 6969 8285

KUMARAN SERIES Dr No:25
1st Prize Rs.100000/- 724209
2nd Prize Rs.7000/- 34681
3rd Prize Rs.3500/-
01156 15126 26946 37586 45765
79862 90186 90534 97372 98717
4th Prize Rs.200/-
0009 0370 5869 7436 7939
8342 8810 9380 9791 9961
5th Prize Rs.100/-
5076 5321 5918 6385 7226
7238 7486 7840 9049 9399
6th Prize Rs.50/-
0065 1939 3211 4565 6422 8557
0308 2043 3212 4667 6875 8591
0374 2060 3213 4766 6886 8627
0405 2073 3293 4849 7051 8708
0409 2137 3378 4884 7064 8741
0419 2164 3383 5171 7076 8771
0516 2210 3474 5559 7133 8825
0522 2231 3517 5724 7135 9102
0629 2254 3525 5733 7515 9242
0767 2579 3600 5812 7607 9379
0864 2610 3675 5884 7681 9504
0966 2783 3967 5897 7690 9612
1247 2920 4303 6139 7793 9675
1287 2970 4349 6250 7983 9732
1543 2979 4370 6301 8051 9819
1819 3073 4446 6366 8063
1835 3198 4479 6380 8407

VISHNU SERIES Dr No:25
1st Prize Rs.100000/- 132828
2nd Prize Rs.7000/- 67133
3rd Prize Rs.3500/-
00271 03996 06814 18057 26820
54373 62944 63772 84693 84931
4th Prize Rs.200/-
0042 2028 3240 3544 5255
6857 7355 7736 9086 9767
5th Prize Rs.100/-
0206 1441 2624 2856 3366
3851 5222 6594 9246 9588
6th Prize Rs.50/-
0022 2104 3187 4436 6696 8509
0290 2184 3196 4649 6710 8614
0439 2360 3255 4683 6799 8637
0442 2464 3295 4695 6926 8715
0480 2497 3302 4737 7020 9242
0494 2551 3329 4805 7067 9378
0671 2556 3449 5017 7167 9381
0879 2606 3702 5115 7222 9436
1252 2708 3758 5141 7253 9530
1343 2749 3859 5191 7373 9600
1397 2813 3890 5435 7449 9628
1431 2896 3898 5553 8026 9657
1506 2966 4172 5630 8255 9665
1668 3014 4211 5671 8300 9863
1926 3028 4276 5741 8391 9934
2029 3062 4284 5768 8399
2065 3083 4290 6218 8449

SWARNALAXMI SERIES Dr No:25
1st Prize Rs.100000/- 564715
2nd Prize Rs.7000/- 97618
3rd Prize Rs.3500/-
18401 29259 29544 31565 42357
53386 64229 75418 86196 97499
4th Prize Rs.200/-
0504 1557 2403 4611 4835
7821 7925 8823 9611 9794
5th Prize Rs.100/-
0373 4547 5189 5887 6523
8365 8430 9356 9481 9668
6th Prize Rs.50/-
0093 1834 3622 5481 6781 8508
0145 1885 3668 5644 6787 8581
0303 1983 4089 5822 7130 8840
0363 2172 4241 5832 7214 8899
0466 2188 4263 5878 7278 9020
0590 2501 4275 6006 7333 9156
0958 2508 4389 6029 7507 9339
1041 2607 4397 6135 7616 9352
1138 2624 4474 6187 7776 9406
1201 2626 4494 6250 7922 9589
1241 2751 5027 6442 7939 9676
1325 2756 5087 6539 7985 9753
1444 2800 5221 6556 7999 9790
1461 2814 5323 6585 8084 9806
1501 3287 5332 6624 8320 9860
1711 3513 5408 6635 8338
1790 3593 5414 6673 8393

LION SERIES Dr No:25
1st Prize Rs.100000/- 417517
2nd Prize Rs.7000/- 41667
3rd Prize Rs.3500/-
17310 28670 39233 41275 52778
63413 74522 74579 85548 96257
4th Prize Rs.200/-
0053 0794 1048 1874 1954
2121 4190 5977 6809 8951
5th Prize Rs.100/-
0292 0454 0718 1312 2033
3900 3933 6126 7778 8304
6th Prize Rs.50/-
0142 1674 3390 5191 7378 8413
0267 1908 3544 5205 7389 8527
0397 1999 3617 5235 7443 8618
0406 2019 3784 5285 7479 8619
0453 2211 3939 5869 7626 8669
0469 2292 3943 6003 7629 8856
0594 2407 4041 6173 7634 8888
0738 2419 4218 6273 7656 8962
0750 2466 4262 6345 7688 8977
1003 2481 4358 6525 7746 9014
1044 2758 4413 6659 7861 9024
1113 2791 4570 6737 7917 9334
1204 2912 4573 6855 7924 9566
1292 3040 4588 6866 8141 9567
1465 3054 4841 6924 8181 9601
1515 3073 5100 7106 8303
1624 3319 5120 7336 8388


# ప్రతి ఇంటికి కొళాయి నీరు

>> ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో నీటి సరఫరాపై దృష్టి పెట్టాం. మంత్రి సి.ఆర్. పాటిల్ దగ్గర కూడా నేను మన రాష్ట్రానికి రూ. 70 వేల కోట్లు ఇవ్వాలని కోరాం. ఆ ప్రాజెక్టు వివరాలు మొత్తం నివేదిక రెడీ చేసి జల శక్తి మంత్రికి జనవరి, 2025 న అందచేస్తాం. నీటి నిర్వహణ, సరఫరా విషయంలోనూ పటిష్టమైన ప్రణాళిక ఉండాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగు నీరు అందించాలనే బృహత్తర ప్రణాళికకు అంతా కలిసి ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. జల్ జీవన్ మిషన్ పథకం సమర్థంగా అమలు చేసేందుకు, జిల్లావారీగా ప్రత్యేక డీపీఆర్ తయారు చేసేందుకు, పథకం ఫలాలను వినియోగించుకునేందుకు అన్ని జిల్లాల పంచాయతీరాజ్, గ్రామీణ రక్షిత మంచినీటి సరఫరా విభాగం అధికారులతో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజల తాగు నీటి అవసరాలను గుర్తించి ముందుకు వెళ్లాలి. జల్ జీవన్ పనులన్నీ ప్రజలకు ఫలాలు అందించాల్సిన తరుణంలో వారి సూచనలకు పెద్దపీట వేయాలి. జన వనరుల లభ్యత, వాటి నుంచి పొందాల్సిన ప్రయోజనం, ఇతర అంశాలను నిశితంగా పరిశీలించి శాశ్వతంగా ఫలితాలు అందేలా జల్ జీవన్ మిషన్ పనులను మొదలుపెట్టాలి. నేను ఇటీవల కేంద్ర జలశక్తి మంత్రి శ్రీ సి.ఆర్.పాటిల్ గారితో సమావేశం అయినప్పుడు కూడా గత ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ పథకంలో సమీపంలోని రిజర్వాయర్లు, ఇతర అతి పెద్ద నీటి వనరుల నుంచి నీటిని గ్రామాలకు ఇవ్వాల్సిందిపోయి భూగర్భ జలలాను బోర్ల ద్వారా అందించే ఏర్పాట్లు చేసిందని చెప్పారు.

# సంయుక్త పార్లమెంటరీ కమిటీలో ఎపి ఎంపీలు

**విజయవాడ,డిసెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** జమిలి ఎన్నికల బిల్లుల పరిశీలన కోసం సంయుక్త పార్లమెంటరీ కమిటీని కేంద్ర ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముగ్గురు ఎంపీలకు చోటు లభించింది. మన రాష్ట్రం నుంచి బిజెపి ఎంపీ సిఎం రమేశ్, జనసేన పార్టీ ఎంపీ బాలశౌరి వల్లభనేని, టిడిపి ఎంపీ జీఎం హరీశ్ బాలయోగి, చోటు లభించింది. ఇక బారతీయ జనతాపార్టీ తరఫున అనురాగ్ ఠాకూర్, కాంగ్రెస్ తరఫున ప్రియాంకా గాంధీ తదితరులకు చోటు కల్పించినట్లు తెలిసింది. ఇందులో 21 మంది లోక్‌సభ సభ్యులు, 10 మంది రాజ్యసభ సభ్యులు ఉండనున్నారు. జెపిసి ప్రతిపాదనను కేంద్ర న్యాయశాఖ మంత్రి గురువారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. జెపిసికి లోక్‌సభ నుంచి 21 మంది సభ్యులను నియమించారు. సభ్యులుగా ప్రియాంకా గాంధీ, మనీష్ తివారీ, సుఖదేవ్ భగత్, సీఎం రమేశ్, బాలశౌరి వల్లభనేని, జీఎం హరీశ్ బాలయోగి, పురుషోత్తం రూపాల, అనురాగ్ ఠాకూర్, భర్తృ హరి మెహతాబ్, సుప్రియా సూలే, శ్రీకాంత్ షిండే, పీపీ చౌదరీ, బాన్సురీ స్వరాజ్, విష్ణుదయాళ్ రామ్, సంబిత్ పాత్రా, అనిల్ బలూనీ, విష్ణుదత్ శర్మ, ధర్మేంద్ర యాదవ్, కల్యాణ్ బెనర్జీ, టీఎం సెల్వ గణపతి, సుప్రియా సూలే, శ్రీకాంత్ శిందే, చందన్ చౌహాన్ ఉన్నారు.

# కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు

>> విజేతలకు వచ్చే ఏడాది మార్చి 8న ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో పురస్కారాలను ప్రదానం చేస్తారు. ఈ అవార్డు కింద లక్ష రూపాయల నగదుతో పాటు శాలువాతో సన్మానిస్తారు. తెలుగు బాషకు సంబంధించి ప్రొఫెసర్ రాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డి. కె. శ్రీనివాస్, జెఎస్ మూర్తి (విహారి)లు జ్యూరీలుగా వ్యవహరించారు. తెలుగు నుంచి మొత్తం 14 పుస్తకాలను జ్యూరీ సిఫారసు చేయగా పెనుగొండ లక్ష్మీనారాయణ రచించిన 'దీపిక' అభ్యుదయ సాహిత్య వ్యాస సంపుటికి అవార్డు లభించింది. పెనుగొండ లక్ష్మీనారాయణ గుంటూరులో న్యాయవాదిగా పనిచేస్తున్నారు. 1972 నుంచి అభ్యుదయ రచయితల సంఘం కార్యకర్తగా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పలు బాధ్యతలు నిర్వహించి, 2023లో జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన తొలి తెలుగు సాహితీవేత్తగా ఆయన గుర్తింపు పొందారు. 1972లో సమిధ అనే కవితతో తన సాహితీ ప్రస్థాన ప్రారంభించారు. వారి తొలి గ్రంథం 'అనేక' 2004 లో ప్రచురితం కాగా, విదిత 2014 ప్రచురణయింది. దీపిక 2021లో ప్రచురణ అయ్యింది. దీపికలో పూర్తి సాధికారిత కనిపిస్తుంది. దీపికలో దర్శించిన విషయాలపై వోరప్రసాద్ (సాహితీ స్రవంతి) ప్రముఖంగా వ్యాఖ్యానించారు 'తొలి మలి తరం తెలుగు కథలు' సంకలనం గురించి వివరంగా చర్చించారు. తప్పులకు రుజువులు చూపిస్తూ సరి చేసిన వ్యాసం విలువైన సమాచారం ఇస్తుందని. పివి నరసింహారావు కాడిన గొల్ల రామవ్వకథను హరితకాంశాల నేపథ్యంలో విశ్లేషించారు. 'వైతాళికులు' సంకలనం వివాదంలో విస్మరణకు గురైన కవితా సంకలనం 'కల్పన'ను పాఠకులకు పరిచయం చేశారు. పెనుగొండ వారికి తెలుగు సాహిత్యానికి చేసిన సేవకు గాను అజో విభో కందాళం వారి జీవన సాఫల్య పురస్కారం లభించింది. గతంలో ఆధికార భాషా సంఘం ఆధ్వర్యంలో తెలుగు భాషా పురస్కారం (2003)లో, ప్రజాకవి సుంకర సత్యనారాయణ స్మారక పురస్కారం (2003) వారి సాహిత్య కృషికి గుర్తింపుగా లభించాయి. సాహిత్య తైలంతో సదా వెలుగొందే చల్లని దీపం అతను. ఒక పరిధి వరకే పరిమితం కాని పెద్ద చుట్టుకొలత గల జీవిత వృత్తాన్ని వృత్తాంతాన్ని గీసుకొన్నారు. సరియంలో అతని వెలుగు నీడల బాజ్యం, బాంధవ్యం స్నేహ సమూహం, పరిచయాల సమాజు ఇందెన్నెన్నో ఉన్నాయని అని ముక్తాయించారు కేంద్ర సాహిత్య అకాడమీ గ్రహీత, ప్రముఖకవి, కథకుడు పాపినేని శివశంకర్ స్థానిక చరిత్ర, సంస్కృతులు బృహత్ చరిత్రలో అంతర్భాగాలు బృహత్ చరిత్ర నిర్మాణానికి ఇది దోహదం చేసి, సుసంపన్నతను సమగ్రతను చేకూరుస్తాయని వకుళాభరణం రామకృష్ణ చేసిన వ్యాఖ్య పెరుగొండ లక్ష్మీనారాయణకి బాగా నప్పుతుంది. ఎందుకంటే సాహితీవేత్త అవ్వటమేగాక, సాహితీ దరిత్రకారుడు కూడా కావడం చాలా విశేషం. పెనుగొండ లక్ష్మీనారాయణకు కేంద్ర సాహిత్య అవార్డు దక్కడం పట్ల ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షుడు రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి వల్లూరు శివప్రసాద్‌లు అభినందనలు తెలిపారు. సాహిత్యరంగంలో విశేష కృషిచేసిన లక్ష్మీనారాయణకు తగిన గుర్తింపులభించిందని వ్యాఖ్యానించారు.

# వెయ్యికోట్ల పెట్టుబడులు

>> మెజారిటీ వాటాదారుగా డైకిన్ ఉంటుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే పెట్టుబడుల ప్రతిపాదన కార్యరూపంలోకి వస్తుంది. శ్రీసిటీలో నెలకొల్పబోయే యూనిట్‌తో కలిపి దేశంలో మూడు తయారీ యూనిట్లను ఏర్పాటు చేసినట్లవుతుంది. 75 ఎకరాల్లో ఏర్పాటుచేసే కర్మాగారం ఆగ్నేయాసియాలోనే అతి పెద్దది అవుతుంది. దేశంలో ప్రస్తుతం 2 మిలియన్ యూనిట్లను తయారు చేస్తున్నాం. 2030 నాటికి ఉత్పత్తి సామర్థ్యాన్ని 5 మిలియన్ యూనిట్లకు చేర్చాలన్నది లక్ష్యం. దేశీయ మార్కెట్‌లో ఏసీ విక్రయాల్లో మెజారిటీ వాటా దక్కించుకోవాలన్నదే మా ఆలోచన. ఈ ఒప్పందం వల్ల దేశీయంగా మధ్యతరగతి ప్రజలకు చౌక ధరకు ఏసీలను అందించడం సాధ్యం అవుతుంది అని సంస్థ ప్రకటనలో తెలిపింది.

# శాశ్వత సివిల్స్ స్టడీ సర్కిల్

>> లని సూచించారు. దార్శనిక ముఖ్యమంత్రి తొలి సంతకం మెగా డీఎస్సీపై పెట్టారని.. అంతటితో ఆగకుండా 26 జిల్లాల్లోనూ ఉచిత డీఎస్సీ శిక్షణ అందించేందుకు చొరవచూపారన్నారు. త్వరలో ఆన్‌లైన్ డీఎస్సీ శిక్షణను కూడా ప్రారంభించనున్నట్లు వివరించారు. ఒక్కో సివిల్స్ అభ్యర్థికి దాదాపు రూ. 2 లక్షలు ఖర్చవుతుందని.. ఖర్చుకు వెనకాడకుండా ప్రభుత్వం సివిల్స్ స్టడీ సర్కిల్ ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ప్రస్తుతం తాత్కాలిక భవనంలో సివిల్స్ స్టడీ సర్కిల్ కొనసాగుతోందని, ముఖ్యమంత్రి మార్గనిర్దేశనంతో త్వరలో అమరావతిలో శాశ్వత ప్రాతిపదికన మంచి వాతావరణంలో సివిల్స్ స్టడీ సర్కిల్ ప్రాంగణం ఏర్పాటవుతుందని.. ఇందుకు సంబంధించి డిపిఆర్‌ను సిద్ధం చేసినట్లు మంత్రి వెల్లడించారు.

మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మంచిగా ఉపయోగించుకొని సానుకూల దృక్పథంలో యువత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఇప్పటికే తొలి మెట్టును దాటారని.. బాగా కష్టపడి చదివి, సివిల్స్ పరీక్షల్లో విజయం సాధించాలని సూచించారు. సివిల్స్ కష్టం.. క్లిష్టమే అయినా సాధ్యమయ్యేదేనని.. ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని పైకి ఎదగాలన్నారు. తిరువూరు శాసనసభ్యుడు కొలికపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏమి చదవాలి? ఎలా చదవాలి? అనేదానిపై స్పష్టమైన అవగాహన ఏర్పరుచుకొని ముందుకు సాగితే సివిల్స్ విజయం సాధ్యమేనని స్పష్టం చేశారు.

# 'టోల్' వాత

>> తీవ్ర భారం పడుతోంది. రాష్ట్రంలోని అన్ని జాతీయ రహదారుల్లో కలిపి 69 టోల్‌ప్లాజాలు ఉన్నాయి. వాటిలో 65 టోల్ ప్లాజాల్లో కొత్త నిబంధనలు అమలవుతున్నాయి. విజయవాడ హైదరాబాద్ మార్గంలోని కీసర టోల్‌ప్లాజా , నెల్లూరు–చెన్నై హైవేలో ఉన్న వెంకటాచలం, బూదరం, సూళ్లూరుపేట కలిపి మొత్తం 4 చోట్ల మాత్రమే పాత నిబంధను అమలవుతున్నాయి. ఈ నాలుగు ప్లాజాల్లో 24 గంటల్లోపు ఎన్నిసార్లు రాకపోకలు సాగించినా ఒకసారి పూర్తిఫీజు, రెండోసారి సగం ఫీజు మాత్రమే తీసుకుంటారు. వీటి గుత్తేదారుల బీవోటీ గడువు 2031 వరకు ఉంది. అప్పటివరకు ఇదే విధానం కొనసాగనుంది. మిగిలిన 65 టోల్‌ప్లాజాల్లో 24 గంటల్లో ఎన్నిసార్లు రాకపోలు సాగిస్తే అన్నిసార్లు టోల్ చెల్లించక తప్పడంలేదు.

# ఫిబ్రవరి 26న 'కొలకలూరి పురస్కారాలు'

**హైదరబాద్, డిసెంబరు 18,ప్రభాతవార్త:** కొలకలూరి సాహిత్య పురస్కారాల ప్రధానం ఫిబ్రవరి 26, 2025న తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఆచార్య కొలకలూరి మధుజ్యోతి, ఆచార్య కొలకలూరి సుమకిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. 17 ఏళ్లుగా వివిధ ప్రక్రియల్లో ప్రధానం చేస్తున్నట్లుగానే ఈఏడాది సైతం మూడు గ్రంథాలకు పురస్కారాలను అందజేయనున్నట్లు తెలిపారు. కొలకలూరి భాగీరథీ కవిత్వ పురస్కారం, కొలకలూరి విశ్రాతమ్మ నాటక పురస్కారం, కొలకలూరి రామయ్య పరిశోధన పురస్కారాలను అందజేయనున్నట్లు తెలిపారు. ఈపురస్కారాలకు తెలుగు సాహిత్యస్రష్టలు ప్రపంచంలో ఎక్కడున్నా అర్హులేనని కావున తమ గ్రంథాలను జనవరి 15లోపు పంపాలని న్యాయమూర్తుల సంఘం వీటిని పరిశీలించి పురస్కార గ్రంథాలను నిర్ణయిస్తాని తెలిపారు.

### వారం - వర్జ్యం

తేది : 19-12-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
చవితి ఉ.10.03
ఆశ్లేష రా.1.59
వర్జ్యం : మ.2.18-3.58
దు.ఉ.10.22-11.06, 2) మ.2.48-3.32
శుభసమయం : ఉ.8.00-8.40
సా.4.30-5.30
రాహుకాలం - మ.1.30-3.00

### వార్తాఫలం

**మేషం :** ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**వృషభం:** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో ఆచితూచి వ్యవహరించడం చెప్పదగిన సూచన.

**మిథునం:** మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. పొదుపుపైన దృష్టిని సారిస్తారు.

**కర్కాటకం :** నూతన పెట్టుబడుల విషయంలో తొందరపాటు వద్దు వివాదాలకు దూరంగా వుండండి.

**సింహం:** వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటంకాలను అధిగమిస్తారు. వ్యవహారాలు నిదానంగా పూర్తి.

**కన్య :** జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**తుల :** ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

**వృశ్చికం:** ఋణబాధలు కొంతవరకు తీరతాయి. దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం లభిస్తుంది.

**ధనుస్సు:** సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. భాగస్వామ్య వ్యాపారాలు లాభిస్తాయి.

**మకరం:** కార్యాలయంలో సాటి ఉద్యోగస్తులతో మాట పట్టింపులు వస్తాయి. ధన లాభం.

**కుంభం:** కార్యాలయంలో మీ స్థాయి పెరుగుతుంది. బరువు బాధ్యతలు కూడా అదే స్థాయితో పెరుగుతాయి.

**మీనం :** సామాజిక న్యాయములు సంఘటనలు కొన్ని కార్యక్రమములకు ఇబ్బందిని కలిగిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

19-12Pg3exHMNWJQET.qxd:19-12Pg3exHMNWJQET.qxd 1/1/02 7:15 AM Page 1





## పరిటాల రవి హత్య కేసులో 18 యేళ్ల తరువాత నిందితులకు బెయిల్

**విజయవాడ,డిసెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ నేత పరిటాల రవి హత్య కేసులో అయిదుగురు నిందితులకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది.18 ఏళ్ళ తరువాత నిందితులకు న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది.ఈ కేసులో నిందితులుగా ఉన్న నారాయణరెడ్డి(ఎ-1),రేఖమయ్య(ఎ-4), రంగ నాయకులు(ఎ-5), వడ్డే కొండ(ఎ--6),ఓబిరెడ్డి(ఏ-8),కి బెయిల్ మంజూరైంది.2005 జనవరి 24వ తేదీన అనంతపురం జిల్లా పెనుకొండలో టీడీపీ నేత పరిటాల రవిని ప్రత్యర్థులు దారుణంగా హతమార్చారు. తుపాకీతో ఆయనను కాల్చి చంపేశారు. ఈ ఘటన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించింది.ఈ హత్యకేసులో పరిటాల రవి చిరకాల ప్రత్యర్ధి మద్దెల చెరువు సూరి కుట్రకు కీలక సూత్రదారిగాను,మొద్దు శ్రీనివాప్(శ్రీను) నేరుగా రవిని కాల్చి చంపినట్లు ఆరోనణలతో కూడిన కథనాలు వచ్చాయి. ప్రస్తుతం ఈ కీలక నిందితులు భౌతికంగా లేరు.

## ఇన్వెస్ట్‌మెంట్ ట్రాకర్ విధానంతో పరిశ్రమల ఏర్పాటుకు కృషి : సిఎస్



సచివాలయంలో అధికారులతో సమీక్షిస్తున్న సిఎస్ ఎన్.కె.ప్రసాద్

**సచివాలయం,డిసెంబర్ 18,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఇన్వెస్టుమెంట్ ట్రాకర్ అనే డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా నిరంతర పర్యవేక్షణతో సకాలంలో పరి శ్రమలు ఏరా ్పటయ్యే విధంగా కృషిచేయడం జరుగుతోందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ వెల్లడించారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో ఎస్ఐపిసి ప్రాజెక్టు మానిటరింగ్ మెకానిజమ్ పై అనగా ఎస్ఐపిసి,ఎస్ఐపిబి సమావేశాల తరా ్వత ఆయా పెట్టుబడుల ప్రతిపాదనల పర్యవేక్షణ అంశాలపై సకాలంలో తీసుకోవాల్సిన చర్యలపై సిఎస్ సమీక్షించారు.ఇన్వెస్టుమెంట్ ట్రాకర్ అనేది ఒక సమర్ధవంతమైన డిజిటల్ ఫ్లాట్‌పామ్ అని దీనిద్వారా రాష్ట్రంలో వివిధ విభాగాల ద్వారా ఏర్పాటవుతున్న ప్రాజెక్టులను ట్రాక్ చేయడం ఎక్కడైనా వాటి ఏర్పాటులో అడ్డంకులుంటే వాటిని సకాంలో గుర్తించి పరిష్క రించేందుకు ఈ విధానం ఎంతో దోహద పడుతుందన్నారు. ఇన్వెష్టర్లు ప్రాజెక్టుల పురోగతి చెక్ చేయడానికి ఇనె ్వస్టర్లు లాగిన్ అయి పరిశీలించుకోవచ్చని తెలిపారు. ప్రాజెక్టు ఏర్పాటులో బాటిల్ నెక్స్ గుర్తించి సకాలంలో పరిష్కరించేందుకు, ప్రభుత్వా లకు డేటా ఆధారిత సమాచారాలను అందించి ప్రక్రియలను వేగవంతం చేయడంలో ఈ విధానం ఎంతగానో దోహదపడుతుం దన్నారు. రాష్ట్రంలో ఐ అండ్ ఐ, ఐటి అండ్ పి ఫుడ్ ప్రాసెసింగ్ నెడ్ క్యాప్ తదితర 14విభాగాలకు చెందిన లైన్ డిపార్టుమెంట్లు ఈ ఇన్వెస్టుమెంట్ ట్రాకర్ విధానాన్ని నిరంతరం పర్యవేక్షించడం ద్వారా ఎస్ఐపిబి ఆమోదం పొందాక సకాలంలో ఆయా యూనిట్లు ఏర్పాట య్యేలా చర్యలు తీసుకోవాలని సి.ఎస్.నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశించారు. అంతేకాక వారానికి ఒకసారి దీనిపై నివేదికలు సమర్పిం చాలని ఆదేశించారు. జిల్లాస్థాయి కలెక్ట ర్లు కూడా ఎప్పటికప్పుడు ఈ ట్రాకర్ డాష్ బోర్డును మానిటర్ చేయాలని సిఎస్ ఆదేశించారు.

ఈ సమావేశంలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదరి ్శ కె.విజయానంద్, ఎండి నెడ్ క్యాప్ కెవిఎన్.చక్రధరబాబు, పరిశ్రమల శాఖ డైరెక్టర్ అభిషిక్ ్త కిషోర్,ఆశాఖ జెడి రామలింగేశ్వరరాజు పాల్గొనా ్నరు.

# తిరుమల సమాచారం

## వేద విద్యావ్యాప్తికి, పరిరక్షణకు విశేష కృషి

### - టిటిడి ఇఒ శ్యామలరావు




**తిరుమల,డిసెంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** వేదవిద్యావ్యాప్తికి, వేదపరిరక్షణకు ధార్మికసంస్థ టిటిడి విశేష కృషి చేస్తోందని టిటిడి ఇఒ జె.శ్యామలరావు ఉద్ఘాటించారు. వేదవిద్యలో ఉన్నతస్థాయి పరిశోధనలకు పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. వేదపరిశోధనలో భాగంగా వేదాల్లోని విజ్ఞానాన్ని బయటకు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. బుధవారం తిరుపతిలోని ఎస్వీ వేదవిశ్వ విద్యాలయాన్ని టిటిడి ఇఒ శ్యామలరావు సందర్శించి కార్యకలాపాలపై సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2006లో టిటిడి వేదవిశ్వ విద్యాలయాన్ని ప్రారంభించిందన్నారు. త్రికోణమితి, వేధిక్‌మేథ్స్, ఖగోళశాస్త్రం వంటి అంశాలు వేదాల్లో ఉన్నవేనని తెలిపారు. సామాన్యప్రజలందరికీ ఈ విషయాలు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ప్రాచీన తాళపత్ర గ్రంధాలను సేకరించి, పరిష్కరించి డిజిటలైజేషన్ చేసేందుకు తగిన చర్యలు తీసుకుని తద్వారా వాటిని జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. భవిష్యత్తులో కూడా వేదాల్లోని సైన్స్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి హిందూ ధర్మపరిరక్షణకు కృషి జరుగుతుందని ఇఒ చెప్పారు. అనంతరం విశ్వవిద్యాలయంలో విద్యార్థుల తరగతి గదులు, హాస్టళ్ళు,రికార్డింగ్ స్టూడియో, తాళపత్ర గ్రంధాలు పరిశీలించారు. వేదవాంఙ్మయంకు చెందిన సేవధి పుస్తకం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ గౌతమి, ఎస్వీవేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణాసదాశివమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య రాధాగోవిందత్రిపాఠి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తిరుమలలోని జలాశయాలు ప్రభుత్వ జలవనరులశాఖ అధీనంలోకి!

### - ఐదు డ్యామ్‌ల భద్రత, భవిష్యత్ అవసరాలకోసమేనంటున్న టిటిడి

**తిరుమల,డిసెంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకొండపై తాగునీటి అవసరాలకు తిరుమల తిరుపతిదేవస్థానం జలవనరులవిభాగం ఆధీనంలో ఉన్నటువంటి ఐదు ప్రధానజలాశయాలు ఇకపై రాష్ట్రప్రభుత్వం చేతిలోకి వెళ్ళిపోనున్నాయి. ఈ జలాశయాల భద్రతతోబాటు భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా వీటిని ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకోవాలని నిర్ణయించారు. ఈ మేరకు కేంద్రజలవనరులశాఖ విభాగం అధికారులు రెండురోజులపాటు తిరుమలలోని ఐదు ప్రధాన జలాశయాలు గోగర్భమ్‌డ్యామ్, పాపవినాశనమ్, ఆకాశగంగ, కుమారధార,పసుపుధార ప్రాజెక్టు లను తనిఖీ చేశారు. ప్రాజెక్టులు కుమారధార, పసుపుధార మినహాయించి మిగిలిన మూడు జలాశయాలు డ్యామ్‌లు ఎప్పుడో కొన్ని శతాబ్ధాల క్రిందట నిర్మించనవి కావడంతో వీటి నిర్వహణ ప్రభుత్వం చేపడితే అవసరాల మేరకు మరింతగా పటిష్టం చేసే అవకాశం ఉంది. అంతేగాక ఇప్పటివరకు ఈ ఐదుజలాశయాలు టిటిడి జలవనరులవిభాగం పరిధిలో ఈఈ పర్య వేక్షణలో ఉన్నాయి. తిరుమలకు ప్రధాన తాగు నీటిని అందిస్తున్న గోగగర్భమ్‌డ్యామ్ 2,894 అడుగులు, పాపవినాశనమ్ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 697.14అడుగులు, ఆకాశగంగ జలాశయమ్ 865మీటర్లు ఇక కుమారధారతీర్థమ్‌డ్యామ్ పూర్తిస్థాయినీటి మట్టం 898.24 మీటర్లు, పసుపు ధార డ్యామ్ సామర్ధ్యం 898. 28మీటర్లు. ఇప్పటికే కొండపై ఉన్న ఈ జలాశయాలన్నీ పూర్తిస్థాయిలో నిండిపోవడంతో మళ్ళీ భారీవర్షం కురిస్తే పొంగి ప్రవహించి గేట్లు తెరిచే అవకాశం ఉంది. ఈ నేపధ్యంలో టిటిడి ఈ జలాశ యాల నిర్వహణ, పర్యవేక్షణ ప్రభుత్వ జలవనరులశాఖకు అప్పగించేందుకు సిద్ధమైంది. డ్యామ్‌ల భద్రతకు సంబంధించి పరిశీలన, ప్రణాళికలు రూపొందిస్తున్నారు. శేషాచలం కొండల్లోని ఐదు డ్యామ్‌లపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య దశాబ్ధకాలంలో అనూహ్యంగా రెట్టింపవడంతో అవసరాలకు తగ్గట్లు డ్యామ్‌ల నీటిసామర్థ్యం పెంచాలని ఆలోచన చేస్తున్నారు. కేంద్రజల సంఘం ఇంజనీరింగ్ అధికారులు తిరుమలలో పర్యటించి డ్యామ్‌ల పరిస్థితి, వాటి మన్నిక,



నీటి సామర్థ్యం పెంపు, నిర్వహణ వంటి కీలక అంశాలపై సూచనలు చేశారు. డ్యామ్‌ల జాతీయభద్రత కమిటీ తిరుమలలోని ఐదు ప్రధాన జలాశయాలు వివరాలు రిజిష్టర్‌లో నమోదు చేశారు. దీంతో ఒకనుండి ఎప్పటికప్పుడు ఈ ఐదు నీటిజలాశయాలకు సంబంధించిన సమాచారం నమోదు చేసే వీలుంది. రెండు సబ్‌డివిజన్లుగా జలాశయాలను విభజించి భద్రత, సామర్థ్యం పెంపు అంశాలకు సంబంధించి చర్చించనున్నారు. ఇప్పటికే తిరుమలలో భక్తుల సౌకర్యాలు, సదుపాయాలు, దేవుని దర్శనాలపై దృష్టిసారించారన్నారు.

## తెలుగుదేశం పార్టీ యూట్యూబ్ హ్యాక్

**విజయవాడ,డిసెంబరు 18,ప్రభాత వార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ అధికారిక యూట్యూబ్ ఛానల్ హ్యాక్ అయింది. బుధవారం ఉదయం నుంచి ఛానల్ ఓపెన్ కావడంలేదు. ఎర్రర్ మెసేజ్ వస్తోందని, ట్రక్ అయినట్లు చూపిస్తోందని టీడీపీ నేతలు తెలిపారు. యూట్యూబ్ ఛానల్ ను పునరుద్ధరించేందుకు పార్టీ టెక్నికల్ వింగ్ ప్రయత్నిస్తోందని వివరించారు. దీనిపై యూట్యూబ్ యాజమాన్యానికి ఫిర్యాదు చేశామని, ఛానల్ ను పునరుద్ధరించేందుకు యూట్యూబ్ సాయం తీసుకుంటున్నామని టీడీపీ సాంకేతిక విభాగానికి చెందిన నిపుణులు తెలిపారు. ఈ సాయంత్రంలలోపుతెలుగుదేశం పార్టీ అధికారి యూట్యూబ్‌ను సరిచేసే రీతిలో సాంకేతిక నిపుణులు చర్యలు ప్రారంభించారు.

## టిటిడి స్థానిక ఆలయాల్లో పెద్దజీయరుకు మర్యాద



**తిరుమల,డిసెంబర్ 18ప్రభాత వార్తప్రతి నిధి:** టిటిడిలో స్థానిక ఆలయాల్లో స్వామి,అమ్మవార్ల నిత్య కైంకర్యాలు పర్యవేక్షించే పెరియకోయిల్ కెల్వీఅప్పన్ వఠగోప రామానుజ పెద్దజీయర్‌స్వామికి స్థానిక ఆలయాల్లో పెద్దమర్యాద జరిగింది. బుధవారం ఉదయం తిరుపతి గోవిందరాజస్వామి ఆలయం, కోదండ రామస్వామి ఆలయం, తిరుచానూరు పద్మావతిఅమ్మవారి ఆలయాల సందర్శనకు విచ్చేసిన పెద్దజీయర్‌స్వామికి టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ అర్చకులు సాంప్రదాయంగా ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయాల్లో అర్చకులు, టిటిడి అధికారులు దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఎప్ఎసిఎఒ బాలాజీ పెద్దజీయర్ ఆశీర్వాదం అందుకున్నారు.

## శ్రీవారి ఆశీస్సులతో లోకం సుభిక్షంగా ఉండాలి

### - జగద్గురు అభినవోద్దండ విద్యాశేఖరభారతిస్వామి



**తిరుమల,డిసెంబర్ 18ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో, స్వామివారి నామం జపంతో లోకం సుభిక్షంగా ఉంటుందని పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థానం పీఠాధిపతి జగద్గురు అభినవోదండ విద్యాశేఖర భారతిస్వామి తెలిపారు. ప్రజలు కూడా దైవనామస్మరణ, భక్తి భావంతో మెలగాలన్నారు. బుధవారం ఉదయం తిరుమలకు చేరుకుని ఆలయం వద్దకు విచ్చేసిన విద్యాశేఖరభారతిస్వామికి , శిష్యులకు టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ సాంప్రదాయంగా స్వాగతం పలికారు.

ఆలయంలోనికి చేరుకుని ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనందనిలయంలోని శ్రీవారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి స్వామికి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీసిటీ నుంచి లక్ష 'మేడ్ ఇన్ ఇండియా' వాహనం విడుదల

**సత్యవేడు, డిసెంబరు 18 ప్రభాతవార్త:** శ్రీసిటీలోని ఇసుజు మోటార్స్ ఇండియా పరిశ్రమ (ఐఎంఐ) తమ ప్లాంటులో తయారైన లక్షవ మేడ్ ఇన్ ఇండియా వాహనాన్ని విడుదల చేయడం ద్వారా మరో ముఖ్యమైన మైలురాయిని అధికమించింది. దీనిని పురస్కరించుకుని బుధవారం పరిశ్రమ ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొనగా శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, టీహెచ్‌కే డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్, శ్రీసిటీ జపనీస్ కంపెనీస్ గ్రూప్(ఎస్‌జేసీజీ) చైర్మన్ సాడో అథితులుగా పాల్గొన్నారు. శ్రీసిటీ ప్లాంటులో లక్ష వాహనాలు విడుదల పట్ల సంతోషం వ్యక్తం చేసిన ఐఎంఐ ప్రెసిడెంట్, ఎండీ రాజేష్ మిట్టల్, ఇది తమ సంస్థ నాణ్యత, నిబద్ధతకు నిదర్శనంగా వ్యాఖ్యనించారు. ఏపీ ప్రభుత్వం శ్రీసిటీ ఎండీ అద్భుత సహకారానికి కృతజ్ఞతలు చెప్పిన ఆయన నైపుణ్యం కలిగిన మానవ శక్తి, అధునాతన సాంకేతికత, అగ్రశ్రేణి పని ప్రక్రియల ద్వారా ఈ ఘనత సాధించామన్నారు. తమ సిబ్బందిని ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన డిప్లమా హోల్డర్‌ల ప్రతిభను ఆయన ప్రశంసించారు. చిత్తూరు, డిసెంబర్ 18 ప్రభాతవార్త: రాష్ట్ర పోలీసుశాఖలో నేర పరిశోధనలో ప్రతిష్టాత్మకంగా ఇవ్వబడే అవార్డ్ ఫర్ బెస్ట్ క్రైమ్ డిటెక్షన్(ఎబిసిడి) అవార్డును చిత్తూరు జిల్లా పోలీసులు సాధించారు. గుడిపాల మండలంలో జులై 7వ తేదీ జరిగిన ఎటిఎం దొంగతనం కేసులో కరుడుగట్టిన అంతర్‌రాష్ట్ర నిందితుడిని అరెస్టు చేసినందుకు ప్రతిష్టాత్మకమైన ఎబిసిడి అవార్డులో మొదటి స్థానంను చిత్తూరు వెస్ట్ పోలీస్ సర్కిల్ సాధించింది. రాష్ట్ర పోలీసు శాఖ ప్రతి మూడు నెలలకు ఒకసారి ఎబిసిడి అవార్డులను ప్రదానం చేస్తోంది. 7 జులై 2024లో గుడిపాలలో చోటు చేసుకున్న ఎటిఎం దొంగతనం కేసును అత్యంత త్వరితంగా పరిష్కరించి చాకచక్యంగా ఒక నిందితుడిని అరెస్టు చేయడంలో సాహసోపేతమైన నైపుణ్యాన్ని చూపిన చిత్తూరు వెస్ట్ సర్కిల్ పోలీసుల కృషిని గౌరవిస్తూ మొదటి బహుమతి ఒక లక్ష రూపాయలు ప్రదానం చేశారు. విజయవాడ డిజిపి కార్యాలయంలో నిర్వహించిన ఎబిసిడి అవార్డుల ప్రదానోత్సవంలో డిజిపి హెచ్ ద్వారక తిరుమలరావు చేతుల మీదుగా సిఐడి అడిషనల్ డిఐజి రవిశంకర్, లా అండ్ అర్డర్ ఐజి శ్రీకాంత్‌ల సమక్షంలో చిత్తూరు జిల్లా ఎస్పీ విఎన్ మణికంఠ చందోలు, గతంలో చిత్తూరు వెస్ట్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వర్తించిన రవిశంకర్‌రెడ్డి, టెక్నికల్ టీమ్ సభ్యులు ఎఎస్ఐ దేవరాజులు, గోపి, నవీన్‌లు ఈ అవార్డును అందుకున్నారు.



## కర్నూలులో వివాహ వేడుకకు హాజరైన మాజీ సీఎం జగన్

### వివాహానంతరం పార్టీ ముఖ్య నాయకులతో భేటీ

**కర్నూలు, డిసెంబర్ 18, ప్రభాతవార్త :** వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ కర్నూలు పర్యటనకు వచ్చారు. రెండు రోజుల క్రితం ఖరారైన ప్రోగ్రాం మేరకు జగన్ బెంగుళూరు నుంచి ప్రత్యేక హెలికాప్టర్లో కర్నూల్ కు వచ్చారు. జగన్ వస్తున్నారని సమాచారంతో ఉమ్మడి జిల్లాలోని పార్టీ ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో వివాహానికి హాజరయ్యారు. కర్నూలులోని జీఆర్‌సీ కన్వెన్షన్ సెంటర్‌లో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి తెర్నెకల్ సురేంద్ర రెడ్డి కుమార్తె వివాహా రిసెప్షన్‌కు జగన్ హాజరయ్యారు. నూతన వధూవరులు డాక్టర్ కె. చతుర, డాక్టర్ కె. నిఖిల్‌లకు వివాహా శుభాకాంక్షలు తెలిపి, ఆశీర్వదించారు. వివాహనంతరం పార్టీ ముఖ్య నాయకులతో జగన్ భేటీ అయ్యారు అయితే పార్టీకి సంబంధించిన విషయాలు పెద్దగా మాట్లాడలేదని కేవలం పలకరింపులతో సరిపెట్టాడని సమాచారం. కాగా ఏపీసీసీ మాజీ అధ్యక్షుడు, మాజీ మంత్రి సాకే శైలజానాథ్ కూడా వివాహానికి హాజరయ్యారు.

## జనవరి రెండోవారంలో ఫ్లెమింగో ఫెస్టివల్

**సూళ్లూరుపేట, డిసెంబర్ 18 ప్రభాతవార్త :** సూళ్లూరుపేటలో గత 23 సంవత్సరాలుగా నిర్వహిస్తూ వస్తున్న ఫ్లెమింగో ఫెస్టివల్‌ను తిరిగి నిర్వహిం చేందుకు సన్నాహాలు ప్రారంభ మయ్యాయి. ఇందులో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఇతర అధికారులతో సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఫెస్టివల్ నిర్వహణ కోసం చేపట్టాల్సిన పనులు, నిధులు, ఇతర పనులపై చర్చలు కొనసాగించారు. కొన్నిరోజుల క్రితం ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ విజయవాడకు వెళ్లి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని కలిసి ఫ్లెమింగో ఫెస్టివల్ నిర్వహణకు నిధులు కేటాయించాలని కోరడం, అందుకు ఆయన స్పందించి నిధులు కేటాయింపునకు హామీ ఇవ్వడంతో పండుగ నిర్వహణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లయింది. ఇందులో భాగంగా విజయవాడలో జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తిరుపతి జిల్లా కలెక్టర్‌తో ఈ విషయమై మాట్లాడినట్లు సమాచారం.

## ఆర్టీసి ఉద్యోగులకు రాత్రి భత్యం చెల్లింపు

**విజయవాడ డిసెంబర్ 18 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీఎస్ ఆర్టీసీలోని దూరప్రాంత సర్వీసుల్లో విధులకు వెళ్లే డ్రైవర్, కండక్టర్లకు నైట్‌అవుట్ భత్యం రూ.150 చొప్పున చెల్లించేలా ప్రభుత్వం ఉత్తర్వు జారీచేసింది. కొన్ని నెలలుగా ఈ భత్యాలు నిలిపేయడంతో ఉద్యోగ సంఘాలు పదే పదే విజ్ఞప్తులు చేయడంతో ఆర్టీసీ అధికారుల నుంచి ప్రభుత్వానికి ప్రతిపాదన వెళ్లింది. రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి దీనిపై దృష్టి సారించడంతో తాజాగా ప్రభుత్వం ఉత్తర్వు ఇచ్చింది. 6 గంటలకు పైగా రాత్రి సర్వీసులో విధులకు వెళ్లే సిబ్బంది కి రోజుకు రూ.150 చొప్పున జీతంతో పాటు చెల్లించనున్నారు. దీనివల్ల నిత్యం 3 వేల రాత్రి సర్వీసుల్లో విధులకు వెళ్లే డ్రైవర్ , కండక్టర్లకు మేలు చేకూరనుంది. ఈ ఉత్తర్వులపై నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఎంప్లాయిస్ యూనియన్ కార్మిక పరిషత్, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ వేర్వేరు ప్రకటనల్లో హర్షం ప్రకటించాయి . 2022 లో పీఆర్సీ అమలైనప్పటి నుంచి నైట్‌అవుట్ భత్యాల బకాయిలు చెల్లించాలని ఎన్ఎంయూఏ కోరింది. ఈ ఏడాది జులైలో భత్యాలు ఆపేశారని, అప్పటి నుంచి బకాయిలు అందజేయాలని ఈయూ డిమాండ్ చేసింది. గత ప్రభుత్వ జీవోలో స్పష్టత లేకపోవడంతోనే ఈ చెల్లింపుల్లో జాప్యం జరిగిందని కార్మిక పరిషత్ పేర్కొంది.

## రైల్వే ఆర్‌పిఎఫ్ సిబ్బందికి జీవన్ రక్షాపధక్ అవార్డులు

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 18,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో పనిచేస్తున్న ఇద్దరు రైల్వే రక్షక దళం సిబ్బందికి రైల్వే మంత్రి జీవన్ రక్షాపథక్ అవార్డులు లభించాయి. విధుల నిర్వహణలో నిత్యం అప్రమత్తంగా ఉంటూ అసాధారణమైన అంకితభావంతో విధులు నిర్వర్తిస్తున్నందుకు గుర్తింపుగా రైల్వే మంత్రి అవార్డు లభించింది. సికింద్రాబాద్‌లోని ఆర్‌పిఎఫ్ పోస్ట్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులను నిర్వర్తిస్తున్న టి నాగార్జునరెడ్డికి,రైల్వే మంత్రి మహిళా,బాల్ సురక్షా పదక్,హైదరాబాద్‌లో ఆర్‌పిఎఫ్ హెడ్ కానిస్టేబుల్‌గా విధులను నిర్వర్తిస్తున్న దూదేకుల హుసేనయ్యకు జీవన్ రక్షా పథక్ లభించాయి. టి నాగార్జునరెడ్డి,ఆర్‌పిఎఫ్ సబ్-ఇన్‌స్పెక్టర్ : సికింద్రాబాద్‌లోని ఆర్‌పిఎఫ్ పోస్ట్ సబ్-ఇన్‌స్పెక్టర్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్‌కి ఇంచార్ ్జ టి.నాగార్జునరెడ్డి మానవ అక్రమ రవాణా ముప్పును ఎదుర్కోవడంలో అసాధారణమైన అంకితభావాన్ని ప్రదర్శించారు. అతని నాయకత్వంలో 67మంది పిల్లలను వెట్టిచాకిరి,లైంగిక వేధింపుల కోసం బంధించబడిన మానవ అక్రమ రవాణాదారుల నుండి రక్షించబడ్డారు. అదనంగా అతని 'బృందం ఆపరేషన్ నాన్హే ఫరిష్తే' ద్వారా సంరక్షణ,రక్షణ అవసరమైన 187మంది మైనర్ పిల్లలను రక్షించింది,సామాజిక బాధ్యత మరియు దుర్బల జీవితాల రక్షణ పట్ల అతని అచంచలమైన నిబద్ధతను ఉదాహరణగా చూపింది. అదనంగా,సామాజిక బాధ్యత,దుర్బల జీవితాల రక్షణ పట్ల అతని అచంచలమైన నిబద్ధతకు నిదర్శనంగా ఆయన బృందంచే ఆపరేషన్ నాన్హే ఫరిస్తే ద్వారా సంరక్షణ,రక్షణ అవసరమైన 187మంది మైనర్ పిల్లలు రక్షించబడినారు. ఆయన సేవలకు గుర్తింపుగా 'మహిళా బాల్ సురక్షా పదక్' అవార్డును అందుకున్నారు. ఉమ్దానగర్ రైల్వేస్టేషన్‌లో దూదేకుల హుసేనయ్య,ఆర్‌పిఎఫ్ హెడ్ కానిస్టేబుల్,హైదరాబాద్,డ్యూటీలో ఉండగా లోకో పైలట్ పదే పదే హెచ్చరించినప్పటికీ రైలు సమీపిస్తున్నట్లు తెలియక,రైలు పట్టాలు దాటుతున్న వ్యక్తిని గమనించి ముంచుకొస్తున్న ప్రమాదాన్ని గుర్తించి సమయస్ఫూర్తితో వ్యక్తి వద్దకు పరుగెత్తి అతన్ని సురక్షితంగా రక్షించారు. తన వ్యక్తిగత ప్రమాదాన్ని సైతం లెక్కచేయకుండ ప్రదర్శించిన అతని సాహసోపేతమైన చర్య విజయవంతంగా ఒక ప్రాణాన్ని కాపాడింది. ఆయన సేవలకు గుర్తింపుగా 'జీవన్ రక్షా పదక్' అవార్డును అందుకున్నారు.

## వారం లోపల శ్రీకాళహస్తీశ్వరుని ధర్మకర్తల మండలి!

### అనుబంధ ఆలయాలకు పాలకమండళ్లు: ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి



**శ్రీకాళహస్తిశ్రీకాళహస్తి రూరల్,డిసెంబర్ 18 ప్రభాతవార్త** వారం రోజుల లోపల శ్రీకాళహస్తీశ్వరుని ధర్మకర్తల మండలి నియామకం జరుగుతుందని ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు భరోసా ఇచ్చారని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి వివరించారు. బుధవారం శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలు గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడుతూ పార్టీ కోసం పాటు పడిన కార్యకర్తలకు గుర్తింపు వస్తుందని ఆయన వివరించారు.నిజమైన,పార్టీ కోసం పాటు పడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని వివరించారు. దాంతో 'పదవులను ఆశిస్తున్న వారిలో ఆశలు చిగురించాయి'.శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఉన్న నామినేటెడ్ పదవుల్లో ప్రధానంగా కీలకంగా శ్రీకాళహస్తీశ్వరాలయం దేవస్థానం ఉంది.దీనికి అనుబంధంగా పలు దేవాలయాలున్నాయి. వాటికి కూడా వారం రోజుల్లో నామినేటెడ్ పదవులు అందిస్తామని సుధీర్‌రెడ్డి వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలికి సంబంధించి తాను ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకు వివరించామన్నారు. నియోజకవర్గానికి సంబంధించిన వివిధ సమస్యలు, నిధులకు సంబంధించి చర్చించినట్లు సుధీర్‌రెడ్డి తెలిపారు.బోర్డు నియామకం జరుగుతుందని ప్రకటించిన శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ఎవరు అనే అంశాన్ని ప్రస్తావించలేదు. అయితే ఎన్నికల తరువాత మొదటి నుంచి ఎంఎల్ఏ మాజీ మార్కెటింగ్ చైర్మెన్ రంగినేని చెంచయ్యనాయుడుకు దేవస్థానం పగ్గాలను అందించాలని సూచన ప్రాయంగా చెబుతున్నారు.ఈ నేపద్యంలో మూడు సార్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనూ, ఒకటి రెండు సార్లు యువ మంత్రి నారాలోకేష్‌తో చెంచయ్యనాయుడును భేటి చేయించారు. నామినేటెడ్ పదవులు కోరుతున్న వారిలో ఎంఎల్ఏ జోష్ నింపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తెలుగుదేశం కార్యకర్తలను సంతృప్తి పరచుటకు గతంలో బొజ్జల గోపాలకృష్ణారెడ్డి శాసనసభ్యుడుగా, మంత్రిగా ఉన్నపుడు అనుబంధ ఆలయాలకు జీర్ణోద్ధారణ కమిటిలను ఏర్పాటు చేసి పార్టీ కార్యకర్తలకు, ద్వితీయ శ్రేణి నాయకులకు గుర్తింపు ఇచ్చారు.అదే దారిలో నేడు ఆయన తనయుడు సుధీర్‌రెడ్డి పయనిస్తున్నారు. అనుబంధ ఆలయాలు ఊరందూరు,బొక్కసం పాళెం, అగస్తీశ్వరాలయం, పూడిలోని ఆలయం,ప్రసన్న వరదరాజాస్వామి ఆలయం, దుర్గాంబ ఆలయం సుబ్రమణ్యం స్వామి ఆలయం,వేయిలింగాల కోన, పనస కోనలు ఉన్నాయి.దాదాపు సుమారు వందమందికి నామినేటెడ్ పదవులు అందించే అవకాశం ఉంది.

## హైకోర్టులో హోంగార్డులకు ఊరట

**విజయవాడ,డిసెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ హైకోర్టులో ఊరట లభించింది.,కానిస్టేబుళ్ళ భర్తీలో హోంగార్డులను ప్రత్యేక కేటగిరిగా పరిగణించాలని ఏపీ హైకోర్టు తెలిపింది.ఈ మేరకు స్టేట్ లెవెల్ పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డును ఉన్నత న్యాయస్దానం ఆదేశించింది.ఆరు వారాల్లో ప్రత్యేక మెరిట్ జాబితా తయారి పూర్తి చేయాలని స్పష్టం చేసింది.

## పెన్నా సిమెంట్ ఫ్యాక్టరీలో ప్రమాదం

### - పలువురికి గాయాలు

**అనంతపురం, డిసెంబర్ 18 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా యాడికి మండలం పెన్నా సిమెంట్ ఫ్యాక్టరీలో బుధవారం సాయంత్రం జరిగిన ఓ సంఘటనలో పలువురు తీవ్రంగా గాయపడటంతో తాడిపత్రి ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. ఫ్యాక్టరీలోని బొగ్గు ఫ్లోర్‌లో జరిగిన ప్రమాదంలో ఐదుగురు తీవ్రంగా గాయపడినట్లు, ఒకరి పరిస్థితి ఆందోళన కరంగా ఉన్నట్లు సమాచారం. ఈ సంఘటన బహిర్గతం కాకుండా సిమెంట్ ఫ్యాక్టరీ నిర్వాహకులు రహస్యంగా చికిత్సలు నిర్వహిస్తున్నట్లు తెలియవచ్చింది. ఈ సంఘటన జరిగిన వెంటనే యాడికి పోలీస్‌స్టేషన్ నుంచి పోలీసులు అధికారులు, సిబ్బంది ఫ్యాక్టరీకి తరలి వెళ్లారు. యాడికి మండలం బోరెడ్డిపల్లి వద్ద ఉన్న పెన్నా సిమెంట్ ఫ్యాక్టరీని అదాని సంస్థ కొనుగోలు చేసినట్లు తెలియవచ్చింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
మహిళా & శిశు సంక్షేమ శాఖ, విశాఖపట్నం జిల్లా
టెండరు ప్రకటన
ఆర్.సి.నెం.92501/2018/ఎస్ఎ, తేది: 16.12.2024
విశాఖపట్నం జిల్లాలో గల (03) ICDS Project గోదాముల నుండి సదరు ప్రాజెక్ట్ పరిధిలో గల అన్ని అంగన్వాడి కేంద్రములకు (776), సుమారు 51038 మంది 7 నెలల నుండి 3సం॥ల పిల్లలకు సరఫరా చేసే 2.5 కేజీల బాలామృతం ప్యాకెట్స్ జనవరి 2025 నుండి డిసెంబర్ 2025 వరకు ప్రతి నెల ఇండెంట్ ప్రకారం రవాణా చేయుటకు గాను టెండర్లు కోరబడుచున్నవి. ఆసక్తి గలవారు జిల్లా మహిళ మరియు శిశు సంక్షేమం మరియు సాధికారత అధికారి వారి కార్యాలయం, ప్రగతి భవన్, సెక్టార్-9, MVP కాలనీ, విశాఖపట్నం నందు తేది: 20.12.2024 నుండి టెండరు దరఖాస్తు పొందగలరు. దరఖాస్తుకు అవసరమగు ధ్రువ పత్రములను జతచేసి 27.12.2024 సా.5.00గం.లోపు సమర్పించగలరు.
సం/-. జిల్లా మహిళ & శిశు అభివృద్ధి మరియు సాధికారత అధికారి, విశాఖపట్నం.
DIPR.NO. 14907/CL/ADVT/1/1/2022-23 తేదీ: 18.12.2024

# భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు : కలెక్టర్ ఆదేశాలు

## - భవానీ దీక్షల విరమణల ఏర్పాట్లపై విస్తృత సమీక్ష - భద్రతకు డ్రోన్ల ఏర్పాటు -హుండీ లెక్కింపుల్లో రు.3కోట్ల 68లక్షలు



సిపి రాజశేఖర్‌బాబుతో కలిసి విస్తృత సమీక్ష చేస్తున్న కలెక్టర్ లక్ష్మీషా

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 18, ప్రభాత'వార్త' :** దుర్గమ్మవారి భక్తులు భవానీ మాలలు విరమణలకు సంబంధించిన ఏర్పాట్లలో ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలని ఎన్‌టిఆర్‌జిల్లా కలెక్టర్ లక్ష్మీషా అధికారులను ఆదేశించారు. బుధవారం ఈ ఏర్పాట్లపై కలెక్టర్ కార్యాలయంలో విజయవాడ సిపి రాజశేఖర్‌బాబుతో కలిసి విస్తృత సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం దుర్గమ్మ ఆలయం యాప్‌ను అందుబాటులోకి తెచ్చారన్నారు. దర్శనాల క్యూలైన్లు, మాలవిరమణలకు సంబంధించిన ఏర్పాట్లు, కేశఖండనశాలలు, చెప్పుల స్టాండ్‌లు, క్లోక్‌రూంలు, ఫస్ట్‌ఎయిడ్, రవాణా సౌకర్యాలు, ప్రసాదాల కౌంటర్లు, పూజావిధానాలు, పార్కింగ్, అత్యవసర ఫోన్ నెంబర్లు, స్నానాల ఏర్పాట్లు అన్ని పకడ్బందీగా జరగాలని ఎటువంటి లోపాలు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. గతేడాది జరిగిన ఏర్పాట్లను పరిశీలించి లోపాలు సరిచేసుకోవాలన్నారు. ఏర్పాట్లన్నిటిని ఎప్పటికప్పుడు ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూం ద్వారా పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇఒ కెఎస్ రామారావు, మున్సిపల్, పంచాయితీ, రెవెన్యూ తదితర పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దుర్గమ్మ దర్శనానికి వచ్చే భక్తులు దుర్గమ్మవారికి చెందిన 45 హుండీల ద్వారా 21 రోజులపాటు సమర్పించిన కానుకలను బుధవారం లెక్కించగా రు.3కోట్ల 68లక్షల 90వేల 834లు లభించినట్లు ఇఒ కెఎస్ రామారావు తెలిపారు. బంగారం 560 గ్రాములు, వెండి 9కెజిల 30 గ్రాములు, విదేశీ కరెన్సీ యుఎస్ఎ 519 డాలర్లు, ఆస్ట్రేలియా 80 డాలర్లు, కువైట్ 1 దినార్, క్వతార్ 204 రియాల్స్, యుఎఇ 165 దిర్హమ్స్, మలేషియా 516 రింగేట్లు, సౌదీఅరేబియా 130 రియాల్స్, కెనడా 60 డాలర్లు, ఒమన్ 1700 బైసాలు, 1 రియాల్, సింగపూర్ 916 డాలర్లు, మాల్దీవులు 55 రూపాయలు కానుకలుగా దుర్గమ్మకు భక్తులు సమర్పించుకున్నారన్నారు. ఈ హుండీలెక్కింపులలో డిప్యూటి ఇఒ రత్నరాజు, ఎస్‌పిఎఫ్ సిబ్బంది, వన్‌టౌన్ పోలీసులు, భవానీ సేవాదారులు పాల్గొన్నారు. దుర్గమ్మ ఆలయంలో బుధవారం విజయవాడలోని శ్రీ దమని ఆర్ట్స్ కు చెందిన ఆచార్యులు మాడుగుల లక్ష్మణ్‌రావు నేతృత్వంలో జయజయ వినాయక, జనని శివకామిని, శివశివ శంకర, కొండపై నిండుగ కొలువున్న మాతల్లి, మహాప్రాణదీపం, జగదానందకారక, అమ్మ భవానీ, పురుషోత్తమా, నీలకంధరా దేవ, కొండలలో నెలకొన్న కోనేటి రాయుడు వాడు లను కళాకారులు ప్రదర్శించి భక్తులను ఆకట్టుకున్నారు. వారికి డిప్యూటి ఇఒ ఎం రత్నరాజులు దుర్గమ్మ జ్ఞాపికలు, ప్రసాదాలు అందించారు.

# ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి పిఆర్సీ కమిషన్ తక్షణమే నియమించాలి

## - ఎన్జీవో నేత ఎ. విద్యాసాగర్




ఎన్జీవోస్ సమావేశంలో మాట్లాడుతున్న ఏపీ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎ. విద్యాసాగర్

**విజయవాడ,డిసెంబరు 18,ప్రభాతవారనప్రతినిధి:** ఉద్యోగుల పెండింగ్ బకాయిలు చెల్లించాలి. .. పీఆర్సీ కమిషన్ తక్షణమే నియమించాలి. .. ఎన్జీవో నేత ఎ. విద్యాసాగర్. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని గత ఐదు సంవత్సరాలుగా చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలను చెల్లించేల చర్యలు తీసుకోనేల ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎ. విద్యాసాగర్ తెలిపారు. ఏపీ ఎన్జీవో అసోసియేషన్ విజయవాడ నగర శాఖ కార్యవర్గ సమావేశం బుధవారం ఎన్జీవో హోమ్ నందు నగర అధ్యక్షుడు సిహెచ్ వి ఆర్ ప్రసాద్ అధ్యక్షతన జరిగింది సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎ. విద్యాసాగర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల పాటు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రావలిసిన పెండింగు బకాయిలైన ఆరు విడతల కరువు భత్యం, పీఆర్సీ ఎరియర్స్ ను చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఉద్యోగుల ఆకాంక్ష మేరకు ఏర్పడిన నూతన ప్రభుత్వం ఉద్యోగుల పట్ల స్నేహపూర్వక వాతావరణం ప్రదర్శిస్తుందన్నారు. ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర నాయకత్వం ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిల గురించి రాష్ట్ర అధ్యక్షుడు శివారెడ్డి గారి ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మాత్యులు శ్రీ పయ్యావుల కేశవ్ గదృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని తెలిపారు. సాధ్యమైనంత త్వరలో ఉద్యోగుల బకాయిలను చెల్లించేలా కృషి చేస్తామన్నారు. పీఆర్సీ కమిటీకి కమిషన్ ను నియమించి నివేదికలు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తామన్నారు. నివేదిక సమర్పించేలోపు ఉద్యోగులకు మధ్యంతర భృతిని చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తామన్నారు. ప్రభుత్వం ప్రజలకు పారదర్శకమైన పాలన అందించడంలో ఉద్యోగులు మరింత సహకరించి రాష్ట్ర ప్రగతిలో భాగస్వామ్యులు కావాల్సిన అవసరం ఉందన్నారు. ఏపీ ఎన్జీవో అసోసియేషన్ లో ఉద్యోగుల సభ్యత్వ నమోదు ఉద్యోగ సమాచారం చందాదారులను చేర్పించడం వంటి విషయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని విద్యాసాగర్ కార్యవర్గ సభ్యులకు సూచించారు. నగర శాఖ అధ్యక్షుడు సిహెచ్ వి ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ ఏపీ ఎన్జీవో అసోసియేషన్ లో విజయవాడ నగర శాఖకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. జిల్లా రాష్ట్ర సంఘ నాయకుల ఆదేశాలు సూచనలను ఎప్పటికప్పుడు అమలు చేయడంలోను ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారంలోను నగర శాఖ తనదైన ముద్ర వేసుకుందన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడం లో పటిష్టమైన నాయకత్వం అవసరమన్నారు. ఈ నెలాఖరికి ఖాళీ కానునున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవికి ఎ. విద్యాసాగర్ గారిని ఎన్నుకోవాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించినట్లు తెలిపారు.

త్వరలో ప్రభుత్వం నుండి సానుకూల స్పందన లభిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులు డి. సత్యనారాయణ రెడ్డి, పి. రమేష్, బి. సతీష్ కుమార్, నగర కార్యవర్గ సభ్యులు షేక్. నాజీరుద్దీన్, డీఎస్ఎన్ శ్రీనివాసరావు, బి. రాజశేఖర్, వివి ప్రసాద్, బి. మధుసూదనరావు, డి. రాజచౌదరి, ఖాసీం సాహెబ్, ఎం. శ్రీనివాసరావు, కెఆర్ఎస్ గణేష్, పి. శ్రీనివాసరావు, జి. వరప్రసాద్, కె. శివ శంకర్, నాగరాజు, ఎం. రాంబాబు వివిధ శాఖలకు చెందిన ఉద్యోగ సంఘ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# అనంతపురం వైఎస్సార్సీ నేతలతో తాడేపల్లిలో వైఎస్ జగన్ సమావేశం

## - భవిష్యత్ కార్యాచరణకు సన్నాహాలు

**అనంతపురం, డిసెంబర్ 18 ప్రభాతవార్త బ్యూరో** వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం తాడేపల్లిలోని తన నివాసంలో ఉమ్మడి అనంతపురం జిల్లా వైసీపీ నేతలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని వైసీపీ నేతలు పెద్ద ఎత్తున ఈ సమావేశంలో పాల్గొనేందుకు తరలి వెళ్లారు. ఇటీవల అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో రైతు సమస్యలపై నిర్వహించిన ఆందోళన కార్యక్రమాలు సక్సస్ కావడంతో రాబోయే రోజుల్లో మరింతగా నియోజకవర్గాల్లో ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు వ్యూహాన్ని రచిస్తున్నారు. అందులో భాగంగా వైసీపీ నాయకులు పెద్ద ఎత్తున బుధవారం తరలి వెళ్లినట్లు సమాచారం. ఉమ్మడి అనంతపురం జిల్లాలో వైసిపి తరుపున గెలుపొందిన జడ్పిటిసిలు, ఎంపిపిలు, మున్సిపల్ ఛైర్మన్లు, మున్సిపల్ వైస్ ఛైర్మన్లు, ఆయా నియోజకవర్గాల వైసీపీ సమన్వయ కర్తలు అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల వైసీపీ జిల్లా అధ్యక్షులు వైఎస్ జగన్‌తో జరిగే సమావేశంలో పాల్గొనేందుకు పెద్ద ఎత్తున తరలి వెళ్లినట్లు తెలియవచ్చింది. ఈ సమావేశంలో వైసీపీ నేతలకు ఏ విధంగా దిశ నిర్దేశం చేస్తారన్నది తెలియాల్సి ఉంది. ఈ సమావేశంలో ఎక్కువ మంది నాయకులను వైఎస్ జగన్ కలుసుకునే విధంగా సంబంధిత నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలియవచ్చింది.

# అదానీపై జెపిసితో విచారణ జరిపించండి

## - పిసిసిచైర్మన్ వైఎస్ షర్మిల



**విజయవాడ,డిసెంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రముఖ పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీ వ్యవహారంపై వెంటనే జేపీసీ ఏర్పాటు చేసి విచారణ జరపాలని మోదీ ప్రభుత్వాన్ని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. గౌతమ్ అదానీ వద్ద వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ముడుపులు తీసుకున్న వ్యవహారంలో ఏసీబీ రంగంలోకి దింపి విచారణ చేపట్టేలా ఆదేశించాలని ఏపీ ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. బుధవారం విజయవాడలో గౌతమ్ అదానీపై చర్యలు తీసుకోవాలంటూ ఏఐసీసీ పిలుపు మేరకు పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆధ్వర్యంలో ఛలో రాజ్‌భవన్ యాత్ర చేపట్టారు. అయితే ఈ యాత్రను నగర పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసుల చర్యలను ఆమె తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వైఎస్ షర్మిల మాట్లాడుతూ.. అదానీ, వైకాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మధ్య ముడుపుల వ్యవహారంపై నిజానిజాలు నిగ్గు తేల్చడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. స్వయంగా ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్‌కి అదానీ గ్రూప్ రూ.1,750 కోట్లు లంచం ఇచ్చారని అమెరికా దర్యాప్తు సంస్థ ఎఫ్‌బీఐ నివేదిక ఇస్తే.. కేంద్రంలో మోడీ కానీ.. రాష్ట్రంలో చంద్రబాబు కనీసం నోరు విప్పడం లేదంటూ వైఎస్ షర్మిల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. దీనిపై విచారణ సైతం జరిపించడం లేదన్నారు. అదానీ మీద ఈగ కూడా వాలనివ్వడం లేదని కేంద్ర ప్రభుత్వ వైఖరిని విమర్శించారు. ప్రపంచం ముంగిట దేశం పరువు, ఖ్యాతిని అదానీ తీస్తే.. ఆయన వద్ద లంచాలు తీసుకొని వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పరువు తీశారని మండిపడ్డారు. స్వలాభం కోసం విద్యుత్‌ను అధిక ధరకు కొనుగోలు చేసి.. జనం నెత్తిన రూ.1.50 లక్షల కోట్ల భారం వేశారని ఆరోపించారు. ఇదో పెద్ద కుంభకోణమంటూ గతంలో తెలుగుదేశం పార్టీ తీవ్ర ఆరోపణలు చేసిందని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం ప్రధాని మోదీకి, అదానీకి భయపడి టీడీపీ మౌనం పాటిస్తోందన్నారు.

# డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం మెనూలో మార్పులు - ప్రభుత్వం తాజా నిర్ణయం

**విజయవాడ,డిసెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. విద్యా వ్యవస్థలో మార్పుల దిశగా కసరత్తు చేస్తోంది. జగన్ హయాంలో విద్యార్థులకు అమలు చేసిన మధ్యాహ్న భోజన పథకం మెనూ పైన పెద్ద ఎత్తున ప్రచారం సాగింది. ఇప్పుడు జగన్ ను పూర్తిగా మరిపిస్తూ.. గతం కంటే మెరుగ్గా మెనూ అమలు చేయాలని చంద్రబాబు నేతృత్వంలో ప్రభుత్వం నిర్ణయించింది. ఇందు కోసం ఖరారు చేసిన కొత్త మెనూ తో జోన్ల వారీగా అమలు కు ప్రభుత్వం సిద్ధమైంది. ఏ రోజు ఏ మెనూ అమలు చేయాలో డిసైడ్ అయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ విద్యార్థులకు అందించే మెనూ లో మార్పులు చేసింది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచనల మేరకు ఈ పథకానికి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం గా పేరు మార్చింది. ఇప్పుడు మోనూ అమలు విషయంలోనూ జిల్లాల వారీగా ఖరారు చేసింది. సంక్రాంతి సెలవుల తరువాత కొత్త మెనూ బడుల్లో అమలు కానుంది. ఇక ప్రతీ మంగళవారం మాత్రం రెండు మెనూలు అమలు కానున్నాయి. మెనూ అమలు విషయంలో 13 జిల్లాలను నాలుగు జోన్లుగా విభజించారు. జోన్ 1లో ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఉండగా జోన్2లో తూర్పు, పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాలు ఉన్నాయి. జోన్ 3లో గుంటూరు, నెల్లూరు, ప్రకాశం ఉన్నాయి. జోన్4లో చిత్తూరు, కర్నూలు, కడప, అనంతపురం జిల్లాలు ఉన్నాయి. జూనియర్ కాలేజీల్లో మరో విధంగా మెనూ అమలు చేసేలా నిర్ణయం తీసుకున్నారు. ప్రతీ సోమవారం జోన్ 1 పరిధిలో ఇక నుంచి అన్నం, ఆకుకూరతో పప్పు, ఉడికించిన గుడ్డు, చిక్కీ ఇస్తారు. జోన్ 2లో అన్నం, ఆకుకూరతో పప్పు, గుడ్డు ఫ్రై, చిక్కీ ఇవ్వనున్నారు. మంగళవారం జోన్ 1 లోఅన్నం, గుడ్డు కూర, పప్పు, రసం, రాగిజావ ఇస్తారు. జోన్2లో పులిహోర, చట్నీ, ఉడికించిన గుడ్డు, రాగిజావ ఇవ్వనున్నారు. ప్రతీ బుధవారం జోన్ 1 లో వెజ్ బంగాళదుంప కుర్మా, ఉడికించిన గుడ్డు, చిక్కీ ఇవ్వను న్నారు. జోన్ 2 లోఅన్నం, కూరగాయల కూర, గుడ్డు ఫ్రై, చిక్కీ ఇవ్వాలని డిసైడ్ అయ్యారు.

అదే విధంగా గురువారం జోన్ 1లో అన్నం, సాంబారు, గుడ్డుకూర, రాగిజావ ఇస్తారు. జోన్ లో వెజ్ రైస్ /పులావ్ బంగాళ దుంప కుర్మా, ఉడికించిన గుడ్డు, రాగిజావ మెనూగా నిర్ణయించారు. ప్రతీ శుక్రవారం పులిహోర, చట్నీ (గోంగూర, కూరగాయులు), ఉడికించిన గుడ్డు, చిక్కీ ఉంటుంది. జోన్ 2 లో అన్నం, ఆకుకూరలతో పప్పు, గుడ్డు ఫ్రై, చిక్కీ ఇవ్వనున్నారు. ఇక, శనివారం తెల్ల అన్నం, కూరగాయల కూర, రసం, రాగిజావ, స్వీట్ పొంగల్ ఉంటుంది. జోన్2 లో అన్నం, కూరగాయల కూర,స్వీట్ పొంగల, రాగి జావ ఇవ్వనున్నారు.

# లెస్బియన్ మేజరైతే ఆమె విషయంలో జోక్యం చేసుకోలేం - హైకోర్టు

**విజయవాడ,డిసెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** ఒక యువతి లెస్బియన్ భాగస్వామిని ఆమె తండ్రి అక్రమంగా నిర్బంధించారంటూ విజయవాడకు చెందిన ఓ యువతి దాఖలు చేసిన హెబియస్ కార్పస్ పిటిషన్‌పై మంగళ నాడు హైకోర్టు విచారణ చేపట్టింది. అక్రమ నిర్బంధానికి గురైందని ఆరోపణ ఎదుర్కొంటున్న మరో అమ్మాయితో న్యాయమూర్తులు ఛాంబర్ లో మాట్లాడారు. ఆమె మేజర్ అయినందున ఇష్టప్రకారం ఎక్కడికైనా వెళ్లే స్వేచ్ఛ ఉంటుందని న్యాయస్థానం పేర్కొంది. నిర్ణయాలు తీసుకునే హక్కు సదరు యువతికి ఉంటుందని తెలిపింది. చట్ట నిబంధనలు ఇదే విషయాన్ని చెబుతున్నాయని గుర్తుచేసింది. ఈ విషయంలో అమ్మాయి తండ్రి జోక్యం చేసుకోకుండా నిలువరించాలని పోలీసులకు ధర్మాసనం స్పష్టంచేసింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఆర్.రఘునందన్‌రావు, జస్టిస్ కుంచం మహేశ్వరరావుతో కూడిన ధర్మాసనం తీర్పు చెప్పింది. లెస్బియన్ భాగస్వాములైన తాము ఏడాదికిపైగా సహజీవనం చేస్తున్నామని, కృష్ణలంకలో ఉంటున్న తన స్నేహితురాలి తండ్రి ఆమెను అక్రమంగా నిర్బంధించారంటూ ఓ యువతి హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. పిటిషనర్ తరఫున న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్ వాదనలు వినిపించారు. లెస్బియన్ సంబంధం చట్టబద్ధమేనని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని వివరించారు. మేజర్ అయిన యువతిని ఆమె తండ్రి నిర్బంధించడం చట్ట విరుద్ధమని న్యాయస్థానానికి తెలిపారు. వ్యాజ్యంలో ప్రతివాదిగా ఉన్న ఆ యువతి తండ్రికి హైకోర్టు నోటీసులు జారీచేసింది. చిరునామాలో ఎవరు లేరన్న కారణంతో అవి వెనక్కి వచ్చాయి.

దీంతో ఆ అమ్మాయిని తమ ముందు హాజరుపరచాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. మంగళవారం నాడు పోలీసులు ఆమెను న్యాయస్థానం ముందు హాజరుపరిచారు. ఆ యువతితో న్యాయమూర్తులు ఛాంబర్ లో మాట్లాడారు.

ఆమె మేజర్ కాబట్టి ఆమె ఇష్టానికి అనుగుణంగా నడుచుకునే వెసులుబాటు ఉంటుందని ధర్మాసనం తేల్చిచెప్పింది. వ్యాజ్యంపై విచారణను మూసివేసింది.

# కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసిన ఎపి ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్

**విజయవాడ.డిసెంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌ను కలుసుకున్నారు. ఢిల్లీలో పార్లమెంట్ లోని వారి కార్యాలయంలో మంత్రి నిర్మలా సీతారామన్ కలిసి వినతి పత్రం సమర్పించారు. కేంద్ర బడ్జెట్ 2025- 26 సంబంధించిన అంశాల కూర్పు పైన ఆమెకు విజ్ఞాపన పత్రం అందజేసారు. రాబోయే బడ్జెట్ లో మూలధన వ్యయం కేటాయింపులు 13.50 లక్షల కోట్లు వరకు అవసరం రాష్ట్రాల మూలధన వ్యయం దీర్ఘకాలిక వడ్డీలేని రుణాల కోసం 2 నుండి 2.50 లక్షల కోట్ల మధ్య కేటాయింపు అవసరం . స్కిల్ సెన్సెస్ కోసం కేంద్ర ప్రాయోజిత పథకం క్రింద ప్రత్యేక కేటాయింపులు కోరడం జరిగింది. పీఎం గతిశక్తి యోజన అమలు కోసం మరో 10 నుండి 15 లక్షల కోట్లతో రాష్ట్రాలకు మరో అవకాశం కల్పించాలని కోరడం జరిగింది. పూర్వోదయ క్రింద 5 రాష్ట్రాలకు కనీసం 50 వేల కోట్ల కేటాయింపుతో పీఎం గతిశక్తి యోజన తరహా కేంద్ర, రాష్ట్ర మరియు ప్రైవేట్ భాగస్వామ్యంతో ప్రణాళిక బద్ధంగా కేటాయింపులు అవసరం అమరావతి, పోలవరం కోసం అందించే సహాయం ఇలాగే కొనసాగాలి. ప్రకాశం జిల్లా వెనుకబడిన జిల్లాగా గుర్తించినందుకు ధన్యవాదాలు, మిగతా వెనుకబడిన జిల్లాలకు 7 సంవత్సరాలకు మొత్తం 350 కోట్లు సహాయం చేసిన విధంగా ప్రకాశం జిల్లాకు చేయాల్సిన అవసరం ఉంది. ఓర్వకల్లు, కొపర్తి పారిశ్రామిక నోడుల కోసం నిధులు కేటాయించినందుకు ధన్యవాదాలు. రాష్ట్రంలో ఏర్పాటు చేసే గ్రీన్ మరియు రెన్యువల్ ఎనర్జీ తయారీ పరిశ్రమలతో పాటు, ఇతర వస్తు తయారీ పరిశ్రమలకు ఉత్పత్తి ఆదారిత ప్రోత్సహాకాలు ఇవ్వాల్సిన అవసరం ఉంది. వెనుకబడిన జిల్లాలకు పారిశ్రామిక నోడ్లు కోసం నిధులు కేటాయించాలి :

దొనకొండ, నక్కపల్లి, ఏర్పేడు, హిందూపూర్లకు కేటాయింపులు అవసరం. బడ్జెట్ 2025 26 వికసిత భారత్ స్వర్ణాంధ్ర సాధన దిశగా ఉండాలని ఆకాంక్ష

అంటూ వినతి పత్రంలో లంకా దినకర్ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కి ఇచ్చిన వినతి పత్రం కోరారు.

# ఆయుష్ లో ఎంపికైన మెడికల్ ఆఫీసర్ల ధృవపత్రాల పరిశీలన

**విజయవాడ,డిసెంబరు18,ప్రభాతవార్తప్రతిధి:** ఆయుష్ డిపార్ట్ మెంట్ లో ఏ.పి.పిఎస్.సీ ద్వారా మెడికల్ ఆఫీసర్ (ఆయుర్వేద, హోమయోపతి) పోస్టులకు సెలక్ట్ అయిన అభ్యర్థులకు ఈ నెల 30, 31 తేదీల్లో దృవపత్రాల పరిశీలన జరుగుతుందని ఉపసంచాలకులు జె. ధనుంజయరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయుర్వేద మెడికల్ ఆఫీసర్లుగా ఎంపికైన అభ్యర్థులు ఈ నెల 30 ఉదయం 10 గంటలకు, హోమియోపతి మెడికల్ ఆఫీసర్లుగా ఎంపికైన అభ్యర్థులు ఈ నెల 31న ఉదయం 10 గంటలకు విజయవాడలోని గొల్లపూడి లోని ఆయుష్ డిపార్ట్ మెంట్ హెడ్ ఆఫీస్ నందు హాజరుకావాల్సిందిగా కోరారు. అర్హత పొందిన అభ్యర్థులు దృవపత్రాల పరిశీలనకు తప్పనిసరిగా హాజరై తగిన పత్రాలను సమర్పించవలసిందిగా కోరారు. అలాగే ప్రిఫరెన్షియల్ కేటగిరికి వచ్చిన వారు అనుసరించి తగిన పత్రాలను కూడా అదే రోజు సమర్పించాల్సి ఉంటుందని ఉప సంచాలకులు జె. ధనుంజయరావు తెలిపారు.

# నేటి నుంచి ఎన్టీఆర్ స్టేడియంలో బుక్‌ఫెయిర్: యాకూబ్


**హైదరాబాద్ (ముషీరాబాద్), డిసెంబరు 18, ప్రభాతవార్త:** ఎన్టీఆర్ స్టేడియంలో ఈనెల 19 నుండి 29 వరకు నిర్వహించబడే 37వ హైదరాబాద్ బుక్‌ఫెయిర్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని బుక్‌ఫెయిర్ అధ్యక్షులు డాక్టర్ యా కూబ్ తెలిపారు. బుధవారం బుక్‌ఫెయిర్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన విలే ఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురువారం సాయంత్రం తెలం గాణ మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్‌లచే బుక్‌ఫెయిర్ ప్రారంభమవుతుం దన్నారు. లక్షలాది మంది పుస్తకాభిమానులు సంద ర్శించే పుస్తక ప్రదర్శనలో తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న 210 మందికి పైగా ప్రచురణ కర్తలు, డిస్ట్రిబ్యూటర్స్ పుస్తకాలను ప్రదర్శించనున్నారని తెలిపారు.

# ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌ల కోసం 3,480 దరఖాస్తులు

## డిసెంబర్‌లోగా 1310 మందిని ఎంపిక చేస్తాం: సీతక్క

## బిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద్ వ్యాఖ్యల దుమారం

## ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లపై అసెంబ్లీలో రగడ





**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబరు18:** శీతాకాల అసెంబ్లీ సమావేశాలు నాలుగో రోజు బుధవారం ప్రశ్నోత్తర సమయంలో చర్చ వాడీవేడిగా సాగింది. ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌ల విషయంలో బిఆర్ఎస్ సభ్యులకు,మంత్రుల మధ్య మాటల యుద్ధం జరిగింది. దీంతో ఒక్కసారిగా సభ వేడెక్కింది. ఉదయ సభ ప్రారంభమైన వెంటనే స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రశ్నోత్తరాలను చేపట్టారు. 'విద్యార్థులకు విదేశీ విద్యా ఉపకార వేతనాలు' అనే అంశంపై బిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద్ ప్రశ్నలు లేవనెత్తారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ రూ.4,500 కోట్ల స్కాలర్‌షిప్‌లు గత బిఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని, బిఆర్ఎస్ పాలనలో చేసిన పాపానికి తమను నిందిస్తే ఎలా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పెట్టిన పెండింగ్ బిల్లులు తమ ప్రభుత్వం చెల్లిస్తూ వస్తోందని గుర్తు చేశారు. రూ.140.74 కోట్ల ఓవర్సీస్ స్కాలర్‌షిప్స్ తమ ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. ఇంకా 104 కోట్లు చెల్లించాల్సి ఉందని, ఓవర్సీస్ స్కాలర్‌షిప్స్ కోసం 3,480 దరఖాస్తులు వచ్చాయని, ఇందులో 1310 మంది విద్యార్థులను ఎంపిక చేయాల్సి ఉందని తెలిపారు. డిసెంబర్‌లోగా ఎంపిక ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. కాగా, ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌ల విషయంలో వివేకానంద్ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పెండింగ్‌లో పెట్టారని, లంచం లేకుండా బిల్లులు క్లీయర్ చేయడం లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. స్కాలర్‌షిప్‌లు అందకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఓవర్సీస్ స్కాలర్‌షిప్స్ ఆపుతున్నారా అని ప్రశ్నించారు. తక్షణమే విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలని కోరారు. బిల్లులు క్లీయర్ చేయడానికి పదిశాతం తీసుకుంటున్నారని ఆరోపించారు. అసెంబ్లీ చర్చలో సీనియర్ ఎమ్మెల్యే వివేకానంద చేసిన వ్యాఖ్యలు సరికాదని అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయన 2014లోనే అసెంబ్లీకి వచ్చారని ఇంకా అవగాహన లేకుండా,ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. వివేకానంద తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని సూచించారు. ఇష్టారాజనయంగా అడ్డగోలుగా ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం తగదని మండిపడ్డారు. ఇక్కడ కూర్చున్నప్పుడు ఒక వేషం, అక్కడ కూర్చున్నప్పుడు మరొక వేషం వేస్తున్నారని అన్నారు. ఓవర్సీస్ స్కాలర్‌షిప్స్ తాము ఆపలేదని,అది ప్రాసెస్‌లో ఉందని మంత్రి తెలిపారు. అది తెలుసుకోకుండా ప్రభుత్వంపై నిందలు మోపడం సరికాదన్నారు. సభలో అడ్డగోలుగా మాట్లాడొద్దంటూ హితవు చెప్పారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జోక్యం చేసుకుని రాష్ట్రాన్ని బిఆర్ఎస్ హయాంలో విధ్వంసం చేశారని విమర్శించారు. దళితబంధు,ఈ రేస్, మిషన్ కాకతీయ అన్నిట్లో కమిషన్లు దండుకున్నారని ఆరోపించారు. ప్రతి దాంట్లో కమిషన్లకు అలవాటు పడ్డారని వ్యాఖ్యలు చేశారు. వారు చేసినట్లే తాము చేస్తున్నామని అనుకుంటున్నారని,తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని,బిఆర్ఎస్ విధానాలు ప్రజలు తిరస్కరిస్తున్నారని అన్నారు. వివేకానంద్ వ్యాఖ్యలపై మంత్రి సీతక్క కౌంటర్ ఇస్తూ బిఆర్ఎస్ పాలనలోనే మహబూబ్‌నగర్‌లో లావణ్య అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకుందని గుర్తు చేశారు. మరోవైపు బిఆర్ఎస్ సభ్యులపై స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ సీరియస్ అయ్యారు. కొత్త సభ్యులకు మీరేం నేర్పిస్తున్నారని ప్రశ్నించారు. అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే వివేకానంద్ చేసిన వ్యాఖ్యలు రికార్డుల నుంచి తొలగిస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు కోరిక మేరకు ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడిన మాటలను కూడా రికార్డుల నుంచి తొలగించామని స్పీకర్ ప్రసాద్ తెలిపారు. కాగా, ఇతర ఎమ్మెల్యేలు మర్రి రాజేశఖర్‌రెడ్డి,అనిల్ జాదవ్, బలాల కూడా ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌ల చర్చలో పాల్గొన్నారు.

# చలన చిత్ర అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా దిల్ రాజు బాధ్యతల స్వీకరణ

## సినీపరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వ తోడ్పాటు

## మద్రాస్ నుంచి తెలంగాణకు చిత్రపరిశ్రమను తరలించింది కాంగ్రెస్

## సినిమాటోగ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్,డిసెంబరు 18,ప్రభాతవార్త:** సినిపరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వ తోడ్పాటు ఉంటుందని ఆర్అండ్‌బి, సినిమాటోగ్రఫి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి హామి ఇచ్చారు. రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా దిల్ రాజు బుధవారం పదవీ భాద్యతలు స్వీకరించారు. మాసాబ్ ట్యాంక్ లోని ఎఫ్.డీ.సి కార్యాలయంలో ఉదయం వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య పదవీ భాద్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కార్యక్రమానికి హాజరై దిల్ రాజ్‌ను అభినందించారు. మద్రాస్ నుంచి హైదరా బాద్‌కు సిమాపరిశ్రమ తరలిరావడానికి ఆనాటికాంగ్రెస్ పాలకులు ఎంతగానో కృషిచేశారని రాయితీలు ఇచ్చారని ఆయనగుర్తుచేశారు. ఇంకా వచ్చే రోజుల్లో కూడా సిని మా పరిశ్రమకు అన్నివిధాలుగా అండగా ఉంటమని దిల్ రాజ్ పదవి ప్రమాణస్వీకార కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. తెలంగాణలో ఫిలిం ఇండస్ట్రీ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తు న్నామని మంత్రి తెలిపారు.

తెలుగు చలన చిత్ర పరిశ్ర మకు, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ఇం డస్ట్రీకి చెందిన సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత నివ్వడంలో దిల్ రాజు సేవలు ఎంతగానో ఉపయోగ పడతాయని ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీ కి చెందిన షూటింగ్స్ తెలంగాణ లో మరింత ఎక్కువగా జరిగే విధంగా ప్రయత్నిస్తానని దిల్ రాజ్ పేర్కొన్నారు.

19-12Pg5exH.qxd:19-12Pg5exH.qxd 1/1/02 6:53 AM Page 1



# అమిత్‌షా రాజీనామా చేయాల్సిందే



## పార్లమెంటు ఆవరణలో కాంగ్రెస్ ఎంపీల ధర్నా

**న్యూఢిల్లీ, డిసెంబరు 18:** కేంద్ర హోంమంత్రి అమిత్‌షా రాజ్యసభలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా పార్లమెంటు ఆవరణలలో కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించింది. అంబేద్కర్ చిత్రపటాలను చేతపట్టుకుని నినాదాలుచేస్తూ అమిత్‌షా వెంటనే రాజీనామాచేయాలని డిమాండ్‌చేసాయి. అంబద్కర్‌ను అధికార బిజెపి, ఎన్డీయే సర్కారు ఘోరంగా అవమానించిందని కాంగ్రెస్ నేతలు పట్టుబట్టారు. అలాగే హోం మంత్రి అమిత్‌షా బహిరంగ క్షమాపణలు చెప్పాలని, పార్లమెంటులో కూడా తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్‌నేతలు నిలదీశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే మాట్లాడుతూ అమిత్‌షా వెంటనే రాజీనామాచేసి జాతికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్‌చేసారు. కాంగ్రెస్ ఎంపి నీరజ్ డాంగి మాట్లాడుతూ తమ పార్టీ అమిత్‌షా వ్యాఖ్యలపై క్షమాపణలు డిమాండ్ చేస్తున్నదన్నారు. రాజ్యసభలో అమిత్‌షా బాబాసాహెబ్ అంబేద్కర్‌జీ పేరును ప్రస్తావిస్తూ ఇదొక ఫ్యాషన్‌గా మారిపోయిందంటూ చులకన చేసారని అన్నారు.

దేశంలోని దళిత సమాజానికి, బాబాసాహెబ్‌ను నేరుగా అవమానించినట్లుగా ఈ వ్యాఖ్యలు న్నాయన్నారు. షావ్యాఖ్యలు బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ నేతల మనోగతాన్ని స్పష్టంచేస్తున్నాయని డాంగే పేర్కొన్నారు. దళితులను అవమానించినందుకే ఆ వర్గాలు బుద్ధిచెప్పాయని అందువల్లనే వారి సంఖ్య 240 నుంచి 40కి పడిపోయిందని డాంగీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున తాను అమిత్‌షా క్షమాపణలు కోరుతున్నట్లు తెలిపారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఆయన కొనసాగేందుకు అనర్హులని పేర్కొన్నారు. హోం మంత్రిత్వపదవికి వెంటనే రాజీనామాచేయాలని డిమాండ్‌చేసారు. కాంగ్రెస్ మాజీచీఫ్ రాహుల్ గాంధీ మాట్లాడుతూ మనుస్మృతిని పాటించేవారే అంబేద్కర్‌ను వ్యతిరేకిస్తారని అన్నారు.

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ అమిత్‌షా రాజ్యసభలో చేసిన ప్రసంగాన్ని ఎక్స్‌లో పోస్టుచేసారు. రాజ్యసభలో అమిత్‌షా మాట్లాడూతూ రాజ్యాంగాన్ని ఒకకుటుంబం తమ ప్రైవేటు ఆస్తిగా పరిగణించిందని, పార్లమెంటులో అనేక మోసాలు చేసిందని అమిత్‌షా వ్యాఖ్యలు చేయడంతో సభలో పెద్ద ఎత్తున దుమారం రేగింది.



# సరిహద్దుల్లో రైతుల రైల్‌రోకో

**చండీఘర్, డిసెంబరు 18:** పంజాబ్ రైతులు ఇచ్చిన రైల్‌రోకో ఆందోళన మరింత ఉద్రిక్తంగా మారింది. తమ డిమాండ్లను కేంద్రం అంగీకరించినా ఇప్పటికీ అమలుకు నోచుకోలేదని, వెంటనే కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలంటూ రైతులు నాలుగు గంటలపాటు రైల్‌రోకోను నిర్వహించారు. సంయుక్త కిసాన్‌మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చాలు ఇచ్చిన పిలుపుమేరకు పంజాబ్‌రైతులు ఈ ఆందోళనను నిర్వహించారు. పంజాబ్ రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో రైల్వేట్రాక్‌లపై రైతులు మధ్యాహ్నం 12 గంటలనుంచి మూడు గంటలవరకూ అలాగే బైఠాయించి నిరసన తెలిపారని కెఎంఎం నేత స్వరణ్‌సింగ్ పాంథర్ తెలిపారు. మోగా, ఫరీద్ కోట్, కడియన్, బటాలా ప్రాంతాల్లో రైతులు ఈ ఆందోళన నిర్వహించారు.

అలాగే ఫిల్లౌర్, తాండా, మహిల్‌పూర్ ప్రాంతాల్లోను, లూథియానా జిల్లాలోని మాఖు, తల్వాండి భాయ్ సహ్నేవాల్, పాటియాలా జిల్లాలోని శంభు, మొహాలి, సంగ్రూర్ జిల్లాలో సూనమ్, లెహ్రా ప్రాంతాల్లో రైల్‌రోకో ఆందోళనల్లో రైతులు అందరూ పాల్గొన్నారని తెలిపారు. సంయుక్త కిసాన్‌మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చాలు శంభు, ఖానౌరి సరిహద్దు పాయింట్లవద్దధర్నాల్లో పాల్గొన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 13 నుంచి పంజాబ్, హర్యానాల్లో రైతులు ఆందోళనలు నిర్వహిస్తూనే ఉన్నారు. వారు నిర్వహించతలపెట్టిన ఢిల్లీమార్చిని భద్రతా దళాలు అడ్డుకున్నాయి.

గడచిన మూడు వారాల్లో పంజాబ్ రైతునేత జగ్జీత్‌సింగ్ దల్లేవాల్ ఖనౌరి సరిహద్దుల్లో ఆమరణదీక్షకు పూనుకున్నారు. కేంద్రం రైతుల డిమాండ్లను వెంటనే నెరవేర్చాలంటూ ఆయన నిరవధిక దీక్షను కొనసాగిస్తున్నారు. కనీస మద్దతుధరకు చట్టబద్ధతతోపాటు రుణమాఫీ, రైతులకు, రైతు కూలీలకు పింఛన్లు ఇవ్వాలని, విద్యుత్ ట్యారిఫ్ పెంపు రద్దుచేయాలని పోలీసు కేసులు ఉపసంహరించాలని, లఖింపూర్ ఖేరీ హింసలో బాధిత రైతు కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. 2013 భూసేకరణ చట్టాన్ని అమలుచేయాలని, 2020-21 సంవత్సరంలో రైతుల ఆందోళనలో మరణించిన కుటుంబాలకు పరిహారం చెల్లించాలని రైతులు రైల్‌రోకోను చేపట్టారు.



## ఎఫ్1 విద్యార్థి వీసాలు హెచ్1బి వీసాలుగా మార్చుకునే ఛాన్స్

### చివరలో బైడెన్ సర్కారు టాలెంట్ హంట్

**వాషింగ్టన్, డిసెంబరు 18:** అమెరికాలో ఉద్యోగాల కోసం కలలు కనే యువలోకానికి బైడెన్ సర్కారు గుడ్‌న్యూస్‌చెప్పింది. తెలిగ్గా ప్రత్యేక నిపుణులను నియమించుకునేందుకు అమెరికా కంపెనీలకు అవకాశం కల్పిస్తూ నిబంధనల్లో మార్పులుచేసింది. అంతేకాకుండా ఎఫ్‌వన్ విద్యార్థి వీసాలను హెచ్‌వన్‌బీ వీసాలుగా మార్చుకునే ఛాన్స్ ఇచ్చింది. లక్షలమంది భారతీయ వృత్తి నిపుణులకు ఇది ఎంతో ప్రయోజనం కలుగుతందని అంచనా. హెచ్‌వన్‌బి వీసా నాన్ ఇమ్మిగ్రేంట్ కేటగిరీలోకి వస్తుంది. టెక్నాలజీ కంపెనీలు విదేశీ వృత్తి నిపుణులను దీనిసాయంతోనే నియమించుకుంటుంటాయి. భారత్, చైనా దేశాలు ఈ వీసానుంచి చాలా లబ్ధిపొందాయి. ఈక్రమంలో కంపెనీలకు సౌలభ్యం కల్పించేలా డిపార్టుమెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ సరికొత్త నిబంధనలు తెచ్చింది. నాన్‌ప్రాఫిట్ ప్రభుత్వేతర పరిశోధన సంస్థల నిర్వచనం నిబంధనల్లో మార్పులుచేసింది. ఈప్రకారం సంస్థలు అవసరాలకు తగినట్లు నియామకాలుచేసి ప్రపంచ మార్కెట్‌లో పోటీపడే అవకాశం కలుగుతుంది. వచ్చేనెలలో ట్రంప్‌ప్రమాణ స్వీకారం చేస్తున్న తరుణంలో బైడెన్ కార్యవర్గం ఈ మార్పులకు శ్రీకారంచుట్టింది. ఈ కొత్త నిబంధన ప్రకారం ఎఫ్‌వన్ విద్యార్థి వీసాలను తేలిగ్గా హెచ్‌వన్‌బి వీసాలుగా మార్చుకునే ఛాన్స్ వస్తుంది.

ఇప్పటివరకూ ఎఫ్‌వన్ వీసాలకు ఉన్న చట్టపరమైన అడ్డంకులు తొలగినట్లయింది. దీనితోపాటు గతంలోనే హెచ్‌వన్‌బి వీసా పొందినవారి పౌరసత్వం, ఇమ్మిగ్రేషన్ సేవల దరఖాస్తులను వేగంగా ప్రాసెస్ చేస్తున్నారు. అమెరికాలోనివ్యాపార సంస్థలకు కార్మికుల అవసరాలు తీర్చేందుకు బైడెన్ ఈనిర్ణయం తీసుకున్నారు. ఆ సంస్థలపై పడుతున్న అనవసర ఆర్థికభారాన్ని కూడా తగ్గిస్తుంది. ఇక కొత్త విధానంలో లేబర్ కండిషన్ అప్లికేషన్ ఖచ్చితంగా హెచ్‌వన్‌బి వీసా పిటిషన్‌తరహాలోనే ఉండాలి. ఈ నిబంధనలు 2025 జనవరి 17 నుంచి అమలవుతాయి. అమెరికాలో ఏటా 65 వేల హెచ్1బి వీసాలకు అనుమతి ఉంటుంది. అదనంగా మరో 20వేల అడ్వాన్స్ డిగ్రీ వీసాలను కూడా జారీచేస్తుంది.

## ఆశ్రిత పెట్టుబడిదారీ విధానానికే

# కేంద్రం ప్రాధాన్యమా?

### మండిపడిన రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, డిసెంబర్ 18:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించకుండా, చట్టప్రకారం జరిగే వ్యాపారాలను పట్టించుకోకుండా, ఆశ్రిత పెట్టుబడిదారీ విధానానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఆరోపించారు. ప్రధాని నరేంద్రమోడీ అవలంభించే ఇటువంటి చర్యల ఫలితంగా దేశంలో తయారీరంగం బలహీనపడుతోందని, కరెన్సీ విలువ పడిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రికార్డు స్థాయిలో గరిష్ట వాణిజ్య లోటు, అధిక వడ్డీ రేట్లు పెరుగుతాయని తెలిపారు. ఈ కారణంగా వస్తువుల వినియోగం తగ్గి ద్రవ్యోల్బణం పెరుగుదల వంటివన్నీ చూస్తామని సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. దేశంలో వాణిజ్య లోటు, దిగుమతులు గతంలో ఎన్నడూ లేనంతగా ఉన్నాయని వస్తున్న వార్తా కథనాలను ఉటంకిస్తూ కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. ప్రభుత్వాలు ఆశ్రిత పెట్టుబడిదారీ విధానాలకు ప్రాధాన్యమిస్తే ఇలాకాక ఇంకేం జరుగుతుందని ఆయన ప్రశ్నించారు. వాణిజ్య మంత్రిత్వశాఖ డేటా ప్రకారం నవంబరులో దేశీయ వాణిజ్య ఎగుమతులు ఏడాదిక్రితం ఇదే నెలతో పోలిస్తే 4.88 శాతం తగ్గి 32.11 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. ఇదే సమయంలో దిగుమతులు 27శాతం పెరిగి రికార్డు స్థాయి ప్రధానంగా పసిడి దిగుమతులు గణనీయంగా పెరగడంవల్లే, వాణిజ్యలోటు ఇంతగా నమోదైందని వాణిజ్యశాఖ గణాంకాలు వెల్లడించాయి. పసిడి దిగుమతులు గత నెలలో రికార్డు గరిష్టమైన 14.86 బిలియన్ డాలర్లకు చేరాయి. 2023 నవంబరులో పసిడి దిగుమతులు 3.44 బిలియన్ డాలర్లతో పోలిస్తే, ఇవి 4 రెట్లు అధికం. విలువ పరంగా చూస్తే ఏడాది వ్యవధిలో 331శాతం పెరగడం గమనార్హం. ఏప్రిల్, నవంబర్‌లో పసిడి దిగుమతులు 49 బిలియన్ డాలర్లకు చేరాయి.

2023లో దిగుమతులు 32.93 మిలియన్ డాలర్లతో పోలిస్తే, ఇవి అధికం. వంటనూనె, ఎరువులు, వెండి అధిక ఇన్‌బౌండ్ షిప్‌మెంట్ల కారణంగా దిగుమతులు సంవత్సరానికి 27 శాతం పెరిగి రికార్డు స్థాయిలో 69.95 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి.

## భారత్‌పై ప్రతీకార పన్నులు తప్పవు

### ఫ్లోరిడా నివాసంలో డొనాల్డ్ ట్రంప్



**వాషింగ్టన్,డిసెంబరు 17:** అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధం అవుతున్న రిపబ్లికన్ నేత డొనాల్డ్‌ట్రంప్ మరోసారి భారత్ సుంకాలను ప్రస్తావించారు. అమెరికా ఉత్పత్తులపై భారత్ అత్యధిక సుంకాలు వసూలు చేస్తోందని ఆరోపించారు. ఇందుకు ప్రతీకార పన్ను తప్పదంటూ మళ్లీ హెచ్చరికలు చేసారు. ఫ్లోరిడాలోని తన ఎస్టేట్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేసారు. అమెరికా ఉత్పత్తులపై భారత్, బ్రెజిల్ వంటి దేశాలు అత్యధిక ట్యారిఫ్‌లు విధిస్తున్నాయని, 100,200శాతం పన్నులు వసూలుచేస్తున్నాయని అంటూ దేనికైనా ప్రతిచర్య ఉంటుంది. వాళ్లు మాపై పన్నులు విధిస్తే మేం కూడా అంతేస్థాయిలో పన్నులు వసూలుచేస్తామన్నారు. ఒకవేళ భారత్ 100శాతం పన్నులు వసూలు చేస్తే మేం వారిపై అలాగే ఛార్జి చేయకూడదా ఆయా దేశాలు సుంకాలు వసూలుచేయడం అనేది వారి ఇష్టమే కానీమేం కూడా అలాగే స్పందిస్తామని ట్రంప్ వివరించారు. అధ్యక్ష ఎన్నికలకు ముందు ట్రంప్ పలుసార్లు సుంకాలపై ఇదే తరహా వ్యాఖ్యలుచేసారు.

తాను అధికారంలోకి వచ్చిన తర్వాత భారత్, చైనా, బ్రెజిల్ వంటి దేశాలపై అత్యధిక సుంకాలు విధిస్తానని గతంలోనూ హెచ్చరించారు. తాజా వానయఖ్యలతో అధ్యక్ష బాధ్యతలుచేపట్టాక ట్రంప్ ఎలాంటి నిర్ణయం అమలుచేస్తారనేది చర్చకు దారితీసింది. 2019లో ట్రంప్ అమెరికా అధ్యక్షుడుగా ఉన్న సమయంలో భారత్‌ను ఆయన టారిఫ్ కింగ్ అని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే భారత్‌కు జిఎస్పీని రద్దుచేసారు. ఈ హోదావల్ల భారత మార్కెట్‌లోకి సమాన హేతుబద్ధ హోదా లభించలేదని ఆయన అప్పట్లో ఆరోపించారు. జిఎస్పీకింద అమెరికాకు అర్హత కల అభివృద్ధిచెందుతున్నదేశాఉల సుంకాలు లేకుండా ఎగుమతులు చేసే వీలుంది. ఈ హోదా పునరుద్ధరణకు రెండు దేశాల మధ్య చర్చలు కొనసాగుతున్నాయి.

## శాశ్వత నివాస నిబంధనలు కఠినతరం చేస్తున్న కెనడా

**ఒట్టావా, డిసెంబరు 18:** శాశ్వత నివాసానికి సంబంధించిన నిబంధనలను కెనడా కఠినతరం చేయనుంది. ఉద్యోగాల పేరుతో శాశ్వత, తాత్కాలిక నివాసం పొందే వారిపై ఆ దేశ ఇమ్మిగ్రేషన్ అధికారులు దృష్టిసారించనున్నారు. జాబ్ ఆఫర్ చేతిలో ఉందన్న పేరిట జరుగుతోన్న మోసాలను కట్టడి చేసే దిశగా చర్యలు తీసుకోనున్నారు. లేబర్ మార్కెట్ ఇంపాక్ట్ అసోసియేషన్ కింద ఈ ఉద్యోగ అవకాశాలు ఉంటాయి. విదేశీ వ్యక్తిని నియమించుకోవాలనుకున్నప్పుడు సంస్థలు ఈ ఎల్‌ఎంఐకు దరఖాస్తు చేసుకుంటాయి. కెనడా పౌరుడు, అప్పటికే శాశ్వత నివాసం కలిగిన వ్యక్తి ఆ పోస్టుకు సరిపోనప్పుడు యాజమాన్యం ఈ దరఖాస్తు చేసుకుంటుంది. ఈ రకంగా జాబ్ ఆఫర్ పొందిన వ్యక్తి శాశ్వత నివాసం కోరుకుంటే అది అదనపు ప్రయోజనం అవుతోంది. ఈ క్రమంలో మోసాలు చోటుచేసుకుంటున్నాయని, ఆ ప్రయోజనాన్ని తొలగించే అంశాన్ని పరిశీలిస్తున్నామని కెనడా మంత్రి మార్క్ మిల్లర్ వ్యాఖ్యానించారు. జాబ్ ఆఫర్ ద్వారా ఎక్స్‌ప్రెస్ ఎంట్రీ పొందడం కోసం లభించే 50 పాయింట్లను తీసివేసే అంశాన్ని పరిశీలిస్తున్నాం. ఆ మోసాలను తగ్గించే దిశగా తదుపరి చర్యలు ప్రవేశపెట్టాలని యోచిస్తున్నాం అని మంత్రి తెలిపారు. వచ్చే ఏడాది కెనడాలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో చేపట్టిన సర్వేలో ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడో నేతృత్వంలోని లిబరల్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఫలితాలు వెలువడ్డాయి. వలసల కారణంగా నిరుద్యోగం పెరిగిపోతుండటంతో పాటు, దేశీయంగా ఇళ్ల కొరత విపరీతంగా ఉంది. దీంతో అధికార ప్రభుత్వం దిద్దుబాటు చర్యలుచేపట్టింది. అందులో భాగంగా ఇటీవల విదేశీ విద్యార్థులకు స్టడీ పర్మిట్లు, వర్కర్లకు పని అనుమతులపై మరిన్ని ఆంక్షలు తీసుకురానున్నట్లు ప్రకటించింది. వలసదారుల సంఖ్యను తగ్గించేచర్యలపైనా దృష్టి సారించింది. ఈ క్రమంలోనే ఎల్‌ఎంఐఎ మోసాల గురించి చర్చ జరుగుతోంది. ఈ తరుణం లోనే మంత్రి స్పందన వచ్చింది.

## జెఎన్‌యు నేత ఉమర్ ఖలీద్‌కు తాత్కాలిక బెయిల్!



**న్యూఢిల్లీ, డిసెంబరు 18:** జెఎన్‌యు విద్యార్థి నాయకుడు ఉమర్‌ఖలీద్‌కు అదనపు సెషన్స్‌కోర్టు తాత్కాలిక బెయిల్ మంజూరుచేసింది. జడ్జి సమీర్ బాజ్‌పాయి ఖలీద్ ఒక వివాహ వేడుకకు హాజరయ్యేందుకు వీలుగా ఏడురోజులపాటు తాత్కాలిక బెయిల్ మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. ఉమర్ ఖలీద్‌పై చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టంప్రయోగించిన సంగతి తెలిసిందే. 2020లో జరిగిన ఈశాన్య ఢిల్లీలో జరిగిన అల్లర్లకు సంబంధించి ఖలీద్ ప్రమేయం ఉందని ఆనాడు ఎన్‌ఐఎ కేసులు నమోదు చేసింది. 2020 సెప్టెంబరునుంచి ఖలీద్ కస్టడీలోనే ఉన్నారు. గతంలో దాఖలు చేసిన బెయిల్ దరఖాస్తులన్నిం టినీ దిగువకోర్టు 2022 మార్చిలోనే కొట్టి వేసింది.దీనితో ఖలీద్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనితో ఢిల్లీపోలీసులు వివరణ ఇవ్వాలని గత ఏడాది మేనెలలో ఆదేశించింది. అయితే అనేక వాయిదాలు పడిన తర్వాత ఖలీద్ తన అభ్యర్థనలను విరమించుకున్నాడు. పరిస్థితులకారణంగా రద్దుచేసుకున్నానని చెపుతూ కొత్తగా మళ్లీ అప్పీలు చేసుకున్నాడు. ఉమర్ ఖలీద్‌తోపాటు తాహిర్ హుస్సేన్; ఖలీద్ సైఫీ, ఇష్రత్‌జహాన్, మీరన్ హైదర్ తదితరులపై ఈ కేసులు నమోదయ్యాయి.

## వ్యోమగామి సునీతా విలియమ్స్‌రాక మరింత ఆలస్యం



**న్యూయార్క్, డిసెంబరు 18:** రోదసిలోకి మూడోసారి వెళ్లిన భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ సాంకేతిక కారణాలతో రోజుల తరబడి అక్కడే చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఆమెరాక మరింత ఆలస్యం అవుతోంది. వచ్చే ఏడాది మార్చివరకూ ఆమె అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోనే ఉంటుందని నాసా తెలిపింది. సునీత విల్‌మోర్ ఎనిమిదిరోజుల మిషన్‌లో భాగంగా జూన్ ఆరున బోయింగ్ స్టార్‌లైనర్ క్యాప్సూల్‌లో అంతరిక్ష కేంద్రానికి వెళ్లారు. వాస్తవానికి జూన్14వ తేదీనే వీరిద్దరూ భూమికి రావాలి. అయితే వ్యోమనౌకలో హీలియం లీకేజి కారణంగా సాంకేతిక లోపాలతో అంతరిక్షంలోనే చిక్కుకుపోయారు. స్పేస్ ఎక్స్ క్రూ-9అనే మిషన్‌నుప్రయోగించింది. అందులో ఇద్దరు హాగ్, గోర్బునోవ్ వ్యోమగాములున్నారు.

అంతరిక్షంలో చిక్కుకున్నవారిని తిరిగి భూమీ మీదకు తీసుకొచ్చేందుకు రెండు సీట్లు ఖాళీగా పంపించారు. సెప్టెంబరులోనే అంతరిక్ష కేంద్రానికిచేరింది. నలుగురు ఫిబ్రవరిలో తిరిగి వస్తారని నాసా తొలుత ప్రకటించింది. అయితే క్రూ-9 సిబ్బందిని రిలీవ్‌చేసేందుకు వెళ్లే క్రూ-10 ప్రయోగం మార్చికంటే ముందుజరిగే అవకాశాలు లేవు. అందువల్లనే సునీతా విలియమ్స్, బుచ్‌విల్‌మోర్ ఆలోగా భూమిపైకి తిరిగొచ్చే ఛాన్స్‌లేదని తెలుస్తోంది. సునీతా విలియమ్స్‌కు ఇది ముచ్చటగా మూడో రోదసి యాత్ర అవుతుంది. గతంలో ఆమె 2006 లోను, 2012లో కూడా ఎస్‌ఎస్‌కు వెళ్లారు. మొత్తం 50 గంటల 40 నిమిషాలపాటు స్పేస్ వాక్ నిర్వహించారు. 322 రోజులపాటు అంతరిక్షంలో గడిపారు. ఐఎస్‌ఎస్‌లో ఓసారి మారథాన్‌కూడా చేసారు. ఈసారి అంతరిక్షంలోకి వెళ్లగానే ఆమె ఆనందంతో డ్యాన్స్‌చేసిన విడియోకూడా ఒకటి వైరల్ అయింది.

# 99వ రాకెట్ ప్రయోగానికి షార్‌లో చురుగ్గా ఏర్పాట్లు

- నెలాఖరులో పిఎస్‌ఎల్‌వి-సి60 ద్వారా స్పేడెక్స్ ప్రయోగం
- 100వ ప్రయోగం కూడా జనవరిలోనే
- జిఎస్‌ఎల్‌వి-ఎఫ్15తో ఇస్రో సరికొత్త రికార్డు
- మరోవైపు గగన్‌యాన్ ప్రయోగానికి కీలక పరికరాలు సిద్ధం



గగన్‌యాన్ ప్రయోగంలో హెచ్‌ఎల్‌విఎం3 రాకెట్‌లో కీలక పరికరం

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 18 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ గతంలో ఎన్నడూ లేనివిధంగా అత్యంత వేగంగా రాకెట్లను ప్రయోగించే దిశలో పరుగులు తీస్తోంది. ఈ నెల 5న పిఎస్‌ఎల్‌వి-సి59 రాకెట్‌ను ప్రయోగించిన శాస్త్రవేత్తలు, ఈ నెల చివర్లో పిఎస్‌ఎల్‌వి-సి60 పేరుతో మరో రాకెట్ ప్రయోగిస్తున్నారు. ఇందుకు సంబంధించి బెంగళూరులోని యుఆర్ రావు శాటిలైట్ సెంటర్లో రూపొందించిన స్పేడెక్స్ ఉపగ్రహాన్ని అత్యంత బందోబస్తు మధ్య షార్‌కు తరలించారు. ఈ ఉపగ్రహాన్ని రాకెట్లో అనుసంధానం చేయాల్సి ఉంది. శ్రీహరికోటలో మొదటి లాంచ్ ప్యాడ్ నుంచి ఈ ప్రయోగం జరగనుంది. ఇంతకుముందు జరిగిన పిఎస్‌ఎల్‌వి-సి59ని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి ప్రయోగించారు. పిఎస్‌ఎల్‌వి ఇంటిగ్రేషన్ బిల్డింగ్ (పిఐబి) అందుబాటులోకి రావడంతో ఒకేసారి రెండు రాకెట్లను అనుసంధానం చేసే అవకాశం శాస్త్రవేత్తలకు అందుబాటులోకి వచ్చింది. పిఎస్‌ఎల్‌వి-సి60 రాకెట్ శ్రీహరికోట నుంచి ఉపగ్రహాలను మోసుకెళ్లే 99వ రాకెట్. ఎస్‌ఎల్‌వి, ఎఎస్‌ఎల్‌వి, పిఎస్‌ఎల్‌వి, జిఎస్‌ఎల్‌వి, జిఎస్‌ఎల్‌వి మార్క్3, ఎల్‌విఎం3, ఎస్‌ఎస్‌ఎల్‌వి లాంటి విభిన్న రాకెట్లను తయారుచేసి ఇప్పటికే శ్రీహరికోట నుంచి వివిధ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చారు. ఆర్‌ఎల్‌వి, ఎయిర్ బ్రీతింగ్ టెస్ట్ వంటివి కూడా ఉన్నాయి. ఈ మొత్తం సంఖ్య ఇప్పటికి 98 కాగా, 99వ రాకెట్ ప్రయోగం ఈ ఏడాది చివర్లోనే జరిపి, అనంతరం ప్రతిష్టాత్మకమైన 100వ ప్రయోగానికి జనవరిని ముహూర్తంగా ఎంచుకున్నారు.

**100వ ప్రయోగం జిఎస్‌ఎల్‌వి-ఎఫ్15**

శ్రీహరికోట నుంచి ఇస్రో ప్రయోగించనున్న 100వ రాకెట్ జిఎస్‌ఎల్‌వి-ఎఫ్15. ఎన్‌విఎస్-02 ఉపగ్రహాన్ని జియో స్టేషనరి ట్రాన్స్ ఫర్ ఆర్బిట్‌లో ఈ రాకెట్ ప్రవేశపెట్టాల్సి ఉంది. ఇది 100వ రాకెట్ కావడంతో ఇస్రో పెద్దలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఆహ్వానించినట్లు సమాచారం. షార్‌లో వివిధ అంతరిక్ష కేంద్రాలను పరిశీలించడంతో పాటు నూతన ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రధానిచే శ్రీకారంచుట్టాలని ఇస్రో వారు భావిస్తున్నారు. మొదటి 50 ప్రయోగాలకు సమయం ఎక్కువగా తీసుకున్నప్పటికీ భారత అంతరిక్ష పరిశోధన సంస్థ రెండవ 50 ప్రయోగాలకు అతి తక్కువ సమయం మాత్రమే తీసుకోవడం విశేషం.

**కీలక గగన్‌యాన్ కూడా కొన్నిరోజుల్లోనే..**

మనుషులను కాకుండా ముందుగా రోబోలను పంపించే మానవ రహిత గగన్‌యాన్ ప్రయోగం షార్ నుంచి వచ్చే ఏడాది ప్రథమార్ధంలో జరగనుంది. ఇందుకు సంబంధించి ఇప్పటికే ఎన్నో పరిశోధనలు, మరెన్నో సరికొత్త పరికరాలు రూపొందించారు. తాజాగా ఈ ప్రయోగానికి సంబంధించి స్ట్రాపాన్ బూస్టర్‌ను సిద్ధం చేశారు. ఎల్‌విఎం3ఎక్స్/కేర్ రూపొందించి ఇప్పటికి పదేళ్లు పూర్తయిన సందర్భంగా ఈ బాహుబలి రాకెట్‌ను మరింత అభివృద్ధి చేసి హెచ్‌ఎల్‌విఎం3గా రూపొందిస్తున్నారు. దీనిద్వారానే గగన్‌యాన్ మొదటి మానవ రహిత ప్రయోగం జరగనుంది.

ఆ తర్వాత అసలుసిసలైన మానవ సహిత రాకెట్‌ను ఈ సిరీస్‌లోనే ప్రయోగించే అవకాశం ఉంది. ఇందుకు సంబంధించి వ్యోమగాములను ఎంపిక చేసిన ఇస్రో..ఇప్పటికే వారికి శిక్షణ ఇస్తోంది. ఇంకోవైపు చంద్రుడిపై మరిన్ని పరిశోధనల కోసం శాస్త్రవేత్తలు సరికొత్త ఉపగ్రహాలను రూపొందిస్తున్నారు. అంతరిక్షంలో స్పేస్ స్టేషన్ నిర్మాణం సాధ్యమే అంటూ ఇటీవల ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పలుమార్లు ప్రకటించారు.

ఇన్ని కార్యక్రమాలతో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శ్రీహరికోటతో పాటు ప్రధాన కార్యాలయం బెంగళూరు, ఇతర ఇస్రో కేంద్రాల్లో క్షణం తీరికలేని పనులు చేసుకుపోతోంది.

## కథువాలో ఘోర అగ్నిప్రమాదం

### మంటల్లో ఆరుగురు సజీవ దహనం

**శ్రీనగర్, డిసెంబరు 18:** జమ్ముకాశ్మీర్‌లో ఘోర ప్రమాదంజరిగింది. ఇంట్లో నిద్రిస్తున్న ఆరుగురు ఈ మంటల్లోనే చిక్కుకుని సజీవ దహనం అయ్యారు. మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వారి పరిస్థితికూడా విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే వివరాలప్రకారం కథువాలోని ఒక ఇంట్లో బుధవారం తెల్లవారు ఝూమున మంటలు చెలరేగాయి. అయితే మంటల్లో చిక్కుకుని ఇంట్లో నిద్రిస్తున్న ఆరుగరు సజీవదహనం అయ్యారు. ఈ ప్రమాదం కారణంగా మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. వారిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. వారిపరిస్థితి మరింత విషమంగా ఉంది. అయితే మంటలు చెలరేగాయన్న సమాచారంతో హుటాహుటిన ఆప్రాంతానికి అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు చేరుకున్నారు. బాధితులను ఆసుపత్రులకు తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టంకోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లో పోలీసులు విచారణచేస్తున్నారు. పోస్టుమార్టం తర్వాత మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని పోలీసులు వెల్లడించారు. అగ్నిప్రమాదానికి షార్ట్ సర్క్యూటే కారణమై ఉంటుందని పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది.



# కిడ్నీ వ్యాధిగ్రస్తురాలికి సీఎం సహాయ నిధి చెక్కు అందించిన గంటా

విశాఖపట్నం, డిసెంబర్, 18, ప్రభాతవార్త

కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న మహిళకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 3.23 లక్షల చెక్కును భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు బుధవారం అందజేశారు. భీమిలి ప్రాంతానికి చెందిన దల్లి పాపునాయుడు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నారు. ఆతని భార్య దల్లి లక్ష్మి (55) కిడ్నీ వ్యాధి బారిన పడ్డారు. వైద్యానికి పెద్ద ఎత్తున డబ్బులు ఖర్చవుతుండడంతో పాపు నాయుడు ఎమ్మెల్యే గంటా కార్యాలయం ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వం నుంచి విడుదలైన రూ.3.23 లక్షల చెక్కును బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే అందించారు. తన ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకుని సహాయం అందించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావులకు పాపునాయుడు కృతజ్ఞతలు తెలియజేశారు.

# జయహో.. విశాఖ !

(మొదటి పేజీ నుంచి)

చెప్పుకోదగ్గ అంశం. ఈ రంగంలో ఎన్టీఆర్ జిల్లా 45,419 కోట్లతో రెండో స్థానంలో, గుంటూరు 31,591 కోట్లతో మూడో స్థానంలో కొనసాగుతున్నాయి. తరువాత స్థానాల్లో తిరుపతి, కృష్ణా, నెల్లూరు, అనంతపురం జిల్లాలు ఉన్నాయి. ఈ రంగంలో కూడా అల్లూరి సీతారామరాజు జిల్లా చివరి స్థానంలోనే ఉంది.

## అరకులోయలో పర్యటించిన ఒడిషా డిప్యూటీ సీఎం ప్రవతి పరిదా

### అరకు కాఫీ పై సమగ్ర పరిశీలన - సందర్శిత ప్రాంతాల సందర్శన

అరకులోయ,డిసెంబర్, 18, ప్రభాతవార్త

ఒడిషా రాష్ట్ర డిప్యూటీ సీఎం ప్రవతి పరిదా బుధవారం అరకులోయలో పర్యటించారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో ప్రత్యేక హెలికాప్టర్ లో అరకు చేరుకున్న ఒడిషా రాష్ట్ర డిప్యూటీ సీఎం ప్రవతి పరిదా కు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అంతర్జాతీయంగా ఖ్యాతి గాంచిన అరకు కాఫీ ని పరిశీలించి ఇక్కడి తరహాలో వాతావరణం ఉన్న ఒడిషా రాష్ట్రం కొరాపుట్ లో కాఫీని ప్రారంభించాలన్న ఉద్దేశంతో అరకులోయ లో పర్యటించిన ఒడిషా ఉప ముఖ్యమంత్రి ప్రవతి పరిదా ముందుగా మండలంలోని సుంకరమెట్ట కాఫీ ప్లాంటేషన్ ను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. కాఫీ ప్లాంటేషన్ లో అటవీ శాఖ నూతనంగా ఏర్పాటు చేసిన ఉడెన్ బ్రిడ్జిపై డిప్యూటీ సీఎం కొంత దూరం వరకు నడిచి కాఫీ తోటలు అందాలను ఆస్వాదించారు. అనంతరం ప్రముఖ సందర్శిత ప్రాంతమైన కాఫీ మ్యూజియం, గిరిజన మ్యూజియం లను తిలకించి ఆనందం వ్యక్తం చేశారు. అక్కడ నుండి పెదలబుడు పంచాయతీ పరిధిలో ఉన్న గిరి గ్రామదర్శిని చేరుకుని అక్కడ కొంతసేపు గడిపారు. కాగా గిరి గ్రామదర్శిని లో గిరిజన సాంప్రదాయ వస్త్రాలంకరణతో డిప్యూటీ సీఎం ను అలంకరింప జేశారు. అనంతరం అరకులోయ కు చేరుకున్న ఒడిషా డిప్యూటీ సీఎం ప్రత్యేక హెలికాప్టర్ లో ఒడిషా రాష్ట్రం కు పయనమయ్యారు. అంతకు ముందు విలేకరులతో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన అరకు కాఫీ పై సమగ్ర పరిశీలనకు ఇక్కడకు రావడం జరిగిందని, అరకు తరహా లో ఒడిషా రాష్ట్రం కొరాపుట్ లో కూడా కాఫీని ప్రారంభించే ఆలోచనలో ఒడిషా ప్రభుత్వం ఉందని ఆమె చెప్పారు. అరకు వాతావరణం ఎంతో ఆసక్తికరంగా ఉందని, మధ్యాహ్నం 12 గంటలకు కూడా మంచు వీడక పోవటం తమను ఒకింత ఆశ్చర్యం కలిగించిందని ఆమె పేర్కొన్నారు. తన రాష్ట్రంలోని కొరాపుట్ జిల్లా అంతా ఇదే వాతావరణం కనిపిస్తోందని అయితే అరకు మరింత అందంగా ఉందని, ఇక్కడి అందాలు అద్భుతం అని డిప్యూటీ సీఎం కితాబు నిచ్చారు. ఇదిలా ఉండగా డిప్యూటీ సీఎం అరకు పర్యటనకు సంబంధించి స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ హిమగిరి నేతృత్వంలో అరకులోయ ఎస్ ఐ ఇన్స్పెక్టర్ గోపాలరావు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఒడిషా రాష్ట్రం అధికారులు, ఆంధ్ర అధికారులు పాల్గొన్నారు.

## రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి

(మొదటి పేజీ నుంచి)

దేవరపల్లి, మాడుగుల, చోడవరం, రావికమతం మండలాల్లో ధాన్యం కొనుగోలు ప్రారంభమైందని తెలిపారు. మరికొన్ని మండలాల్లో కొంకోల, రాంబిల్లి, ఎలమంచిలి ఇప్పుడిప్పుడు కోతలు మొదలుపెట్టారని, జిల్లాలో ఇప్పటివరకు 406.16 మెట్రిక్ టన్నుల ధాన్యం 124 మంది రైతుల దగ్గర కొనుగోలు చేయడం జరిగిందని, 117 మంది రైతుల ఖాతాలో 87లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. 48 గంటల్లో ధాన్యం మరియు గోనె సంచులు, హమాలీలు (పెట్టకున్న రైతులకు) డబ్బులు ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని, కాబట్టి రైతులు దళారులను నమ్మి తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముకోకూడదని విజ్ఞప్తి చేసారు. ప్రభుత్వానికి ధాన్యం అమ్మదలచిన రైతులు మీ దగ్గరలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంప్రదించవలెనని జాయింటు కలెక్టరు తెలిపారు.

## వైభవ్ జ్యువెలర్స్ 17వ షోరూమ్

## ఇప్పుడు మన అమలాపురంలో గొప్ప ప్రారంభం

(మొదటి పేజీ నుంచి)

ప్రారంభించారు. వైభవ్ సంస్థల సి.ఎమ్.డి భారత మల్లికా రత్న కుమారి గ్రంధి, హోల్టైమ్ డైరెక్టర్, సాయి కీర్తన గ్రంధి, సి.ఓ. గొంట్ల రాబాల్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సింధూరి వెంకటేష్, అమరేంద్ర గ్రంధి ఎం.డి. వైభవ్ జ్యువెలర్స్, ఏలూరు, బోనం కనకయ్య, అల్లాడి శరత్ బాబు. ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశిష్ట అతిథులు మాట్లాడుతూ వైభవ్ జ్యువెలర్స్ తమ విస్తృతమైన శ్రేణి మరియు అద్భుతమైన పనితనంలో బంగారు ఆభరణాలను ఇప్పుడు అమలాపురంలో మరియు చుట్టు ప్రక్కల ఉన్న వినియోగదారులకు అందించడం శుభపరిణామమని, అభినందనీయమని ప్రశంసించారు. ఈ సందర్భంగా వైభవ్ సంస్థ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్, జె. రఘునాథ్ మాట్లాడుతూ వినియోగదారులకు అద్భుత క్రేజీషాపింగ్ అనుభవంతో పాటు విస్తృత శ్రేణిలో 916 హాల్మార్క్ బంగారు ఆభరణాలు, సర్టిఫైడ్ డైమండ్స్, 925 స్వచ్ఛత కలిగిన 100 శాతం తిరిగి కొనుగోలు హామీ గల స్టెర్లింగ్ సిల్వర్ వస్తువులు, సాధారణ వెండి వస్తువులు మరియు జ్యువెలరీ అందించాలనే ఉద్దేశ్యంతో నేడు తమ వైభవ్ జ్యువెలర్ 17వ షోరూమ్ను అమలాపురములో ప్రారంభించుచున్నామని తెలియజేశారు. ప్రారంభోత్సవ కానుకగా సాధారణ బంగారు ఆభరణములపై తరుగు (విఎ) 6.9 శాతం నుండి సాధారణ వెండి వస్తువులు & పట్టీలపై తయారీ ఛార్జీలు లేకుండా తమ అమలాపురము షోరూమ్లో అందిస్తున్నామని, వినియోగదారులు తమ సేవలను వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన "మన అమలాపురం గురించి తెలుసుకుందాం కాంటెస్ట్" ద్వారా గెలుపొందిన 10 మంది విజేతలు (ఒక్కొక్కరికి 1 గ్రాము 22 క్యారెట్ బంగారు కాయిన్)లను అందజేస్తారు.

# కొన్ని విమానాలు ఆలస్యం...

## వెనుదిరిగిన మరికొన్ని విమానాలు




విశాఖపట్నం, డిసెంబర్, 18, ప్రభాతవార్త

విశాఖపట్నంలో విమాన రాకపోకలకు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గత కొన్ని రోజులుగా విశాఖ విమానాశ్రయం వద్ద వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడం, నేవీ నేవీ చేపట్టిన వివిధ మరమ్మతులు, ఇన్స్ట్రుమెంటల్ ల్యాండింగ్ సిస్టం అందుబాటులో లేకపోవడం వలన ఈ పరిస్థితి ఎదురవుతున్నాయి. దీనివలన ప్రయాణికులు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఎయిర్పోర్ట్ డైరెక్టర్ రాజారెడ్డి అందించిన వివరాలు ప్రకారం బుధవారం హైదరాబాద్-విశాఖపట్నం - హైదరాబాద్ విమానం గంట పది నిమిషాలు ఆలస్యమైంది బెంగుళూరు-విశాఖపట్నం-బెంగళూరు విమానం గంట ఆలస్యంగా నడిచింది. చెన్నై- విశాఖపట్నం -చెన్నై విమానం 45 నిమిషాలు ఆలస్యమైంది. ఇది ఇలా ఉండగా విజయవాడ నుంచి విశాఖపట్నం వచ్చిన విమానం వాతావరణం అనుకూలించకపోవడంతో విజయవాడకు వెనుదిరిగింది. ఢిల్లీ నుంచి విశాఖపట్నం వచ్చిన విమానాన్ని హైదరాబాద్లోని శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు దారి మళ్ళించారు. హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వచ్చిన మరొక విమానం వాతావరణం అనుకూలించకపోవడంతో తిరిగి హైదరాబాద్ వెళ్ళిపోయింది.

# జోస్ అలూక్కాస్ లో మెగా బంఫర్ ప్రైజ్ విజేతకు కారు అందజేత

## 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న జోస్ అలూక్కాస్

విశాఖపట్నం, డిసెంబర్, 18, ప్రభాతవార్త




విశాఖపట్నం లో అతిపెద్ద బంగారు వజ్రాభరణాల షోరూమ్ వినియోగదారులకు ఆకర్షణీయమైన బంగారు వజ్రాభరణాలను ఎప్పటికప్పుడు అందించడంలో ఎన్నో ఆఫర్ లను వినియోగదారులకు ఇవ్వడంలో ముందుంటుందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పాల్ అలూక్కా పేర్కొన్నారు. ఈనేపధ్యంలో ఆయన మాట్లాడుతూ ఆస్ట్రారా కారుని ప్రకటించామని, అలాగే వ్యాపారంలో కొంత లాభాన్ని కొంత తిరిగి సమాజ సేవకు అందించడంలో జోస్ అలూక్కాస్ ప్రత్యేకత సంతరించుకుందని అన్నారు. బుధవారం సంపత్వినాయగర్ ఆలయం ఎదురుగా వున్న జోస్ అలూక్కాస్ ప్రాంగణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం బంపర్ డ్రా విజేతగా నిలిచిన బేగం కి ఎం జి కారుని బహుకరించారు. అనంతరం సేవా దృక్పధంతో విశాఖ కార్పొరేషన్ పరిదిలోగల 7 ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు కావలసిన విజ్ఞానిక పరికరాల్కైన కంప్యూటర్లు , బీరువాలు డెస్కులు పంపిణీ చేశారు. పాల్ అలూక్కా చేతుల మీదుగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందించారు. ఈసందర్భంగా ఆయన వ్యాపారం, సమాజికసేవ రెండు తమ ప్రాధాన్యతలు అని అభివర్ణించారు. ఈకార్యక్రమలో బ్రాంచ్ మేనేజర్ డార్ని ఏరియా మేనేజర్ హెన్సన్ వినియోగదారులు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# యూనియన్ బ్యాంక్ లో ఆధార్ నమోదు కేంద్రం ప్రారంభం

## బ్యాంకు మేనేజర్ బి నాగరాజు

అగనంపూడి, డిసెంబర్, 18, ప్రభాతవార్త



అగనంపూడి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలో ఆధార్ నమోదు కేంద్రం బ్యాంక్ మేనేజర్ బి నాగరాజు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 79, 85, వార్డు అనుసంధానంగా ఉన్న పుర ప్రజలకు సౌలభ్యంగా ఆధార నమోదు కేంద్రమును ప్రారంభించామని ఎవరైనా ఆధారం నూతన కార్డు తీసుకోవాలన్న ఏమైన పేర్లు అడ్రస్లో మార్చు కోవాలని అన్న ప్రభుత్వం నిర్ణయించిన రేట్లు ప్రకారం నేరుగా బ్యాంకులో చలానా తీసికొని ఆధార్ను తీసుకోవాల్సిందిగా కోరారు. ఈసందర్భంగా ఏడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ అగనంపూడి ప్రాంతంలో సుమారు 35వేల జనాభా ఉన్నప్పటికి స్థానికంగా ఆదార్ నమోదు కేంద్రం లేకపోవడంతో సిటీకి వడ్లపూడి గాజువాక వెళ్ళవలసి వస్తుందని కావున ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు చేయాలని జీవీఎంసీ అధికారులును అడగడం జరిగిందన్నారు. ఈ విషయంలో మేనేజర్ చొరవతో ఉన్నతాదికారులను ఒప్పించి ఆధార్ఏజెన్సీకి పర్మిసన్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ఆధార్ కేంద్రం బ్యాంకు పనివేళ్లలోనే ఉంటుందని కావున పుర ప్రజలు బయోమెట్రిక్ నూతన కార్డులకి ఆధార్ కార్డులో అడ్రస్సు మార్పుకి వారి పేర్లు తుప్పులను సరిదిద్దుకోవడానికి ఆధార్ నమోదు కేంద్రం నీ స్థానిక పుర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఆధార్ నమోదు కేంద్రం సూపర్వైజర్ మువ్వల శ్రీనుబాబు పాల్గొన్నారు.

# పోలీసు కమిషనర్ ను కలిసిన వీఎంఆర్డిఏ చైర్మన్ ప్రణవ్గోపాల్

విశాఖపట్నం, డిసెంబర్, 18, ప్రభాతవార్త



విశాఖ పోలీసు కమిషనర్ శంఖబ్రత బగ్చి ని బుధవారం వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్గోపాల్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఆయన ఛాంబర్ కి వెళ్లి సీపీ శంఖబ్రత బగ్చి ని భేటీ ఆయ్యారు. వీఎంఆర్డీఏ కి చెందిన పార్కులు, పర్యాటక ప్రాంతాలను సందర్శనీయ ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని , నిఘా ను మరింత పెంచాలని కోరారు.

# నౌకాదళ అమ్ములపొదిలో మరో శక్తివంతమైన నౌక

(మొదటి పేజీ నుంచి)



పనిచేయబోతోంది. భారత నౌకాదళం ఇటువంటి నాలుగు నౌకల నిర్మాణానికి అనుమతులు ఇచ్చింది. ఇందులో ఇప్పటికే ఒక నౌక జల ప్రవేశం చేసి కార్యకలాపాలను కొనసాగిస్తుంది. ఇప్పుడు మరిన్ని అత్యాధునిక హంగులతో నిర్మించిన ఈ నౌక సేవలందించేందుకు సిద్ధంగా ఉంది ఈ నౌకను రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్ బుధవారం డాక్యార్డ్ లో లాంఛనంగా ప్రారంభించారు. తూర్పు నౌకాదళ ప్రధాన అధికారి వైస్ అడ్మిరల్ పె%శీ%దార్కర్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. హైడ్రో గ్రాఫిక్ సర్వే కోసం ఐఎన్ఎస్ సంధాయక్ ఇప్పటికే భారత నౌకదళంలో సేవలందిస్తుండగా, దానికి అదనంగా ఇప్పుడు " ఐఎన్ ఎస్ నిర్దేశక్ నౌక" తూర్పు నౌక దళం చేరి .. హిందూ మహాసముద్రప్రాంతంలో అత్యంత కీలకమైన హైడ్రో గ్రాఫిక్ మేపింగ్ కోసం ఇది ఉపయోగపడనుంది. ముప్పై ఏళ్ళ నుంచి సేవల అనంతరం పాత ఐఎన్ఎస్ నిర్దేశక్ 2014లో నౌకాదళం నుంచి వీడ్కోలు తీసుకుంది. దీని స్థానంలో కొత్త నౌక నిర్మాణం 2020 డిశెంబర్ 1 ప్రారంభించారు. కోల్ కత్తాలోని గార్డెన్ రీచ్ షిప్ బిల్డర్స్ సంస్థ ఈ నిర్మాణం చేపట్టింది. మే 2022లో ఈ నౌక బేసిన్ ట్రయిల్స్ నిర్వహించారు. విశాఖలోని ఐఎన్ఎస్ సర్కార్స్ లో నిర్దేశక్ కార్యకలాపాలను సమన్వయం చేసేందుకు ప్రత్యేకంగా సెల్ ను 2024 ఫిబ్రవరిలో ఏర్పాటు చేశారు. మే 2024లో 9నుంచి 13 వరకు కాంట్రాక్టర్ సీ ట్రయిల్స్ చేపట్టారు. జూలై 2024 లో 15 నుంచి 17 వరకు ఫైనల్ మెషినరీ ట్రయిల్స్ పూర్తయ్యాయి. కొల్ కత్తా నిర్మాణ కేంద్రం నుంచి విశాఖకు ఈ ఏడాది ఆక్టోబర్ 28న బయలు దేరి 30న చేరుకుంది. అక్టోబర్ లోనే ఈ నౌకను నిర్మాణ సంస్థ నేవీకి అప్పగించింది. ఈ సందర్భంగా కేంద్రమంత్రి సంజయ్ సేథ్ మాట్లాడుతూ ఈ నౌకను కోల్కతాలోని గార్డెన్ రీచ్ షిప్ బిల్డర్స్ అండ్ ఇంజనీర్స్ లో 80% స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించామని తెలియజేశారు సముద్ర ప్రయాణ సమయంలో స్పష్టమైన హైడ్రోగ్రాఫిక్ సర్వేకు ఈ నౌకను వినియోగించడం ఉన్నామని చెప్పారు. ఈ నౌక భారత నౌకాదడానికి అత్యంత ప్రత్యేకమైనదని ఆయన కొనియాడారు. మిత్ర దేశాలకు సైతం ఈ నౌక సేవలను అందించనున్నామని ఆయన తెలిపారు.అత్యాధునిక సాంకేతిక నైపుణ్యం కలిగిన ఈ నౌకలో మల్టీ బీ%శీ% ఎకో సౌండ్, సైడ్ స్కానర్ సోనార్, అటానమస్ అండర్ వాటర్ వెహికల్ వంటి అధునాతన సాంకేతికత అందుబాటులో ఉంటుందని మంత్రి వివరించారు. అంతకుముందు తూర్పు నౌకాదళానికి చేరుకున్న మంత్రి సేథ్ సైనిక వందనాన్ని స్వీకరించారు. ఈ నౌక 110 మీటర్ల పొడవు.16 మీటర్ల వెడల్పు ఉంది. లోతు 3.9 మీటర్లు, బరువు 3813 టన్నులు కాగా, ఇందులో 230 మంది సిబ్బంది పని చేస్తారు. ఈనౌకకు కమాండింగ్ అధికారిగా కెప్టెన్ అజయ్ చౌహాన్ బాధ్యతలను నిర్వర్తిస్తారు. రెండు ఇంజన్లు ఉన్న ఈ నౌక గరిష్ట వేగం 18 నాటికల్ మైళ్లు.

# రెల్లి కులాలకు 5శాతం రిజర్వేషన్ కల్పించాలని వన్ మాన్ కమిషన్ కు వినతి

జగదాంబ, డిసెంబర్, 18, ప్రభాతవార్త



జాతీయ రెల్లి గ్రూప్ కులాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యర్రంశెట్టి శ్రీనివాసరావు.. ప్రభుత్వ%శీ% ఏర్పాటు చేసిన వన్ మాన్ కమిషన్ కి 5 పర్సెంట్ రిజర్వేషన్ కల్పించాలని వినతి పత్రం సమర్పించారు.ఎస్సీ వర్గీకరణ నిమిత్తం గ్రేటర్ విశాఖపట్నం కలెక్టర్ ఆఫీస్ కి విచ్చేసినటువంటి వన్ మాన్ కమిషనర్ గారికి రెల్లి నాయకులు వినతి పత్రం సమర్పించినారు . గతంలో జరిగిన వర్గీకరణ వలన రెల్లిలకు వన్ పర్సెంట్ కేటాయించడం వలన అన్యాయం జరిగిందని. అది కూడా రెల్లి మహిళలకు అవడం వలన మహిళల్లోని అక్షరాస్యులు తక్కువగా ఉండటం వలన గత వర్గీకరణ తగు న్యాయంగా లేదని. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో రెల్లి జనాభా ఎక్కువగా ఉండటం వలన 5% కల్పించి .విద్య. ఉద్యోగ. రాజకీయ. ఆర్థిక రంగాల్లో. న్యాయం జరిగేటట్లు చూడాలన్నారు . స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి రెల్లిలకు జరిగిన అన్యాయం వెనుకబాటుతనాన్ని గుర్తించి తగిన న్యాయం చేయాలని. షెడ్యూల్ క్యాస్ట్ అంటే మాల మాదిగలే. కాకుండా రెల్లిలు ఉన్నారని విజ్ఞప్తిచేశారు. వారికి తగి న్యాయం చేయాలని విజ్ఞప్తిచేశారు . ఈ కార్యక్రమంలో ఇంటి గురుమూర్తి. కళ్యాణ్ ముని. అనురాధ. కస్తూరి వెంకట్రావు. బంగారు ఈశ్వరరావు. చెన్న పాల్. వడ్డాది ప్రకాష్ . చెన్న ఉమా మహేష్. రాజన రామారావు. చొక్కాకుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# రేపు పెందుర్తి సబ్స్టేషన్ పరిధికి విద్యుత్ అంతరాయం

మధురవాడ, డిసెంబర్, 18, ప్రభాతవార్త

ఈనెల 20వ తారీఖు శుక్రవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు 33/11కెవి పెందుర్తి సబ్స్టేషన్ పరిధికి సంబందించిన 11కెవి రాంపురం ఫీడర్ నిర్వహణ చెట్ల కొమ్మల నరికివేత పనిని చేపట్టాలని ప్రతిపాదించబడిరది ప్రాంతాల్కైన మెస్ లేవుట్ పార్వతినగర్ , శ్రమశక్తి నగర్, 1, 2, 3, ఎఫ్సిఐ గోడౌన్ చలామాజి అపార్ట్మెంట్స్ గంటసాల కళామందిర్ గాయిత్రీమాత టెంపుల్ ఏరియాలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదు అని ఆపరేషన్ జోన్ 3 విశాఖ ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ పోలాకి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.

# సాగు హక్కులు కల్పించి ఆదుకోవాలి

## రెవెన్యూ సదస్సులో అధికారులకు బోని రైతులు వినతి

ఆనందపురం, డిసెంబర్, 18, ప్రభాతవార్త



తరతరాలుగా భూములు తమ సాగులో ఉన్నా ఎటువంటి హక్కులు లేకుండా ఉన్నామని దీని వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని బోని రైతులు అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళారు. తహసీల్దార్ శ్యాంప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం బోనిలో రెవెన్యూ సదస్సు నిర్వహించగా భీమిలి ఆర్డిఓ మయూర్ అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోని మాజీ సర్పంచ్ సురాల సత్య వరప్రసాద్ మాట్లాడుతూ బోని గ్రామంలో సుమారు 613 ఎకరాల మాన్సాస్ భూమి ఉందని వాటికి గ్రామస్తులు శిస్తులు చెల్లించుకుంటూ తాత ముత్తాతల నుంచి అనుభవిస్తున్నారని వివరించారు. కానీ ఇంతవరకు వాటిపై ఎటువంటి హక్కులు లేకపోవడంతో బ్యాంకు రుణాలు గాని, ప్రభుత్వ అందించే ప్రయోజనాలు గానీ పొందడానికి అవకాశం లేకుండా పోతుందని వివరించారు. ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని హక్కులు కల్పించి ఆదుకోవాలని కోరుతూ గ్రామస్తులు తరఫున వినతి పత్రం సమర్పించారు. తహసిల్దార్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలో గల 111 ఎకరాల వ్యక్తిగత యినాం, 15 ఎకరాల సర్వీస్ యినాం భూములకు సంబంధించి సాగుదారులను గుర్తించామని వారికి హక్కులు కల్పించడానికి ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు మాన్సాస్ డిప్యూటీ కమిషనర్, ఈవో కేఎన్ డి ప్రసాద్ మాట్లాడుతూ మాన్సాస్ పేరుమీద ఉన్న భూములకు మాన్సాస్ ట్రస్ట్ కే అధికారం ఉందన్నారు. వాటి ఆదాయంతో విద్యాసంస్థలను నడుపు తున్నామన్నారు. రైతులు శిస్తులు చెల్లించి కేవలం సాగు చేసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ మేరకు ట్రస్ట్ పేరున ఆ భూములను ఆన్ లైన్ చేయించాలని అధికారులను కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఆర్డీవో మయూర్ అశోక్ మాట్లాడుతూ రైతులు రెవెన్యూ సదస్సు దృష్టికి తీసుకొని వచ్చిన భూ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బోని సూర్యనారాయణ, బోని అప్పలనాయుడు అధికారులు పాల్గొన్నారు.

# రైల్వే కార్మికులకు అండగా ఉంటా

## వాల్తేర్ డివిజన్ జనరల్ సెక్రెటరీ ఆర్ సి సాహు

మాధవదార, డిసెంబర్, 18, ప్రభాతవార్త



రైల్వే కార్మికులకు అండగా ఉంటానని వాల్తేర్ డివిజన్ జనరల్ సెక్రెటరీ - ఆర్ సి సాహు అన్నారు.దేశవ్యాప్తంగా రైల్వే లో జరిగిన సీక్రెట్ బ్యాలెట్ ఎన్నికలలో ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్ లో ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక కాంగ్రెస్ మొదటి స్థానం లో విజయం సాదించినందున బుధవారం వాల్తేరు డివిజన్ లో జనరల్ సెక్రటరీ RC సాహు గారు, జోనల్ ప్రెసిడెంటు సంపత్ , %ణజ% మౌళి ఆధ్వర్యం లో వాల్తేరు డివిజన్ శ్రామికులు రైల్వే స్టేషన్ నుండి DRM ఆఫీస్ వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అని డివిజన్ నుంచి కార్మికులు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయోత్సవాలు నిర్వహించారు. మర్రిపాలెం లో నాయకులకు పెద్ద ఎత్తున అభినందనలు తెలిపారు.

# పద్మనాభం మండలంలో 90 శాతం టీడీపీ సభ్యత్వాలు నమోదు పూర్తి .

పద్మనాభం, డిసెంబర్, 18, ప్రభాతవార్త



పద్మనాభం మండలంలో పలు గ్రామాలలో టీడీపీ అధిష్టానం పిలుపు మేరకు మండల నాయకులు, కార్యకర్తలు టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంను సుమారు 90 శాతం పూర్తి చేసినట్లు మండల టీడీపీ అధ్యక్షుడు కోరాడ రమణ చెప్పారు. మండల జిల్లా పరిషత్ రహదారి బంగ్లాలలో ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో 22 పంచాయతీలలో తొంబై శాతం సభ్యత్వాలు నమోదు చేయడం అభినందనీయమని ఆయన అన్నారు.అయితే మండలంలో ఉన్న 41,977 ఓట్లుకుగాను 13,992 ఓటర్లను లక్ష్యం కాగా నేటివరకు 10,062 మందికి సభ్యత్వాలు నమోదు చేసినట్లు ఆయన అన్నారు. మిగిలినవి నెలరోజులలో పూర్తి చేయాలని ఆయన నాయకులను కోరారు.పార్టీ సభ్యత్వం పొందిన వారికి పార్టీ అధిష్టానం భీమాసౌకర్యం కల్పించడంతో ప్రజలు స్వయంగా టీడీపీ సభ్యత్వాలను పొందుతున్నారని ఆయన అన్నారు.

# 21న విశాఖలో నూర్ భాషాల గర్జన

## హాజరుకానున్న ప్రజాప్రతినిధులు



విశాఖపట్నం, డిసెంబర్, 18, ప్రభాతవార్త

ఏళ్ల తరబడి గుర్తింపు కోసం పోరాటం చేస్తున్న నూర్ బాషా దూదేకుల ముస్లిం సంఘాలు ఇప్పుడు జన గర్జనకు పిలుపునిచ్చాయి. ఈ నెల 21న శనివారం పెందుర్తి పోర్టు కల్యాణ మండపంలో చలో పెందుర్తి.. జై దూదేకుల ముస్లిం ఇండియన్, ముస్లిం మైనారిటీ, ఏపీ నూర్ భాషా ముస్లిం సంఘం ప్రతినిధుల ప్లీనరీ సమావేశం నిర్వహి0చనున్నారు. ఈ మేరకు ఆయా సంఘాల ప్రతినిధులు బుధవారం విశాఖలోని పబ్లిక్ లైబ్రరీలో మీడియాతో మాట్లాడారు. చట్టసభల్లో తమకూ ప్రాతినిధ్యం కల్పించాలని, దామాషా లెక్కల ప్రకారం తమకు దక్కాల్సిన సంక్షేమ పథకాలు అందేలా చూడాలని నేతలు డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి షేక్ రెహమాన్ (గాజువాక), ఉమ్మడి విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి, తాడి దేముడు, ఏలూరు జిల్లా అధ్యక్షుడు ఇబ్రహీం, ఆహ్వాన కమిటీ చైర్మన్ షేక్ ఖాన్, ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షుడు షేక్ బాజ్జీ (నూతన అధ్యక్షుడు), రాజమండ్రికి చెందిన నేత షేక్ సుభాన్, ఉత్తరాంధ్రా వర్కింగ్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.

# మీషోలో వృద్ధి చెందిన వావ్ స్కిన్ సైన్స్

ఆరిలోవ, డిసెంబర్, 18, ప్రభాతవార్త

వ్యక్తిగత సంరక్షణ, వెల్నెస్లో అగ్రగామిగా ఉన్న వావ్ స్కిన్ సైన్స్, మీషోతో తన వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా భారతదేశపు టైర్ 2ప్లస్ మార్కెట్లలో తన ఉనికిని విస్తరిస్తోందని మీడియా ప్రతినిధి తెలిపారు. ఈ అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో దాని విశ్వసనీయ సహజ ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్ను హైలైట్ చేస్తుందన్నారు. తదుపరి 12 నెలల్లో, వావ్ స్కిన్ సైన్స్ మీషోపై వార్షిక రికరింగ్ రెవెన్యూ లో 5 ఎక్స్ వృద్ధిని లక్ష్యంగా చేసుకుందని ఈ భాగస్వామ్యం ద్వారా కాస్మెటిక్స్ షాంపులు, హెయిర్ ఆయిల్లు, అలోవెరా జెల్, హెల్త్ డ్రింక్స్ వంటి వర్గాలలో బలమైన డిమాండ్ కారణంగా వావ్ స్కిన్ సైన్స్ టైర్ 2ప్లస్ మార్కెట్ల నుండి ఆర్డర్లలో 10 ఎక్స్ వృద్ధిని సాధించిందన్నారు. వావ్ స్కిన్ సైన్స్ సహ-వ్యవస్థాపకుడు మనీష్ చౌదరి మాట్లాడుతూ, "మీషోతో మా భాగస్వామ్యం రూపాంతరం చెందిందని కొత్త వృద్ధి అవకాశాలను అన్లాక్ చేయడానికి, టైర్ 2ప్లస్ ప్రాంతాలలో బలమైన బ్రాండ్ విధేయతను పెంపొందించడానికి మాకు వీలు కల్పిస్తుందన్నారు.

# పుట్టుకతో వచ్చే నేత్ర వ్యాధులపై బాలల హక్కుల కమిషన్ సమీక్ష

జగదాంబ, డిసెంబర్, 18, ప్రభాతవార్త



పిల్లల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపే పుట్టుకతో వచ్చే వివిధ నేత్ర వ్యాధులు వాటి నియంత్రణకు చేపడుతున్న చర్యలపై బుధవారం నగరంలోని డాక్టర్ రెడ్నం సూర్యప్రసాదరావు ప్రభుత్వ రీజినల్ ఐ ఆసుపత్రి వైద్యులతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సారధ్యాన సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు గొండు సీతారాం పాల్గొన్నారు,ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి.మీనాక్షి,వైద్యులు వాణిశ్రీ,జి.ప్రేమలత,పి.ఎం.ఒ. ఉమాశ్రీనివాస్ లు హాజరవగా పుట్టుకతో వచ్చే శుక్లాల వ్యాధులతో గత రెండేళ్ల నుండి ఆసుపత్రికి వైద్యానికొచ్చే పిల్లల సంఖ్య ఎంత,ఈ రోగ నిర్ధారణకు కావాల్సిన ప్రత్యేక ల్యాబ్ లు అందుబాటులో ఉన్నాయా,గత మూడేళ్ళ నుండి ఎంత మంది పిల్లలకు శస్త్ర చికిత్సలు చేశారు,అనంతరం పిల్లల రెగ్యులర్ ఫాలోఅప్ లపై వివరాలను అడిగారు,రికార్డులను సీతారాం పరిశీలించారు, పిల్లలకు ప్రత్యేక ఓ.పి.కేంద్రం,అవసరమయ్యే శస్త్ర చికిత్సలకు ప్రత్యేక బెడ్లు,వార్డులును ఏర్పాటు చేశారా,అలాగే విస్తృత వ్యాప్తిలో ఉన్న రెటినో బ్లాస్టోమా కంటి క్యాన్సర్ కు ఆసుపత్రిలో శస్త్ర చికిత్సలు అందుబాటులో ఉన్నాయా,దీనిలో భాగంగా కీమో థెరపీ,రేడియో థెరపీ, లేజర్ థెరపీ వంటి వైద్య ప్రక్రియలు అందిస్తున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. అలాగే పిల్లల కన్నీటి వాహిక అవరోధంగాగా భావించే టియర్ డక్ట్ వ్యాధిగ్రస్తులైన ఎంతమంది పిల్లలకు శస్త్ర చికిత్సలు చేశారు,వారి వివరాలపై అడిగి తెలుసుకున్నారు గోండు సీతారాం అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం మాట్లాడుతూ పిల్లలకు ప్రత్యేక ఓ.పి.కేంద్రం ఏర్పాటు,శస్త్ర చికిత్సల తరువాత బాలల హక్కుల పరిరక్షణలో భాగంగా ఐదు ప్రత్యేక బెడ్లు ఏర్పాటుతో పాటు రోగుల రద్దీ అధికంగా ఉండే సమయాల్లో పిల్లల వైద్యం కోసం నేత్ర వైద్యులను అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు,అలాగే సమీక్షలో వివిధ పిల్లల అంశాల్ని జిల్లా కలెక్టర్,రాష్ట్ర మెడికల్ డైరెక్టర్ దృష్టికి వివిధ సిఫారసులు చేయనున్నట్టు సీతారాం తెలిపారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి.మీనాక్షి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం ఆదేశాలతో నెల రోజుల్లోగా ప్రత్యేక ఓ.పి.విభాగం,పిల్లల కోసం ప్రత్యేకంగా 5 బెడ్లుతో వార్డ్ ను ఏర్పాటు చేసి వైద్య నిపుణ్ని,సిబ్బందిని అందుబాటులో ఉంచేలా చర్యలు చేపడతామని అన్నారు ఈ సమీక్ష సమావేశంలో చైల్డ్ డెవలప్మెంట్ ప్రోజెక్ట్ ఆఫీసర్లు రమణ కుమారి,శ్రీలత,జిల్లా బాలల సంరక్షణ అధికారి లక్ష్మీ, ఐ.సి.పి.యు ప్రతినిధులు ఆనంద్,శకుంతల,ఆసుపత్రి వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.



కిడ్నీ వ్యాధిగ్రస్తురాలికి సీఎం సహాయ నిధి చెక్కు అందించిన గంటా

వివరాలు 6లో..



స్టీల్ మంత్రి శ్రీ కుమారస్వామి గారిని నేడు ఢిల్లీలో కలసిన విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు

# జయహో.. విశాఖ..!



## సర్వీస్, పారిశ్రామిక రంగాల్లో విశాఖ నంబర్-1

## వ్యవసాయంలో ఏలూరు టాప్

## 2022-23 ప్రణాళికశాఖ ర్యాంకింగ్స్‌లో వెల్లడి



**విశాఖపట్నం, డిసెంబర్, 18, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధానిగా రూపుదిద్దుకుంటున్న విశాఖ స్థూల విలువలో ఆంధ్రప్రదేశ్లో ఈ నగరం నెంబర్ వన్ స్థానంలో నిలిచి మరోసారి రికార్డు తిరగ రాసింది. ఆర్థికాభివృద్ధిలో కీలకమైన స్థూల విలువ (జివిఏ) లో విశాఖపట్నం అగ్రస్థానంలో అగ్రస్థానంలో నిలిచింది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రణాళిక శాఖ విడుదల చేసిన నివేదికలో వ్యవసాయం, పరిశ్రమలు, సర్వీస్ సెక్టార్లలో పలు జిల్లాలు సాధిరచిన ప్రగతి వివరాలను వెల్లడించింది. మూడు రంగాల్లో తయారుచేసిన నివేదికలో విశాఖ రెండు రంగాల్లో అగ్రస్థానంలో నిలిచింది. మరొక రంగంలో ఏలూరు జిల్లా అగ్రస్థానంలో కొనసాగుతోంది. పరిశ్రమల రంగంలో 59,264 కోట్ల స్థూల విలువతో విశాఖ తొలి స్థానంలో నిలిచింది. ఇది మొత్తం విలువలో 18.82 శాతంగా ఉంది. రెండో స్థానంలో తిరుపతి జిల్లా 24,505 కోట్ల స్థూల విలువతో కొనసాగుతుండగా, అనకాపల్లి జిల్లా 22,092 కోట్లతో మూడో స్థానంలో ఉంది. తరువాత స్థానాల్లో ప్రకాశం, ఎన్టీఆర్, కాకినాడ, గుంటూరు జిల్లాలు ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా చివరి స్థానరలో ఉంది ఇక సర్వీస్ సెక్టార్‌లో కూడా 49,131 కోట్ల స్థూల విలువతో విశాఖే తొలి స్థానంలో నిలవడం గమనార్హం. మొత్తం విలువలో 10.22 శాతం విశాఖ నుంచే సమకూరడం

వివరాలు 6లో..



## అరకలోయ పర్యటించిన ఒడిషా డిప్యూటీ సీఎం ప్రవతి పరిదా

### అరకు కాఫీ పై సమగ్ర పరిశీలన - సందర్శిత ప్రాంతాల సందర్శన



- మిగతా 6 లో..

## నౌకాదళ అమ్ములపొదిలో మరో శక్తివంతమైన నౌక

### ఐఎన్ఎస్ నిర్దేశక్ ను జలప్రవేశం చేయించిన రక్షణ మంత్రి సంజయ్ సేథ్

**విశాఖపట్నం, డిసెంబర్, 18, ప్రభాతవార్త**

భారత నౌకాదళంలో అత్యంత కీలకమైన నౌక దళంలోకి మరో శక్తివంతమైన నౌక అడుగు పెట్టింది. అత్యధిక సాంకేతిక పరిజ్ఞానాన్ని తనలో ఇముడ్చు కొని సముద్రం నిఘా విభాగంలో తనదైన ప్రతిభను కనబరిచేందుకు సిద్ధమైంది ఐ ఎన్ ఎస్ నిర్దేశక్. ' 'నిర్దేశక్' అంటే నాయకత్వ లక్షణాలతో దిశా నిర్దేశం చేయడం. ఇదే లక్ష్యంగా ఈ నౌక

వివరాలు 6లో..





## బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం

### నేడు కూడా పలు ప్రాంతాలలో వర్షాలు కురిసే అవకాశం



**విశాఖపట్నం, డిసెంబర్, 18, ప్రభాతవార్త**

బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతోంది. దీని ప్రభావం వలన గురువారం విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాలలో పలు ప్రాంతాలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని విశాఖ తుఫాను హెచ్చరికల కేంద్రం తెలియజేసింది అలాగే శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు జిల్లా, బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, పొట్టి శ్రీరాములు జిల్లా, నెల్లూరు జిల్లా తిరుపతి లో కూడా ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

## రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి

### ధాన్యం విక్రయంలో యిబ్బందులు పరిష్కారానికి జిల్లా కంట్రోల్ రూమ్ ఏర్పాటు సంయుక్త కలెక్టరు ఎం.జాహ్నవి

**అనకాపల్లి, డిసెంబర్, 18, ప్రభాతవార్త**

తుపాను కారణంగా అనకాపల్లి జిల్లాలో భారీ వర్షాలు కురిస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి తెలిపారు. ముఖ్యంగా జిల్లాలో వరి సాగుచేసిన రైతులు రాబోవు రెండు మూడు రోజుల్లో వరి కోతలు వాయిదా వేసుకోవాల్సిందిగా తెలిపారు. ఇప్పటికే కోసిన పంటను సురక్షిత స్థలంలో ఎత్తయిన ప్రదేశంలో ఉండేలా చూసుకోవాలని, కోసిన పంట పై టార్పాలిన్ కప్పి వర్షపు నీరు చేరకుండా జాగ్రత్తలు తీసుకొని పంట నాణ్యత కాపాడాలన్నారు. కోతలు కోసి కళ్ళాల్లో ఉన్న ధాన్యం రక్షణకు ఇప్పటికీ 600 టార్పాలిన్లను అవసరమైన రైతులకు పంపిణీ చేశామని తెలిపారు. వర్షాలకు దాన్యం తడవకుండా



కప్పేందుకు ఇంకా అవసరమైన టార్పాలిన్ లు కొనుగోలు చేసి అందించబడునన్నారు. పంటల రక్షణకు వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు పాటించాలనన్నారు. వర్షాలు కారణంగా దాన్యం విక్రయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైన నేరుగా జిల్లా కంట్రోల్ రూమ్ నెంటర్లు 8008901584, 9492821030 కి పిర్యాదు చేయవచ్చునని తెలిపారు. ధాన్యం సేకరణకు సంబంధించి జిల్లాలో డిశంబరు 9వ తేదీ నుండి 72 దాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేయడం జరిగిందని, ఇందులో ముందుగా

వివరాలు 6లో..

### ప్రతి శుక్రవారం పట్టణ ప్రణాళిక విభాగంపై

## ఫిర్యాదులు స్వీకరణ

### జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్

**విశాఖపట్నం, డిసెంబర్, 18, ప్రభాతవార్త**

వ ం ఎ ౕ ౬



విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో ప్రతి శుక్రవారం పట్టణ ప్రణాళిక విభాగం కు సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులను, వినతులను స్వీకరిస్తామని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ బుధవారం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జివిఎంసిలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్నప్పటికీ పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి అధికంగా ప్రజల నుండి ఫిర్యాదులు/వినతులు వస్తున్నాయని కమిషనర్ తెలిపారు. పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి ఫిర్యాదులను, వినతులను ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుండి పట్టణ ప్రణాళిక అధికారులు ప్రత్యేకంగా జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో స్వీకరిస్తారని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ తెలియజేశారు.

## ఘనంగా అరబిందో 150వ జయంతి కార్యక్రమాలు



**విశాఖపట్నం, డిసెంబర్, 18, ప్రభాతవార్త**

అరవిందో 150వ జయంతి సందర్భంగా ఈజర్ టు ఫోర్జ్ ఎహెడ్ సభ్యులు న్యూక్లియర్ ఫిజిక్స్ డిపార్ట్‌మెంట్ విద్యార్థులు స్కాలర్‌లతో సంభాషించారు. తరువాత రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఇ ఎన్ ధనమ్‌జయరావు ని కలుసుకున్నారు. , జాతీయత , అధ్యాత్మికత రంగంలో అరబిందో యెుక్క సహకరాం గురించి ఆయనతో చర్చించారు. ప్రొ పి వి లక్ష్మీనారాయణ బిధ్యారాణిదాష్, లిపికారాత్, సంగీత పాత్రో కె సునీత రాజేశ్‌కుమార్ సాహూ పబిత్ర కుమార్ పతి రిజిస్ట్రార్ ను కలిసారు.

## వైభవ్ జ్యూయలర్స్ 17వ షోరూమ్ ఇప్పుడు మన అమలాపురంలో గొప్ప ప్రారంభం



**విశాఖపట్నం(అమలాపురం), డిసెంబర్, 18, ప్రభాతవార్త**

కోస్తా ఆంధ్రా & తెలంగాణలో ప్రముఖ ప్రాధాన్యత కలిగి వినియోగదారుల అధరాభిమానాలతో విశాఖపట్నం, గాజువాక, గోపాలపట్నం, అనకాపల్లి, కాకినాడ, రాజమహేంద్రవరం, తుని, పార్వతీపురం, బొబ్బిలి, శ్రీకాకుళం, విజయనగరం, రాజాం, అనంతపురము, దిల్సుక్నగర్, ఎ.ఎస్.రావ్ నగర్ & మంచిర్యాల, తెలంగాణలలో 16 బ్రాంచీలతో వైభవ్ జ్యూయలర్స్ (మనోజ్ వైభవ్ జెమ్స్ 'ఎన్' జ్యూయలర్స్ లిమిటెడ్) ప్రసిద్ధి పొందింది. ఉత్తమ నాణ్యత, అనువైన ధరలతో విభిన్న డిజైన్లలో బంగారు ఆభరణాలు, వజ్రాభరణములు, రత్నాలు మరియు వెండి ఆభరణములు, పూజా వస్తువులుతో అసంఖ్యాక



ఆభరణాల శ్రేణి కలిగి, అసాధారణ అమ్మకాలతో కస్టమర్ల ఆమోదం పొందిన విషయం విదితమే. బుధవారం కోనసీమ జిల్లా అమలాపురంలోని మెయిన్ రోడ్‌లో వైభవ్ జ్యూయలరీ 17వ షోరూమ్‌ను ప్రారంభించారు. విశిష్ట అతిథిలు అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఈ షోరూమ్‌ను

వివరాలు 6లో..

## రెవెన్యూ మంత్రి దృష్టికి ఉపమాక గ్రామకంఠం సమస్య..!



నక్కపల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులో భాగంగా బుధవారం మండలంలోని పరిస్థి తులను క్షుణ్ణంగా పరిశీలించేందుకు నక్కపల్లి హెూం మంత్రి వంగలపూడి అనితమ్మ ఇంటికి వచ్చిన ఆయనను మాజీ జడ్పిటిసి కొప్పిశెట్టి కొండబాబు, కొప్పిశెట్టి బుజ్జి ఇరువురు కలిసి రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అని తమ్మ సమక్షంలో వినతిపత్రం అందజేశారు. ఉపమాక రెవెన్యూ పరిధిలో పెద్ద ఎత్తున ఉప్మాక గ్రామానికి సంబంధించి గ్రామ కంఠం సమస్య సర్వేనెంబర్ 112 సంబంధించి దేవస్థానం భూమిగా నమోదు కావడం వల్ల 22( ఏ)లో ఉండటం వలన గ్రామం అంతా ఈ సర్వే నెంబర్లో ఉండటం వల్ల ఎవరికి రిజిస్ట్రేషన్ కాకపోవడం వల్ల ప్రజలందరూ తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, తక్షణమే తొలగించా లని బుజ్జి పేర్కొన్నారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరారు. గ్రామానికి సంబంధించి డంపింగ్ యార్డ్ లేకపోవడం వలన చెత్త ఎక్కడ ఏయాలో తెలియక ఇబ్బందులు పడుతున్నామని, అందుకు అవసరమైన 50 సెంట్లు భూమి కేటాయించాలని మంత్రిని కోరారు. మంత్రిని కలిసిన వారిలో తహశీల్దార్ ఆర్.నరసింహమూర్తి ఉన్న సందర్భంగా ఈ సమస్యకు సంబంధించి పూర్తిస్థాయిలో పరిశీలిం చమని మంత్రి ఆదేశించారు. మంత్రిని కలసిన వారిలో టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, రాష్ట్ర టిడిపి నాయకులు వి.వినోద్ రాజు, ప్రగడ వీరబాబు, తోలేటి శ్రీను, కొప్పిశెట్టి వాసు ఉన్నారు.

## గ్రామ పంచాయితీల పరిపాలనలో మీరు కీలకమే..



నక్కపల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త

గ్రామ పంచాయతీల అభివృద్ధి విషయంలో వివిధ విభాగాల్లో పని చేస్తున్న ప్రతి ఒక్కరు కీలకమేనని ఎండిఓ దెండుకూరి సీతారామరాజు పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీల అభివృద్ధి ప్రణాళిక విషయమై మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమం రెండో రోజు అంగన్వాడి ఆశ కార్యకర్తలతో పాటు ప్రజాప్రతినిధులకు శిక్షణ కార్యక్రమాన్ని ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధి విషయంలో ప్రజలకు నిత్యం సేవలందించే ప్రధానమైన విభాగాల్లో అంగన్వాడీ ఆశ కార్యకర్తలు పాత్ర చాలా ఎక్కువ అని అన్నారు. భవిష్యత్తు ప్రణాళికలో భాగంగా ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకొని పని చేయాలని కోరారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందుతున్న క్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు అయితే మరింతగా అభివృద్ధి చెందగలు గుతామని అన్నారు. నక్కపల్లి మండలం న్యాయంపూడి గ్రామానికి ఈనాడు జాతీయస్థాయిలో గుర్తింపు వచ్చిందంటే అధికారులు ప్రజాప్రతితులు కలిసి పనిచేయడం దానికి నిదర్శనం ఇదేనని అన్నారు. ఆ విధంగా సమిష్టి కృషి చేయాలని కోరారు. మండలానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డు తీసుకున్న న్యాయం పూడి సర్పంచ్ రెడ్డి వరహాలు అభివృద్ధి విషయంలో కీలక భూమి పోషించిన ఎండిఓ దెండుకూరు సీతారామరాజులను మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీలు సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిఓ శ్రీవిద్య, వైద్య విభాగానికి చెందిన ఉపమాక శ్రీనివాసరావు, సూపర్వైజర్లు న్యాయంపూడి సర్పంచ్ రెడ్డి వరహాలు, సీనియర్ అసిస్టెంట్ జ్యోతి, మూర్తి తదితరులు ఉన్నారు.

## సమస్యలు పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు..



నక్కపల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త

రెవిన్యూ పరమైన సమస్యల పరిష్కార వేదికగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ రెవెన్యూ సంస్థలను అన్ని రెవెన్యూ గ్రామాల పరిధిలో ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సదస్సులో వచ్చిన సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు ఈ వేదిక ఉపయో గపడుతుందని తహశీల్దార్ ఆర్.నరసింహమూర్తి తెలిపారు. మండలంలోని డిఎల్ పురం గ్రామంలో బుధవారం రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో ఏ విధమైన రెవెన్యూ సమస్యలు పరిష్కారం అవుతాయి అనేది వివరించారు. ఆ గ్రామ మాజీ ఎంపీటీసీ గింజల వెంకటరమణ సర్వేనెంబర్ 85కు సంబంధించి పూర్తిస్థాయిలో సర్వే చేసి అనుభవదారులకు పరిహారం అందజేయాలని వినతి పత్రం అందజేశారు. ఎన్నో సంవత్సరాలుగా 85 సర్వే నెంబర్లు వ్యవసాయ కూలీలు అనుభవంలో ఉన్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన తహశీల్దార్ ఆర్.నరసింహమూర్తి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులో సర్పంచ్ కిల్లాడ కృష్ణ, ఎంపీటీసీ కొండ్రకాసులు, సర్వే సత్తిబాబు, ఆర్ఐ కన్నబాబు, వీఆర్వోతో పాటు పలువురు ఉన్నారు.

## ఘనంగా జరుగుతున్న ధనుర్మాస ఉత్సవాలు..



నక్కపల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసి ఉన్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా మూడ వరోజు బుధవారం ఉదయం కొండపైన మూల విరాట్‌కు కొండదిగున గల ఆలయంలోనూ నిత్య కార్యక్రమాలు ఆలయ అర్చకబృందం ఆధ్వర్యంలో యధావిధిగా జరిగాయి. శ్రీ స్వామివారి ఉత్సవమూర్తులను ఇత్తడి సప్పరం వాహనం పైన గోదాదేవి అమ్మవారి ఉత్సవమూర్తులను పల్లకిలోనూ అధిష్టింపచేసి గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. తర్వాత గోదాదేవి అమ్మవారి మూల విరాట్ సన్నిధి వద్ద తిరుప్పావైలోని ఓంగి ఉలగలంద ఉత్తమన్ పేర్పాడి పాశురంతో మూడవ పాశురంతో అమ్మవారికి నీరాజన మంత్ర పుష్పములు సమర్పించారు. తీర్థగోష్టి ప్రసాద వినియోగం నిర్వహించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణీ..

నక్కపల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధితులకు రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో రాష్ట్ర రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ చేతుల మీదుగా కుటుంబ సభ్యులు అందజేశారు. మండలంలోని ముకుందరాజు పేట గ్రామానికి చెందిన నందిక చిన్న అప్పారావు కొంతకాలంగా అనారోగ్యంగా ఉండడంవల్ల ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. వారికి ఆసుపత్రిలో ఆయన ఖర్చు వివరాలను సీఎం రిలీఫ్ ఫండ్ మండల టీడీపీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో మాజీ ఎంపిటిసి దార్ల కృష్ణ ద్వారా అందజేసిన బిల్లులు పరిశీలించిన మీదట సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేశారు. ఆ మంజూరైన రూ.4,57,000ను భార్య వరలక్ష్మికి అందజేశారు.

## తప్పెడుగుళ్ళు ఆర్గనైజర్ రమణకు ఘన సత్కారం



కసింకోట, డిసెంబర్ 18, ప్రభాతవార్త

తప్పిడి గుళ్ళు కళాకారుల ఆర్గనైజర్ పల్లా రమణకు శ్రీ మహెూత్సవ కమిటీ సభ్యులు మంగళ వారం రాత్రి ఘనంగా సత్కరించారు. కసింకోట కు చెందిన పల్లా రమణ తప్పెడు గుళ్ళు కళ కనుమరుగవుతున్న ఈ రోజుల్లో ఈ కళను ఎంతో ప్రోత్సహించి జీవం పోస్తున్నార నడము లో సందేహం లేదు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి కసింకోటలో శ్రీ పడమటమ్మ పుట్టుక మహెూత్సవం ఘనంగా నిర్వహిస్తారు. ఈ మహెూ త్సవంలో జిల్లా స్థాయిలో తప్పెడు గుళ్ళు ఆటల పోటీలు నిర్వహిస్తారు. ఈ తప్పెడు గుళ్ళు కళాకారుల గరిడీలను సమీకరించి ఉత్సవంలో పాల్గొనే విధంగా పల్లా రమణ కృషి చేస్తాడు. మంగళవారం జరిగిన శ్రీ పడమటమ్మ నెల పండుగ సందర్భంగా కస్పా వీధిలో ఉత్సవ కమిటీ సభ్యులు సాలువ కప్పి, అమ్మవారి చిత్రపటాన్ని అందించి ఘనంగా సత్కరించారు. జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, కూటమి నాయకులు దాసరి బాబు, సిద్దిరెడ్డి శ్రీనివాసరావు, సురా భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో నెలవారీ నేర సమీక్షా సమావేశం




అనకాపల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్త

జిల్లా పోలీసు కార్యాలయంలో నెలవారీ నేర సమీక్షా సమావేశం జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అధ్యక్షతన జరిగింది. దర్యాప్తులో ఉన్న సాధారణ, తీవ్రమైన, ముఖ్యమైన కేసులు, ప్రాపర్టీ కేసులు, పోక్సో యాక్ట్ కేసులు, 174 సి.ఆర్.పి.సి./ 194 బి.ఎన్.ఎస్.ఎస్. కేసులు, గంజాయి కేసులు, మిస్సింగ్ కేసులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్షించి, ఆయా కేసుల్లో దర్యాప్తు పెండింగులో ఉండడానికి గల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొని, త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయుటకు పలు సూచనలు చేశారు. మహిళలు, చిన్నారుల సంబంధిత ఫిర్యాదులపై తక్షణమే స్పదించాలని, పోలీస్ శాఖపై నమ్మకం పెంపొందించేలా సేవలు అందించాలని తెలిపారు. మిస్సింగ్ కేసుల ఛేధన, రోడ్డు ప్రమాదాలు, సైబర్ మోసాలు, చోరీలు, మత్తు పదార్థాల నివారణపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. పీజీఆర్ఎస్ పిటిషన్లను అధిక ప్రాధాన్యతతో బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పరిష్కరించాలని అన్నారు. రౌడీ షీటర్ అందరి పైన, ప్రత్యేక నిఘా ఉంచి, తరచూ వారికి కౌన్సిలింగ్ ఇస్తూ నేర ప్రవృత్తికి దూరంగా ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సందర్శనలు చేపట్టాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, నేషనల్ హైవే, ఇతర రోడ్డు మార్గాల్లో విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ, ఎన్ఫోర్స్మెంట్ కేసులు ఎక్కువ నమోదు చేయాలన్నారు. ప్రజలకు రోడ్డు భద్రతా నియమాల పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని, ప్రధాన కూడళ్ళు, వ్యాపార సముదాయాల వద్ద తప్పక సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎన్ఫోర్స్మెంట్ వర్క్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని, విజబుల్ పోలీసింగ్, డ్రంక్, డ్రైవ్, ఈవ్ టీజింగ్, బహిరంగ మద్యపానంపై దృష్టి పెడితే దాదాపు నేరాలు నియంత్రించవచ్చని అన్నారు. ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి ప్రాపర్టీ నేరాల్లో నిందితులను త్వరగా ఛేధించి, రికవరీ శాతాన్ని పెంచాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందని ఆ కార్యాచరణ ప్రకారం జిల్లాని గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి అందరూ కృషి చేయాలని సూచించారు. గంజాయి కేసులకు సంబంధించి ఫార్వర్డ్ లింక్, బ్యాక్ వార్డ్ లింకు కనుగొని ముద్దాయిలను అరెస్ట్ చేయాలని సూచించారు. పెండింగ్లో ఉన్న ఎన్‌డిపిఎస్ కేసులలో విచారణ వేగవంతం చేయడానికి ప్రత్యేక టీములను ఏర్పాటు చేశారు. సైబర్ క్రైమ్ నివారణకు చర్యలు తీసుకోవాలని, పెండింగ్లో ఉన్న సైబర్ క్రైమ్ కేసుల విచారణను త్వరిత గతిన చేయాలని చెప్పారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి దర్యాప్తు అధికారులు నేరస్తులను గుర్తించి అరెస్టు చేయాలని, సైబర్ క్రైమ్ గురించి ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలియజేశారు. విచారణ ఇంకా పూర్తికాని కేసులలో విచారణను వేగవంతం చేయాలని, ఛార్జ్ షీట్ త్వరితగతిన వేసి కోర్టు అధికారులతో సమన్వయం చేసి త్వరితగతిన ట్రైల్స్ కి వచ్చేలా చేయాలని అధికారులకు ప్రత్యేకంగా సూచించారు. ఈ సమావేశంలో ప్రతిభ కనబరిచిన 30 మంది అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు, నగదు చెక్కులతో జిల్లా ఎస్పీ సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన్ రావు, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం శ్రావణి, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె.వి.సత్యనారాయణ, నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ జి.ఆర్.ఆర్.మోహన్, ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ ఈ శ్రీనువాసులు, ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వర రావు, ఇనస్పెక్టర్‌లు లక్ష్మణమూర్తి, బాలసూర్యారావు, రమేష్, గఫూర్, టి లక్ష్మి, టి.కళ్యాణి ఎస్సైలు ప్రసాద రావు, బి.సురేష్ బాబు, డి.వెంకన్న పాల్గొన్నారు.

## తుఫాన్ హెచ్చరికలతో అప్రమత్తమైన రైతులు..



నక్కపల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త

పది రోజుల క్రితం భయంకరమైన తుఫాను నుంచి తప్పించుకున్న రైతులు మళ్లీ కోతల కోసే సమయానికి తుఫాన్ అనే హెచ్చరిక రావడంతో ఒక్కసారిగా రైతులు అప్రమత్తమ య్యారు. ఏ క్షణం ఏ విధమైన పరిస్థితి ఎదు ర్కోవాల్సి వస్తుందో అనే భయాందోళనలతో రైతు రాత్రింబగళ్లు పొలాల్లో ఉండి కోసిన పంటను పొటాహుటిన కుప్పలు వేసే పనిలో నిమగ్నమయ్యారు. మరో పక్క వరుణ దేవుని వైపు చూస్తూ కొంత శాంతించి అంటూ వేడుకుం టున్నారు వాతావరణం అనుకూలిస్తే ఈ ఏడాది అనుకున్న రీతిలో పండిన పంట చేతికి అందుతుందని ఆశతో ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో తుఫాను భయాందోళన కలిగించడంతో ఆందోళన చెందుతున్న రైతులు అప్రమత్తమవుతున్నారు. నేరుగా మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ దగ్గరుండి తన పొలంలో కుప్పలు వేసే పనిలో నిమగ్నం అయ్యారు. ఆ దేవుడు కరుణించాలని ప్రార్థిస్తున్నామని అన్నారు.

## గంజాయి నిందితుల అరెస్టు..!

నక్కపల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త



గుట్టు చప్పుడు కాకుండా బస్సులో గంజాయి తరలిస్తున్న ఒక ముఠాను నక్కపల్లి పోలీసులు మండలంలోని వేంపాడు కాగిత టోల్‌ప్లాజా వద్ద తనిఖీల్లో భాగంగా పట్టుకున్నారు. జి.మాడుగుల మండలం మద్దిగరువు, కుయిలీది ప్రాంతాల నుంచి తమిళనాడు రాష్ట్రానికి తమిళనాడుకు చెందిన పరమశివ, తిరుమురుగన్ వీర పాండ్యన్‌తోపాటు బాలిక కలసి తమిళనాడు రాష్ట్రానికి 14 కేజీలు గంజాయితో తరలిస్తుండగా పట్టుబడ్డారు. పట్టుబడిన వారిని పూర్తిస్థాయిలో పరిశీలించి కేసు నమోదు చేసిన అనంతరం విశాఖ కోర్టుకు రిమాండ్ కు తరలించినట్లు సీఐ కే.కుమార్‌స్వామి స్థానిక విలేకర్లకు మంగళవారం తెలిపారు. ఆయనతోపాటు ఎస్సై సన్నీ బాబు, హెడ్ కానిస్టేబుల్ బంగారి, హెూంగార్డు రాజు, గోవిందులు ఉన్నారు.




## అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలిసి పని చేయాలి..



ఎలమంచిలి, డిసెంబర్ 18, ప్రభాతవార్త

రాంబిల్లి మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొ రేషన్ చైర్మన్, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో గత ప్రభుత్వంలో చాలా తప్పులు జరిగాయని, గత ప్రభుత్వ మాదిరిగా అధికారులు ఈ ప్రభుత్వంలో తప్పులు చేయకుండా సక్రమంగా పనిచేయాలని, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత అధికారులు ప్రభుత్వ కార్యక్రమాల్లో అలసత్వం వహిస్తున్నారని, గతంలో జరిగిన తప్పులు అన్నిటి పైన ఎంక్వయిరీ చేయించాలని, ఈ పనుల్లో ఎక్కడ తప్పులు చేయకుండా అధికారులు చూడాలని, అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలిసి పనిచేసే మన ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలను ఆకాంక్షలను ప్రజల వద్దకు తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు, పిడి అన్నపూర్ణ, అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు చేరాలి..



ఎలమంచిలి, డిసెంబర్ 18, ప్రభాతవార్త

ప్రభుత్వం అందించే పథకాలు లబ్ధిదారులకు చేరే విధంగా అధికారులు బాధ్యత తీసుకోవాలని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అధికారులు ఆదేశించారు. రాంబిల్లి గ్రామంలో మంగళవారం జరిగిన ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో అధికారులు రాజీ పడవద్దు అన్నారు. గత ప్రభుత్వంలో చాలా తప్పులు జరిగాయని ఆ తప్పులన్నీ సరిదిద్ది నూతన వరవడికు శ్రీకారం చుట్టాలని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలిసి చేపడుతున్న పారదర్శకమైన పాలనకు ప్రతి ఒక్కరూ పనిచేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో అధికారులు ఎక్కడ రాజీ పడకుండా పనిచేయాలని, కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ను లబ్ధిదారులకు చేరే విధంగా, ఎటువంటి అవకతవకలు పాల్పడకుండా అందించాలని కోరారు. గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులైన అధికారులపై చర్యలు తప్పు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడి అనురాధ, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు దిన్‌బాబు, పప్పల నూకన్నదొర, ప్రసాద్ సత్యనారాయణ, గిరి, సన్యాసిరావు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిని 200 పడకల ఆసుపత్రిగా విస్తరించేందుకు నిర్ణయం




నర్సీపట్నం, డిసెంబర్ 18, ప్రభాతవార్త

150 పడకల ఆసుపత్రిని 200 పడకల ఆసుపత్రిగా విస్తరించేందుకు కమిటీ నిర్ణయం తీసుకుంది. అందుకు అనుమతులు కొరకు కృషి చేస్తానని స్పీకర్ తెలిపారు. డి.సి.హెచ్.ఎస్. శ్రీనివాస్, ఆర్డిఓ వి.వి. రమణ, మునిసిపల్ కమిషనర్ జె.సురేంద్ర, సూపరింటెండెంట్ డా.సుధాశారద, అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కోసం నిధుల సేకరణకు సహకారం అందించనున్నట్లు స్పీకర్ హామీ ఇచ్చారు. ప్రతి నెల అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించాలని సూచించారు. గత ఐదు సంవత్సరాల్లో ప్రైవేట్ హాస్పిటళ్లకు రోగులను రిఫర్ చేసిన వివరాలు ఎందుకు రిఫర్ చేయవలసి వచ్చిం దో కారణాలతో సమర్పించాలని స్పీకర్ ఆదేశించారు. కొత్తగా కట్టిన భవనానికి సోలార్ సిస్టమ్ ఏర్పాటు కు కమిటీ నిర్ణయం తీసుకుంది. శానిటేషన్, రోగుల భోజనంలో మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని సూచించారు. డాక్టర్లకు ఉన్న క్వార్టర్స్ భవనాలను మరమ్మతులు చేసి వాడుకలోకి తీసుకురావాలని, ఇం దుకు రూ.15 లక్షల నిధుల కేటాయింపుకు తోడ్పాటు చేస్తానని స్పీకర్ తెలిపారు. రిపేర్‌లో ఉన్న అంబు లెన్సును తక్షణమే మరమ్మతు చేయాలని కమిటీ నిర్ణయించింది. అనకాపల్లి ఎంపీ కొత్త అంబులెన్సుల ఏర్పాటు హామీ ఇచ్చారని స్పీకర్ తెలిపారు. సి.టి.స్కాన్ అవసరాన్ని డాక్టర్లు సూచించగా, దీని ఏర్పాటుకు రూ.2.5 కోట్లు ఖర్చు అవుతుందని డి.సి.హెచ్.ఎస్.శ్రీనివాస్ వెల్లడించారు. ఇందుకు అవసరమైన నిధుల కోసం ఎన్ఆర్ ఆలు, ప్రభుత్వం సహకారం కొరకు స్పీకర్ అయ్యన్న కృషి చేస్తానని తెలిపారు. రోగుల బెడ్స్ను వారంలో ఏడు రోజుల పాటు ప్రతి రోజూ కొత్త రంగు బెడ్షీట్స్ ఉపయోగించాలని నిర్ణయం తీసుకున్నారు. దీని ఖర్చును అంచనా వేయాలని స్పీకర్ సూచించారు. అన్న క్యాంటీన్లో ఉదయం టిఫిన్తో పాటు రెండు పూటల భోజనం అందుబాటులో ఉంటుందని, రోగులతో వచ్చిన సహాయకులు ఉపయోగించుకోవచ్చని పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ అందిస్తున్న సహాయ సహకార్యాలకు స్పీకర్ ధన్యవాదాలు తెలిపారు. సి.ఎస్.ఆర్ గ్రాంట్ల ద్వారా అనకాపల్లి, నర్సీపట్నం ఆసుపత్రుల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రాంతంలో ఉన్న ఎన్ఆర్ఎలు ఆసుపత్రి అభివృద్ధికి నిధులు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఆసుపత్రి పరికరాల కోసం అవసరమైన నిధులను అందించనున్నట్లు స్పీకర్ హామీ ఇచ్చారు.

## రెడ్డి వరహాలను సత్కరించిన నానాజీ

నక్కపల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త




మండలంలోని న్యాయంపూడి పంచాయతీకి జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డు రావడం పట్ల అందుకోసం కృషి చేసిన ఆ గ్రామ సర్పంచ్ రెడ్డి వరహాలు, ఎండిఓ దెండుకూరి సీతారామరాజులను మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ అభినందించారు. మండలానికి పేరు తెచ్చినందుకు ధన్యవాదాలు అభివర్ణించారు. ఈ అవార్డు రావడం పట్ల కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లాలో 100 అంగన్వాడీ ఆయ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం..

పాడేరు,డిసెంబర్18,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో గల ఐసిడిఎస్ ప్రాజెక్టులు పాడేరు, రంప చోడవరం డివిజన నందు పియం జనమన్ స్కీంలో కొత్తగా మంజురైన అంగన్వాడీ కేంద్రములలో ఆయాలు పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్ధుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ భుదవరం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన మహిళ అభ్యర్థులు 2024 డిసెంబర్ 20 నుండి డిసెంబర్ 31వ తేదీ సాయంత్రం ఐదు గంటలలోగా సంబంధిత శిశు అభివృద్ధి పథకం అధికారికి నేరుగా గాని పోస్ట్ ద్వారా గాని దరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ ఆయా పోస్టులకు దరఖాస్తు చేయదలచిన మహిళలు తప్పనిసరిగా పదోతరగతి ఉత్తీర్ణత పొంది ఉండాలని, ప్రధానంగా స్థానికంగా నివాసం కలిగి ఉండాలని వివాహిత స్త్రీ అయి ఉండాలని కలెక్టర్ తెలిపారు. 2024 జూలై 1 నాటికి అభ్యర్థులు 21 సంవత్సర ములు పూర్తి చేసి 35 సం.ల లోపు వయసు కలిగి ఉండాలని తెలిపారు. 21 సంవత్సరాల లోపు అభ్యర్థులు లభించని పక్షంలో 18సం.లు పూర్తయిన వారి దరఖాస్తులు పరిశీలించబడతాయని అయితే కేవలం ఎస్సి, ఎస్టి అభ్యర్థులకు కేటాయించిన కేంద్రాలకే వర్తిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎంపికలో పదవ తరగతి ఉత్తీర్ణత 50 మార్కులు, ప్రీ స్కూల్ టీచర్ ట్రైనింగ్ /క్రిషి/ ప్రీ స్కూల్ మేనేజ్మెంట్ ట్రైనింగ్ ఇంటర్ మీడియట్ బోర్డు వారిచే లేదా గుర్తింపు పొందిన యూనివర్సిటీ ద్వారా పొందిన సర్టిఫికేట్ కలిగిన వారు లేదా ఈసిఈ వర్కర్గా పని చేయుచున్న వారికీ (ప్రైవేటు స్కూల్స్, కాన్వెంట్స్ పనిచేస్తున్నవారి దరఖాస్తులు పరిగణించబడవు) కలిగి ఉన్న అభ్యర్థులకు ఐదు మార్కులు, వితంతువులకు ఐదు మార్కులు, మైనర్ పిల్లలు కలిగి ఉన్న వితంతువులకు ఐదు మార్కులు, పూర్తి అనాధ, క్రెచ్ హోమ్, ప్రభుత్వ సంస్థలలో నివశించు సత్ప్రవర్తన సర్టిఫికెట్ కలిగిన వారికి 10 మార్కులు, అర్హత కలిగిన వికలాంగ వ్యక్తులకు ఐదు మార్కులు మౌఖిక పరీక్షకు 20 మార్కులు మొత్తం 100 మార్కులకు లెక్కించబడుతుంది అని తెలిపారు. మార్కుల ఆధారంగా పూర్తి పారదర్శకతతో నియామకాలు జరుగుతాయని ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. అభ్యర్థులు మధ్యవర్తులను, దళారులను నమ్మి మోసపోవద్దని, వారి అర్హతలను, మార్కులను పరిశీలించి ఎంపిక చేయటం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. పూర్తి వివరములకొరకు సంబంధిత ఐసిడిఎస్ నందు సంప్రదించగలరు అని తెలిపారు.

## భగవద్గీత కంఠస్థ పఠన పోటీలు



పాడేరు,డిసెంబర్18, ప్రభాతవార్త

తిరుపతి తిరుమల దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్, విశాఖ జిల్లా, అల్లూరి జిల్లా తరపున పాడేరు బివికె ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు భగవద్గీత శ్లోకాలు కంఠస్థ పఠనా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాడే రు ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.హేమలత దేవి పాల్గొని భగవద్గీత పారాయణం, సమస్త మానవాళికి భగవద్గీత ఒక విరచిత పవిత్ర గ్రంథం విశిష్టతను, సాక్షాత్ శ్రీకృష్ణ భగవానుడు బోధించిన విజ్ఞానము ఈ గ్రంథమని తెలియజేశారు. ఇది ఒక మంచి మార్గదర్శి అని ప్రతి విద్యార్థులు భగవద్గీతలో మంచి లక్షణాలు నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి దేవాలయ ధర్మకర్త, ఆధ్యాత్మిక సేవా సంఘం చైర్మన్ కొట్టగుల్లి సింహాచలం నాయుడు, టీటీడీ, హిందూ ధర్మ ప్రచార పరిషత్ విశాఖ అల్లూరి జిల్లా ప్రోగ్రాం అసిస్టెంట్ సల్ల సత్యనారాయణ, ధర్మాచార్య బి.నరసింహమూర్తి, వసుంధర టీవీ చైర్మన్, భవదీయం ఆలయ సేవ ట్రస్ట్ చైర్మన్ ఎం.నాగేంద్ర, బీవీకే ప్రిన్సిపాల్ రవికుమార్, ఆధ్యాత్మిక సేవా సంఘం ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం, బాబురావు, బుల్లయ్య పాల్గొన్నారు.

## గ్రామాల్లో సుస్థిరాభివృద్ధిపై ముగిసిన శిక్షణలు



రాజవొమ్మంగి, డిసెంబరు 18, ప్రభాతవార్త

గ్రామాల్లో సుస్థిరాభివృద్ధి చెందాలంటే చేయాల్సిన లక్ష్యాలపై ప్రజాప్రతినిధులు, అధికారులకు రెండు రోజులు పాటు రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యా లయంలో జరిగిన శిక్షణా కార్యక్రమాలు బుధవారంతో ముగిశాయి. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు అందరూ కృషి చేయాలని ఎంపీడీఓ ఎల్. యాదగిరేశ్వరరావు అన్నారు. గ్రామాల్లో పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, పంచాయితీ, రోడ్లు, ఆసుపత్రులు, కల్వర్టులు, పశు వైద్యం, వ్యవసాయ ఆధారిత యూనిట్లు కల్పన వంటి అంచెలంచెలుగా ఏర్పడినప్పుడే లక్ష్యం నెరవేరుతుందని వివరించారు. ఆర్.డబ్ల్యు ఎస్.ఎ.ఇ.సీతారాం నాయక్ మాట్లాడుతుం గ్రామాల్లో నీటిని అవసరాల మేరకు వినియోగించాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్య సమాజ లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. సామాజిక న్యాయం, సామాజిక భద్రత, సుపరిపాలనపై ట్రయనర్ కోటేశ్వరరావు వివరించారు. సామర్లకోట ఇ. టి.సి అబ్జర్వర్ నిహారిక శిక్షణను పరిశీలించారు.ఈకార్యక్రమంలో ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు, సర్పంచులు కొండ్ల సూరిబాబు, కుంజం జగన్నాధం, ఆగూరి సుబ్బలక్ష్మి, మిరియాల గనిలక్ష్మి, ఏ.పి.ఓ. సురేష్ కుమార్, ఏ.పి.యం. రామాంజనేయులు, ట్రయినర్ కోటేశ్వరరావు, ఐసిడిఎస్ సూపర్ వైజర్ అరుణలత, ఇన్ ఛార్జి ఇ.ఓ.పి. ఆర్.డి కోటేశ్వరరావు, పంచాయితీ కార్యదర్శులు శ్రీనివాసరావు, కిషోర్, వంశీ, శిరీష, బాలిరెడ్డి, నాగూర్వల్లీ, రాంబాబు, శ్రీనివాస్, రాంబాబు, హేమశ్రీ, కృష్ణమూర్తి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

అరకులోయ, డిసెంబర్ 18, ప్రభాతవార్త



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ ఈ నెల 21న అరకులోయ నియోజకవర్గం అనంతగిరి మండలంలో పర్యటిస్తారని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఉప ముఖ్యమంత్రి పర్యటనకు చేయవలసిన ఏర్పాట్లపై బుధవారం ఆయన క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి డిప్యూటీ సీఎం పర్యటన విజయవంతం చేయాలని ఆదేశించారు. పినకోట పంచాయతీ గుమ్మంతి గ్రామం వద్ద ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో రు.17 కోట్ల వ్యయంతో ఏడు రోడ్లను డిప్యూటీ సీఎం ప్రారంభిస్తారని చెప్పారు. ఈ రోడ్ల ద్వారా పినకోట పంచాయతీలోని 18 హేబిటేషనులకు రహదారి సదుపాయం ఏర్పడుతుందన్నారు. గొమ్మంతి, బల్లగరువు, దిబ్బపాలెం, రెడ్డిపాలెం, మల్లంపేట గ్రామాలలో ఉన్న అంగన్వాడి భవనాలు, వైద్య సదుపాయాలు పై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో జల్ జీవన్ మిషన్లో నిర్మించిన తాగునీటి పథకాలను అన్నిటిని పూర్తి చేయాలని ఆదేశించారు. గుమ్మంతి గ్రామ సందర్శనకు బయలుదేరి వెళ్లారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ ఈ ఈ కె.వేణుగోపాల్, పి.ఆర్.ఈఈ టి. కొండయ్య పడాల్, పిఐయు ఈ ఈ శ్రీనివాసరావు, జిల్లా ఉద్యానవనాధికారి ఏ.రమేష్ కుమార్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్బిఎస్ నంద్, ఐసిడిఎస్ పిడి సూర్యలక్ష్మి, డిఆర్డిఏ పిడి వి.మురళి, జిల్లా పంచాయతీ అధికారి బి.లవరాజు, డివిజనల్ పంచాయతీ అధికారి పీఎస్ కుమార్, అనంతగిరి అరకులోయ సిడిపివోలు, గ్రామీణ సరఫరా విభాగం ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పశు గణన సర్వే వేగవంతం చేయాలి..



డుంబ్రిగుడ రూరల్, డిశంబర్ 18, ప్రభాతవార్త

పశువు గణన సర్వేను శాఖ సిబ్బంది వేగవంతం చేయాలని పశుసంవర్ధక శాఖ వైద్యాధికారి రాజశ్రీ ఆదేశించారు. బుధవారం డుంబ్రిగుడ మండల కేంద్రంలో పశుసంవర్ధక సహాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ రెవెన్యూ గ్రామలవారిగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ఐదేళ్ల కు ఒకసారి నిర్వహిస్తున్న పశుగణన సర్వేను వేగవంతం చేయాలని ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించవలసి ఉంటుందని ఆమె సిబ్బందిని ఆదేశించారు. సర్వే పూర్తి అయ్యే వరకు ఇతర శాఖల పనులకు ఉన్నతాధికారులు మినహాయించి ఉన్నారని ఆమె అన్నారు. ప్రతిరోజు సర్వేను నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక సిబ్బంది సుబ్బారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## మ్యూజియం నిర్మాణానికి కొత్త టెండర్లకు ఆహ్వానం..

చింతపల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్త



గిరిజన సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా స్వాతంత్ర సమరయోధుల మ్యూజియం నిర్మాణం జరగాలని గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు సదా భార్గవి పేర్కొన్నారు. స్వాతంత్రసమరయోధుల మ్యూజియం మన్యానికి మణిహారంగా నిలవాలని చెప్పారు. స్వాతంత్ర సమరయోధుల మ్యూజియం నిర్మాణం పనులకు కొత్తగా టెండర్లను పిలవాలని ఆదేశించారు. లంబసింగి స్వాతంత్ర సమరయోధుల మ్యూజియం నిర్మాణం పనులను ఆమె బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మ్యూజియం నిర్మాణంలో తీవ్రమైన జాప్యం జరుగుతుందని అసంతృప్తి వ్యక్తం చేశారు. కొత్త టెండర్లు పిలిచి పాత కాంట్రాక్టర్ను తొలగించి కొత్త నిర్మాణ సంస్థలకు పనులు అప్పగించి త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జనవరి 8వ తేదీ నాటికి టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. మ్యూజియం నిర్మాణ పనులను మూడు విభాగాలుగా విభజించి మూడు నిర్మాణ సంస్థలకు పనులు అప్పగించాలని పేర్కొన్నారు. వచ్చే ఏడాది మార్చి నెలాఖరు నాటికి పనులన్నీ పూర్తి చేయాలని సూచించారు. మ్యూజియం అంతర్భాగంలో విద్యుత్ కాంతులు విద్యుత్ దీపాలు ఏర్పాట్లు ఉద్యానవను పనులను ఆయా రంగాలలో అనుభవం ఉన్న సంస్థలకు పనులు అప్పగించి సుందరీ కరణ చేయాలన్నారు. మ్యూజియం నిర్మాణ పనులను ఇంజనీరింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ పనులు వేగంగా పూర్తి చేయాలని ఆమె పేర్కొన్నారు. ఇంజనీరింగ్ అధికారులు నియోజన నిర్మాణంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్, ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వీ.ఎస్.ప్రభాకర్ రావు, ఎం.వెంకటేశ్వ రావు, టిఆర్ఎంఈడి మందారాన్ని ఈఎంసి శ్రీనివాస్, ఈ.ఈ.జీ. డేవిడ్, ఏఈ యాదకిషోర్, ట్రైగర్ అసిస్టెంట్ సీతారాం తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పి చైర్పర్సన్ సుభద్ర సహకారంతో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

ముంచంగిపుట్టు, డిసెంబర్ 18, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా ముంచంగిపట్టు మండల కేంద్రంలో ఉమ్మడి విశాఖ జిల్లా చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర సహకారంతో మండల పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో క్రిస్టమస్ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అరకు శాసన సభ్యులు రేగం మత్స్యలింగం, మాజీ అరకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి, పాడేరు మాజీ శాసనసభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, మాజీ జిసిసి చైర్మన్ శోభ స్వాతి రాణి పాల్గొన్నారు. ఈ క్రిస్మస్ వేడుకకు అంతర్జాతీయ ముఖ్య ప్రసంగికులు ఏసు పాదం వాక్యోపదేశం చేస్తూ యేసు నడిపించిన సన్మార్గంలోనే ప్రజలు నడవాలని, శాంతి, సమాధానం కలిగి జీవించాలని అన్నారు. మనిషిని మార్చగల ఏకైక దేవుడు యేసు ప్రభుయేనని ఆయన అన్నారు. ఏసుప్రభు యొక్క జీవితం భూమి మీద ఉన్న మానవాళికి ఆదర్శ ప్రాయం కావాలని ఆయన అన్నారు. 40 ఏళ్ల క్రితం గిరిజన ప్రాంతంలో పర్యటించినప్పుడు గిరిజనుల స్థితిగతులు చూసి తను ఎంతగానో చలించానని దీంతో లవ్ కేర్ మినిస్ట్రీస్ ద్వారా గిరిజనులకు అనేక సేవా కార్యక్రమాలు సైతం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అరకు శాసన సభ్యులు రేగం మత్స్య లింగం మాట్లాడుతూ దేవుని సేవకుల ద్వారా గిరిజన ప్రాంతం పరివర్తనం చెందిందని, గిరిజనులను చైతన్య పరుచుటకు దేవుని సేవకులు ఎంతగానో కృషి చేస్తున్నారని ఆయన కొనియాడారు. ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ.. గిరిజన గ్రామాలలో త్రాగుడుకు,చెడు వ్యసనాలకు బానిసలైన ప్రజలకు మంచి మార్గంలో నడిపించుటకు మండల పాస్టర్ ఫెలోషిప్ ఎంతో కృషి చేస్తుందని కొనిఆడారు. తన రాజకీయ జీవితంలో అంతర్జాతీయ ప్రసంగీకులు ఏసుపాదం ఆర్థికంగా రాజకీయంగా తోడ్పాటును అందించారని ఆమె అన్నారు. ప్రజలను సన్మార్గంలో నడిపించాలని పాస్టర్ ఫెలోషిప్ ని కోరారు. అనంతరం క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న అతిథులను ఘనంగా సన్మానించి క్రిస్టమస్ కేక్ను కట్ చేశారు. డా.తమర్బ నర్సింగరావు, వైసిపి నాయకులు బత్తిరి రవిశంకర్ జగబంధు, వైసిపి మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు, మండలంలోని వివిధ పంచాయతీల సర్పంచులు, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు మండల పాస్టర్ ఫెలోషిప్ సేవకులు మోహన్ రావు, సురేష్, బర్నబాస్, జాన్ మండలంలో గల వివిధ సంఘాల దైవజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రెండు గ్రామాల్లో రెవెన్యూ గ్రామసభలు

రాజవొమ్మంగి, డిసెంబరు 18, ప్రభాతవార్త



బుధవారం చికిలింత పంచాయితీలో కరుదేవపాలెం, కొండలింగంపర్తి గ్రామాల్లో సర్పంచ్ కొండ్ల సూరిబాబు అధ్యక్షతన రెవిన్యూ గ్రామసభలను నిర్వహించారు. ఆస్థి మార్పిడి (మ్యుటేషన్), ఇ.పాస్ పుస్తకాలు ఇప్పించాలంటూ 12 మంది అర్జీలను ఇచ్చారని రెవెన్యూ ఇన్స్పెక్టర్ చెల్లయ్యమ్మ తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కొండ్ల సూరిబాబు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎన్. చెల్లాయమ్మ, జనుమూరి శ్రీనివాసురెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారి సి. హెచ్.వెంకట రెడ్డి, గ్రామ సర్వేయర్ సి. హెచ్.విజయలక్ష్మి, ప్రజలు పాల్గొన్నారు.

## మూడవ రోజు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ



గూడెంకొత్తవీధి, డిసెంబర్ 18, ప్రభాతవార్త

మండలంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై మూడవ రోజు మూడవ బ్యాచ్కి శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు అన్నారు. గ్రామాల అభివృద్ధి పర్యావరణంపై అవగాహన కలిగి ఆర్థిక అభివృద్ధిని భవిష్యత్తు తరాలకు అందించడమే లక్ష్యంగా అవగాహన కల్పించేందుకు ఈ శిక్షణ తరగతులు ఎంతగానో దోహదపడతాయన్నారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు వాటి ప్రాముఖ్యతను వివరించారు. పిఓపిఆర్డి పాపారావు, మండల అధికారులు, సర్పంచులు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ నమోదు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

కొయ్యూరు, డిసెంబర్18, ప్రభాతవార్త



మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాలను ఆయా గ్రామాల ఆదివాసిలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఎస్కెవి ప్రసాద్ కోరారు. బుధవారం మండలంలోని అంతాడ, డౌనూరు, కొయ్యూరు, పంచాయితీల్లో నున్న పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన తాత్కాలిక ఆధార్ కేంద్రాలను సందర్శించి తనిఖీ చేసినట్టు ఎంపీడీవో ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్ళ లోపు చిన్నారులకు ఆధార్ నమోదు, ఇతరులకు ఆధార్ నవీకరణ లను దిద్దుబాటు చేసుకోవచ్చు నన్నారు. నేరుగా మీ గ్రామాల్లోనే ప్రత్యేకంగా కల్పించిన ఈ సదవకాశాన్ని ప్రతిపిల్లల తల్లిదండ్రులు ముందుకు వచ్చి ఈ ఆధార్ నమోదు చేసుకోవాలని ఎంపీడీవో ప్రసాద్ కోరారు. బుధవారం ఆధార్ నమోదులో 92 మందికి బయోమెట్రిక్, కొత్త ఆధార్, డేటా ఎంట్రీ సేవలు అందించినట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా సచివాలయ కార్యదర్శులు, అంతాడ డిజిటల్ అసిస్టెంట్ కె ప్రసాద్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్కు భవాని భక్తుల సన్మానం



వి.ఆర్.పురం, డిశంబర్ 18, ప్రభాతవార్త

మండలంలోని వడ్డిగూడెం గ్రామంలో ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ను, భవాని భక్తులు ఘనంగా సన్మానించారు. బుధవారం వడ్డిగూడెం గ్రామంలో భవానిలు మాలధార చేశారు. కార్యక్రమానికి వారు ఆయుర్వేద వైద్యులు, జెకెసిటి ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ను ఆహ్వానించి, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భవాని భక్తులను ఉద్దేశించి జమాల్ ఖాన్ మాట్లాడారు. కుల, మతాలు వేరైనా మనుషులందరి దైవం ఒక్కటే అన్నారు. ప్రజలందరు సోదర భావంతో మెలగాలన్నారు. ఖురాన్, భగవత్ గీత, బైబిల్ అన్నింటి సారాంశం మనిషి భయము, భక్తితో సన్మార్గంలో నడవాలన్నదే అన్నారు. అన్ని మతాల సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవించటం తాను నమ్మిన సిద్ధాంతమన్నారు. ఈ సంధర్భంగా అక్కడికి విచ్చేసిన వధూవరులు బొడ్డు రవికుమార్ పూజిత నవ దంపతులను జమాల్ ఖాన్ ఆశీర్వదించారు. వారికి రూ.5 వేలు నగదు కానుకగా అందజేశారు. కార్యక్రమంలో మాజీ జడ్.పి.టి.సి సభ్యులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముత్యాల రామారావు, వికలాంగుల సంఘం అధ్యక్షులు పెట్ట.హరిబాబు, సయ్యద్ సర్ఫరాజ్ అలీ, ముత్యాల శంకర్, ముత్యాల మల్లికార్జునరావు, సవలం రాజేంద్రప్రసాద్, ముత్యాల శ్రీరాం, భవాని భక్తుల గురుస్వామి ముత్యాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మారుమూల గ్రామాలకు రహదారులు నిర్మిస్తాం..

అనంతగిరి, డిశంబర్ 18, ప్రభాతవార్త



మారుమూల గిరిజన గ్రామాలకు అంచలంచెలుగా రహదారి సదుపాయాలు కల్పిస్తామని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. ఈనెల 21వ తేదీన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ పర్యటనను పురస్కరించుకొని పినకోట పంచాయతీ రాచకిల్లం, గుమ్మంగ్రామాలలో బుధవారం పర్యటించారు. గ్రామస్తులతో మాట్లాడి రహదారి సదుపాయాలు, తాగునీటి సమస్యలు అడిగితెలుసుకున్నారు. జేజేఎం పథకంలో తాగునీటి సదుపాయాలను కల్పిస్తామని చెప్పారు.వైద్య సదుపాయాలు, విద్యుత్తు సదుపాయాలపై ఆరా తీశారు. మార్గమధ్యలో గిరిజనులతో మాట్లాడి ప్రభుత్వం అందిస్తున్న సామాజిక పింఛన్లు అందు తున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. అర్హులైన లబ్ధిదారులకు పింఛన్ల మంజూరు చేయాలని అధికారు లకు సూచించారు. గిరిజన సంక్షేమ శాఖ ఈఈ కె.వేణుగోపాల్, జిల్లా పంచాయతీ అధికారి బి.లవరాజు, డివిజనల్ పంచాయతీ అధికారి పీఎస్ కుమార్ పోలీస్ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కాఫీ పళ్ళను దళారులకు విక్రయించవద్దు..



చింతపల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్త

కాఫీ ఫలాలను దళారులకు విక్రయించి మోసపోవద్దని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ రైతులకు సూచించారు. దళారులు తూకాల్లో మోసం చేస్తారని గిరి రైతులు అప్రమత్తంగా ఉండాలని ఆయన చెప్పారు. బుధవారం గొందిపాకల పంచాయతీ గాదిగొయ్యి గ్రామ రైతు కొండపల్లి వెంకటరావు కాఫీ తోటలను పి.ఓ. సందర్శించారు.ఆయన మాట్లాడుతూ పూర్తిగా పండిన కాఫీ పళ్ళను మాత్రమే సేకరించాలని, నాణ్యమైన పలు సేకరించడం వలన మంచి ధరలు వస్తాయని చెప్పారు. గత ఏడాది కాఫీ తోటల్లో ఎంత ఆదాయం వచ్చిందని రైతును అడిగి తెలుసుకున్నారు. అలాగే గత సంవత్సరం మ్యాక్స్ సంస్థకు సరఫరా చేసిన కాఫీకి ఎంత ధర చెల్లించాలని రైతును అడిగి తెలుసుకున్నారు. ముందుగా రూ.43, అనంతరం మూడు రూపాయల బోనస్సు చెల్లించాలని రైతు వివరించారు. ఈ ఏడాది కాఫీ వాళ్లకు కిలో రూ.44కు మ్యాక్స్ సంస్థ చెల్లిస్తుందని మ్యాక్స్కు మాత్రమే కాఫీ పళ్ళను సరఫరా చేయాలని రైతులకు ప్రాజెక్ట్ అధికారి అభిషేక్ సూచించారు. గత సంవత్సరం కాఫీ మిరియాల సాగులో వచ్చిన ఆదాయాన్ని అడిగి తెలుసుకున్నారు. మిరియాలు కిలో రూ.500 నుండి రూ.600లకు విక్రయించామని రైతు చెప్పారు. ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వీ.ఎస్.ప్రభాకర్ రావు, ఎం.వెంకటేశ్వరరావు, ఏఈఓ అప్పలనాయుడు, కాఫీ ఫీల్డ్ కన్సల్టెంట్ లైజాన్ వర్కర్లు పాల్గొన్నారు.




## నిర్వాసితుల ఇండ్ల స్ట్రక్చర్ వాల్యుయేషన్లో లోపాలు ఉంటే రీ సర్వే చేయడం జరుగుతుంది..

కూనవరం, డిసెంబర్ 18, ప్రభాతవార్త



పోలవరం ప్రాజెక్ట్తో ముంపుకు గురి కానున్న కూనవరం పంచాయతీ పరిధి లోని ఇళ్లస్ట్రక్చర్ వెల్యుయేషన్లో లోపాలు ఉంటే మళ్ళీ తిరిగి రీ సర్వే చేయించడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భరత్ అన్నారు. కూనవరం మండలంలో బుధవారం రోజున ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పోలవరం నిర్వాసితులు తమ ఇళ్లకు స్ట్రక్చర్ వాల్యుయేషన్ లో తేడాల కారణంగా తక్కువగా ఇంటి విలువను నిర్ధారించారని, చింతూరులో ప్రాజెక్టు అధికారి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. వెంటనే స్పందించిన ప్రాజెక్టు అధికారి నేరుగా కూనవరం వచ్చి నిర్వాసితుల ఇండ్లను స్వయంగా పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా ముంపుకు గురికానున్న నిర్వాసితులతో మాట్లాడుతూ ఇండ్ల స్ట్రక్చర్ వాల్యుయేషన్లో తేడాలు వచ్చిన ఇండ్లను యజమానులు దరఖాస్తులు చేసుకుంటే మరల తిరిగి సర్వే చేయించడం జరుగుతుందని తెలిపారు.అలాగే సర్వే కాని ఇండ్లను కూడా సర్వే చేయించడం జరుగుతుందని వివరించారు. నిర్వాసితుల ఇండ్ల సర్వేతో పాటుగా చెట్లు, మరియు ఇతర కట్టడాలు వాల్యుయేషన్ పని కూడా ప్రారంభించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఆయన వెంట ఎస్డిసి అంబేద్కర్, డిఈపి ఆర్ రవితేజ, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు డా.దుద్దుకూరి వెంకయ్య, కొత్త రామ్మోహన్రావు తదితరులు పాల్గొన్నారు. కోతు లగుట్ట కేజీవీపీ స్కూల్ను సందర్శించి పరిసరాలను పరిశీలించి ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. విద్యార్థులతో కొంతసేపు ముచ్చటించి కష్టపడి చదివితే జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునని అన్నారు.పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలను సాధించేలా విద్యా ప్రమాణాలు పెరగాలి..

చింతూరు, డిసెంబర్ 18, ప్రభాతవార్త



ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యా ప్రమాణాలు పెంపొందించాలని చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ అన్నారు. బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచడం కోసం ప్రారంభించిన సంకల్పవ్ 2025 కార్యక్రమంలో భాగంగా, ఉచిత స్టడీ మెటీరియల్స్ను చింతూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఐటీడీఏ పీవో శ్రీ అపూర్వ భరత్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు పూర్తి ఏకాగ్రతతో చదువుకుని, ఈ పరీక్షలలో అద్భుత ఫలితాలు సాధించాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్డే

పాడేరు,డిసెంబర్18,ప్రభాతవార్త



పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం ద్వితీయ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు ప్రథమ సంవత్సర విద్యార్థిని విద్యార్థులకు వెల్కం పార్టీని బుదవారం ఘనంగా నిర్వహించారు. (ప్రెస్సెస్ డే) దీనిలో భాగంగా ముందుగా సరస్వతి విగ్రహానికి పూలమాలను వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ చిట్టిబ్బాయి, నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.శివయ్య, వైస్ ప్రిన్సిపల్ డా.టిఎన్ రసూల్, ఐక్యూఎస్సి కోఆర్డినేటర్ పి.కోటేశ్వరరావు, మాట్లాడుతూవిద్యార్థులు సీనియర్ జూనియర్ అనే తారతమ్యం లేకుండా జూనియర్స్ సీనియర్కి రెస్పెక్ట్ ఇస్తూ కళాశాలలో ప్రశాంతంగా చదువుని పూర్తి చేసి మీ గోల్ను సాధించేటట్లు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.కృష్ణ డిగ్రీ కాలేజీ కంప్యూటర్ లైబ్రరియన్ సాంబ మూర్తి ప్రసాద్, విద్యార్దులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## యూనియన్ సభ్యుడికి ఆర్థిక సహాయం

పాడేరు,డిసెంబర్18,ప్రభాతవార్త



అల్లూరి జిల్లా పాడేరు డివిజన్ శ్రీ మోద ఉమా నీలకంఠేశ్వర ఎలక్ట్రిషన్ అండ్ ప్లంబర్ అసోసియేషన్ సభ్యులైనటువంటి గుంట సింహాద్రి భార్య గత పది రోజుల క్రిందట అకాల మరణం పొందగా బుదవారం మరణించడంతో పెద్ద ఖర్మ కార్యక్రమంలో యూనియన్ సభ్యులందరూ పాల్గొని ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు, ప్రధాన కార్యదర్శి సందడి దామోదరం, డివిజన్ అధ్యక్షులు పొట్నూరు బబ్లు, సరమండ వరప్రసాద్, కులం దొర సత్యారావు, ఒలిబిరి బాలరాజు, కోర్ర రాజా, బోనంగి చంటిబాబు, అయ్యలి నరేంద్రనాథ్, పొట్నూరి శంకర్రావు, బద్నె రమేష్ బాబు, సాలెపు కొండబాబు, ఒలిబిరి సతీష్, తాంగుల శంకర్రావు, శోభ ప్రసాదరావు, ఉల్లి రాంబాబు, వెంకటరమణ, కొమ్ము సురేష్ కుమార్, సభ్యులు పాల్గొన్నారు.

## మూడు రోజులు వరికోతలు ఆపండి..



రాజవొమ్మంగి, డిసెంబరు 18, ప్రభాతవార్త

రాబోయే మూడు రోజులు వర్షాలు వచ్చే అవకాశం ఉన్న కారణంగా వరి కోతలను తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలని మండల వ్యవసాయాదికారి చక్రధర్ రైతులకు తెలియజేస్తున్నారు. మండలంలో శరభవరం, సూరంపాలెం, కింద్ర గ్రామాల్లో ఆయన క్షేత్రస్థాయిలో పొలాలను పరిశీలించారు. రైతులు ఆరబెట్టిన ధాన్యాలను చూసారు. వెంటనే ధాన్యంపై టార్పాలిన్ వేసి భద్రపర్చాలన్నారు. వర్షానికి తడవకుండా జాగ్రత్తలను పాటించి గిట్టుబాటు ధరను పొందాలని రైతులకు వివరించారు. ఈకార్యక్రమంలో ఏ. ఓ చక్రధర్, వ్యవసాయ సహాయకులు రాజేశ్వరి, రామరాజు, రైతులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుకు 121 ఫిర్యాదులు

పాడేరు, డిసెంబర్ 18, ప్రభాతవార్త

మండలంలోని బడిమెల గ్రామంలో బుధవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు 121 అర్జీలు వచ్చాయని పాడేరు తహసిల్దార్ వి.త్రినాధరావు నాయుడు చెప్పారు. భూ వివాదాలు, భూ ఆక్రమణలు, మ్యూటేషన్లపై అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. రెవిన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకొని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు, రెవిన్యూ సిబ్బంది, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

## జడ్పీ నిధులతో బోరు నిర్మాణం

గూడెంకొత్తవీధి, డిసెంబర్ 18, ప్రభాతవార్త

వార్త ప్రభావం



మండలంలో ఎర్రవరం గ్రామంలో త్రాగునీటి కష్టాలు తొలగనున్నాయి. ఇటీవల వార్త పత్రికలో ప్రచురితమైన ఎర్రవరం గ్రామంలో నీటి కష్టాలు అనే శీర్షికను స్పందించిన ప్రజా ప్రతినిధులు జడ్పీ నిధులతో బోరు నిర్మాణం చేపట్టి గ్రామస్తుల త్రాగునీటి కష్టాలకు చెక్ పెట్టారు. స్థానిక సర్పంచ్ కొర్ర సుభద్ర దగ్గరుండి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నీటిని వృధా చేయకుండా అవసరాల మేరకే వాడుకోవాలని గ్రామస్తులకు సూచించారు. త్రాగునీటి కష్టాలకు చెక్ పెట్టేందుకు బోర్ల నిర్మాణం చేపడుతున్నామని ఆమె అన్నారు. పంచాయితీ ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటామని సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలన్నారు. వార్డు మెంబర్ రాజేశ్వరి, వైసిపి సీలియా నాయకులు అరికట్ల ఆంజనేయులు, కృపానందం గ్రామస్తులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## గిరిశిఖర గ్రామాలను సందర్శించిన కలెక్టర్

**మక్కువ, డిసెంబర్ 18 ప్రభాతవార్త**



మండలంలోని పనసభద్ర పంచాయతీ పరిధిలో బాగుజోల గిరిజన గ్రామాన్ని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎస్పీ మాధవరెడ్డిలు బుధవారం సాయంత్రం జిల్లా యంత్రాంగంతో సందర్శించారు. సిరివర గ్రామానికి వెళ్ళి రహదారిని పరిశీలించారు. అనంతరం బాగుజాల, సిరివర, చిలకమండంగి తదితర గిరిజన గ్రామాల ప్రజలతో మమేకమయ్యారు. బాగుజోల గ్రామంలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్లను అందరూ వినియోగించుకోవాలని సూచించారు. అలాగే గ్రామంలో అన్ని కుటుంబాలకు వెంటనే మరుగుదొడ్లు మంజూరు చేయమని ఎంపిడివో డిడి స్వరూపరాణిని ఆదేశించారు. డిఆర్‌డిఎ పిడి సత్యం నాయుడుతో మాట్లాడుతూ గిరిజనులకు అవసరమైన వందన వికాస్‌కేంద్రాలను, రాయితీపై గొర్రె పిల్లలకు రుణాలను అందించాలని ఆదేశించారు. చినమేరంగి, సిరివర గ్రామస్తులు రహదారులు సౌకర్యం కల్పించాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. రహదారులు ఉంటే అనారోగ్యాలు పడిన ఆసుపత్రులు చేరేందుకు అవకాశం ఉంటుందని కలెక్టర్‌కు కోరారు. నిలువ చేసిన మాంసాన్ని తినకూడదన్నారు. సిగ్నల్స్ లేవని పాఠశాల భవనం దెబ్బతిందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళగా త్వరలోనే సమస్యకు పరిష్కారం చూపుతారని వారితో అన్నారు. డిఆర్ఓ హేమలత, ఫారెస్టు రేంజర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.గోపాలరావు నాయుడు, తహశీల్దార్ షేక్ ఇబ్రహీం, పోలీస్ సిబ్బంది తదితర శాఖాధికారులు పాల్గొన్నారు.

### డిప్యూటీ సీఎం పర్యటన ఇక్కడేనా?

రాష్ట్ర డిప్యూ ్యటీ సీఎం పవన్‌కల్యాన్ ఒకటి రెండు రోజులలో జిల్లాలో పర్యటిస్తున్నట్లు తెలిసింది. మక్కువ మంలంలో గిరిశిఖర గ్రామాలను సందర్శించే అవకాశం ఉందని తెలిసింది. అందులో భాగంగానే బుధవారం జిల్లా కలెక్టర్, ఎస్పీ బాగుజోల, సిరివర రహదారులను పరిశీలించారు. పర్యటనలో భద్రత విషయాలను పరిశీలించి సురక్షిత ప్రాంతాలను ఎంపిక చేసినట్లు తెలిసింది. అలాగే డిప్యూటీ సీఎం వచ్చి పోయేందుకు హెలిప్యాడ్‌లను ఎర్ర సామంతవలస, పార్వతీపురం మండల వెంకంపేట పరిసరాలలో స్థలాలను పరిశీలిచినట్లు కూడా తెలియవచ్చింది. ఈ నెల 20,21 తేదీల్లో డిప్యూటీ సీఎం పర్యటన ఉండబోతుందని అధికార వర్గాల బోగట్ట.

## మరణించినా... అతని నేత్రాలు సజీవం

**చీపురుపల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త**



కళ్లలేవని నీకు కలత వద్దమ్మా తన కళ్లతో జగతిని చూపిస్తాడోయొమ్మ అంటూ ఓ సినీ గేయ రచయిత రాసిన పాట అక్షర సత్యంలా జీవంపోస్తూ ఆ పాటలో ప్రతి పదానికి అర్థం తెలిసేలా చీపురుపల్లి ప్రాంతంలో ప్రతి ఒక్కరూ చైతన్యవంతులై స్వచ్ఛంద అవయదాన కార్యక్రమాలకు ముందుకు వస్తున్నారు. ఇదే కోవలో చీపురుపల్లి పట్టణంలోని జి.ఆగ్రహారానికి చెందిన లంక మల్లి ఆదిబాబు (84) అనే రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి 8 పదుల వయస్సులో బుధవారం నాడు మృతి చెందాడు. గతంలో చీపురుపల్లికి చంఎదిన మోనవీహిత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా స్వచ్ఛంద అవయదానాలు క్యాక్రమం పైన అవగాహన కల్పించిన స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బి.వి.గోవిందరాజులు నింపిన స్ఫూర్తితో బుధవారం నాడు మరణించిన ఆదిబాబు నేత్రాలను దానం చేయాలని కుటుంబ సభ్యులు నిర్ణయించుకుని రెడ్‌క్రాస్ కోఆర్డినేటర్ బి.వి గోవిందరాజులుకి మృతుని కుమారుడు శ్రీనివాస్ రెడ్‌క్రాస్ చైర్మన్ జగన్మోహనరావుకి ఆదిబాబు తెలియజేశారు. ఆయన నేత్రాలను సేకరించి ఎల్.వి ప్రసాద్ నేత్ర సేకరణ కేంద్రానికి అందజేశారు. నేత్ర దానం చేయాలనుకునే వారు 7842699321 నెంబర్‌కు కాల్ చేయాలని ఈ సందర్భంగా గోవిందరాజులు కోరారు.

## ఇటు రాజకీయాల్లోనూ అటు క్రీడల్లోను రాణిస్తున్న టూరిజం డైరెక్టర్

**శృంగవరపుకోట, డిసెంబర్ 18 ప్రభాతవార్త**



ఇటు రాజకీయాల్లోనూ అటు క్రీడల్లోనూ రాణించడం ఒకరకంగా అసాధ్యమే అంటారు. ఎందుకంటే రాజకీయాల్లో ఉండగా ఎప్పుడూ ప్రజలతో మమేకమవ్వాలి తీరిక దొరకడం కష్టం అయితే పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని పెద్దలు చెబుతారు. అదేవిధంగా ఆ సాధ్యాన్ని సుసాధ్యం అని నిరూపించారు. రాష్ట్ర టూరిజం శాఖ డైరెక్టర్ ఎస్.కోట వైస్ ఎంపిపి ఇందుకూరి సుధారాజు ఆమె ఎవరో కాదు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ రఘురాజుకు స్వయాన సతీమణి ఆమె గతంలో ఎన్నోసార్లు రాష్ట్ర స్థాయి మాస్టర్స ్ అథెటిక్స్ పోటీలలో పాల్గొని చాలా బహుమతులు అందుకున్నారు. ఇటీవల గుడివాడలో జరిగిన 44వ రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలలో సుధారాజు పాల్గొని బంగారు పతకాలు సాదించారు. జావిలిన్‌త్రో, షాట్‌పుట్, డిస్కోత్రోలో మంచి ప్రతిభను కనబరించి ఆమె బంగారు పతకాలు అందుకున్నారు. ఇక ఫిబ్రవరిలో రాజస్తాన్‌లో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో సుధారాజు పాల్గొనున్నారు. సుధారాజు చదువుకున్న రోజుల్లో క్రీడల పట్ల ఎక్కువగా మొగ్గు చూపేవారని సమాచారం అలాగే కాలేజిలో నిర్వహించిన క్రీడా పోటీల్లో ఆమె పాల్గొని మంచి ప్రతిభను చాటారని అప్పుడే అనేక బహుమతులు అందుకున్నట్లు తెలుస్తుంది. ఈ విధంగా ఆమెకు క్రీడల్లో మంచి నైపుణ ్యం ఉన్నట్లు తెలుస్తుంది. మొత్తం మీద సుధారాజు తరచూ మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంటూ రాష్ట్రస్థాయిలో మంచి పేరు ప్రఖ్యాతలు సాధించడం అలాగే జిల్లా పేరును నిలబెట్టడం గర్వకారణమనే చెప్పకతప్పదు. ఇక రాజకీయాల విషయానికొస్తే సుధారాజు ఎస్.కోట వైస్ ఎంపిపిగా కొనసాగుతూ ఇటీవల కూటమి ప్రభుత్వం రాష్ట్ర టూరిజం శాఖ డైరెక్టర్ తరుచూ మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంటూ రాష్ట్రస్థాయిలో మంచి పేరు ప్రఖ్యాతలు సాధించడం అలాగే జల్లా పేరును నిలబెట్టడం గర్వకారణమనే చెప్పకతప్పదు. మొత్తం మీద అసాద్యం అనే పదానికి సుసాధ్యమని నిరూపిస్తూ సుధారాజు ఇటు రాజకయాల్లోనూ అటు క్రీడల్లోనూ బాగా రాణిస్తూ ముఖ్యంగా మహిళా క్రీడాకారులకు ఆమె ఆదర్శంగా నిలుస్తున్నారు.

## ఫోర్జరీ సంతకం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**దత్తిరాజేరు, డిసెంబర్ 18 ప్రభాతవార్త**



ఫోర్జరీ సంతకం పెట్టిన ఉపాధి హామీ క్షేత్ర సహాయకురాలు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని టి.బూర్జువలస గ్రామ సర్పంచ్ మంత్రి క్రాంతి కుమార్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లతో కలిసి ఎంపిడివోకి బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లతో కలిసి ఎంపిడివోకి బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లతో కలిసి ఎంపిడివోకి బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకర్లతో సర్పంచ్ మాట్లాడుతూ మా గ్రామంలో గత నెల ఆగస్టు తేదీన గ్రా పంచాయతీ అభివృద్ధి పనులకు అధికారుల సమక్షంలో గ్రామసభ తీర్మానం పొందుపరిచి ఉన్నారు. నాకు తెలియకుండా మా గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్, అధిఆరులు మరో అదనంగా 12 వర్కులకు నా సంతకం లేకుండా నా సంతకాన్ని వాళ్లే పెట్టేసి తీర్మానం చేసి ఇంజనీరింగ్ అధికారులతో కుమ్మక్కై పనులు మంజూరు చేసుకుని మా గ్రామంలో పనులు ప్రారంభించారు. దొంగ సంతకాలతో చేసిన పనులు నిలుపుదల చేయాలని అధికారులను కోరారు. ఫోర్జరీ చేసిన సిబ్బందిపై తగు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రంభ చంద్రశేఖర్ నేరడబిల్లి గురునాయుడు, మజ్జి అప్పలనాయుడు శంకరరావు పాల్గొన్నారు.

## సిఐట్ బి.తిరుపతిరావుకి అవార్డు



**కురుపాం, డిసెంబర్ 18 ప్రభాతవార్త**

మన్యం జిల్లాలో పోలీస్‌శాఖలో మంచి పనితనం చూపినందుకు జిల్లా ఎస్పీ మాదవరెడ్డి చేతుల మీదుగా చినమేరంగి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తిరుపతిరావు అవార్డును తీసుకున్నారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక జిల్లాల్లో మంచి ఫలితం చూపించిన పోలీసువారికి కమ్యూనికేషన్ డిస్క 22 బ్రాంజ్ మెడల్‌గా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తిరుపతిరావు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బ్రాంజ్ మెడల్ నాలో ఉత్సాహాన్ని అంకిత భావాన్ని ఇంకా బాగా ఇన్వెస్టిగేషన్ చేసి పేరు తెచ్చుకోవాలన్న పట్టుదలను పంచాయతీ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తిరుపతి అన్నారు.

## అంబేడ్కర్ గురుకులానికి ట్రిబుల్ ఐటి మంజూరు

**చీపురుపల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త**



చీపురుపల్లిలో గల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురకుల పాఠశాల ప్రిన్సిపల్ ఎ.రాణిశ్రీ అన్నారు. బుధవారం చీపురు పల్లిలో ఆమె విలేకర్లతో మాట్లాడారు. బాలికలకు సంబందించిన ట్రిపుల్ ఐటి తరగతులు నిర్వహణకు ఇప్పటికే అనుమతులు మంజూరయ్యా యన్నారు. నిర్వహణకు సంబందించి ప్రభుత్వం నుంచి నిర్దేశిత ఆదేశాలు రావాల్సి ఉందని ఈ సందర్భంగా ఆమె వివరించారు. ప్రస్తుతం పాఠశాలలో ఐదోతరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు సుమారు 600 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తుండగా అదనంగా ట్రిబుల్‌ఐటి మంజూరు కావడం విద్యార్థులకు సదవకాశమేనన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులంతా వినియోగించుకోవాలన్నారు. పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం ప్రభుత్వం నుంచి అనుమతులు కూడా లభించాయని ఆమె వివరించారు.

## శ్రీశ్రీశ్రీ బంగారమ్మ తల్లికి రెండు కేజీల వెండి కిరీటం



**సాలూరు, డిసెంబర్ 18 ప్రభాతవార్త**

సాలూరు పట్టణానికి మొట్టమొదటి ఎమ్మెల్యే అల్లు ఎరుకునాయుడు కుటుంబానికి చెందిన ఆయన సోదరుడు అల్లు అప్పలస్వామి కుమారుడు అయిన అల్లు శ్రీనివాసరావు దంపతులు స్వయంగా తయారు చేయించిన వెండి కిరిటాన్ని బంగారమ్మ కాలనీలో వెలిసిన శ్రీ బంగారమ్మ తల్లి అమ్మవారికి ధరింపజేశారు. బుధవారం ఉదయం ఆ దంపతులు బంగారమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అల్లు శ్రీనివాసరావు దంపతులు ఆలయానికి వచ్చిన భక్తులకు పులిహోర చక్రపొంగలి అమ్మవారి ప్రసాదాన్ని పంచిపెట్టారు. ఆయన మాట్లాడుతూ శ్రీ శ్యామలాంబ అమ్మవారు తమ వంశానికి చెందిన సొంత ఆడపిల్ల అని 2025 మే నెలలో 18,19,20 తేదీల్లో అమ్మ పండుగ రంగ రంగ వైభవంగా జరుపుతామని తెలిపారు. అంతేకాకుండా శ్రీ శ్యామలాంబ అమ్మవారి అక్క చెల్లెలు అయిన శ్రీ ముత్యాలమ్మ దేశమ్మ, కొత్తమ్మ అలాగే బంగారమ్మ తల్లికి పసుపు కుంకుమలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించామని తెలిపారు. ఈ వంశానికి చెందిన అల్లు శ్యామ్‌కుమార్ ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు బాలి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన డిఎస్పీ రాఘువులు

**గరివిడి, డిసెంబర్ 18 ప్రభాతవార్త :**



స్థానిక పోలీస్టేషన్‌లో చీపురుపల్లి డిఎస్పీ సూరాడ రాఘవులు బుధవారం సందర్శించి రికార్డులు స్టేషన్ ప్రాంగణాన్ని పరిశీలించారు. స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటి పచ్చదనానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గరివిడి ఎస్.ఐ లోకేష్, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులకు అందుబాటులో ఉండాలి



**పాచిపెంట, డిసెంబర్ 18 ప్రభాతవార్త**

రెండు రోజుల పాటు వర్షం పడే అవకాశాలు ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని వరి కోతలు వాయిదా వేసుకోవాలని వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు అన్నారు. చెరుకుపల్లి, అమ్మవలస గ్రామాలలో వరి నూర్పులను పరిశీలించి రైతులకు రెండు రోజులు పాటు కురిసే వర్షాలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు జారీ చేశారు. వరి కోతలు వాయిదా వేసుకోవాలని కోతలు కోసినవి కుప్పలు వేసి కప్పుకోవాలని తెలిపారు. గ్రామ వ్యవసాయ సహాయకులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని రానున్న వర్షాలపై రైతులకు తెలియజేయాలని సూచించారు. వరి కోసిన దాన్యం రోడ్లపై ఉంచకూడదని అత్యవసర పరిస్థితుల్లో జాయింట్ కలెక్టర్ ద్వారా వచ్చిన 20టార్పలిన్‌లను వినియోగించుకోవాలని సూచించారు. ఎక్కడైనా దాన్యాం నిల్వలు ఉన్నట్లయితే వెంటనే ట్రక ఫీట్లు చేసి మిల్లులకు పంపించాలని సూచించారు. మొక్కజొన్న పంటకు నీరు పోయేందుకు సదుపాయం కల్పించాలని రైతులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మోహన్ కృష్ణ పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్రలో మొట్టమొదటిసారిగా గిర్‌జాతి ఆడదూడ జననం

**రామభద్రపురం, డిసెంబర్ 18 ప్రభాతవార్త**



పశుగణాభివృద్ధి సంస్థ జాతీయ కామధేను ప్రాజెక్టు చింతలదీవిలో మేలుజాతి సాహివాల్, గిర్ ఒంగోలు ఆవు నుంచి అండాల సేకరించి వాటిని ఇన్విట్రో ఫెర్టిలైజేషన్ ద్వారా మేలు జాతి అంబోతు వీర్యంతో ఫలదీకరణ చేసి ఏడు రోజులు ప్రయోగశాలలో శాస్రీయ విధానంలో పిండాలుగా మార్చి దృవనత్రజనిలో భద్రపరుస్తారు. క్షేత్రస్థాయిలో ఆవు ఎదకు వచ్చిన ఏడోరోజు భద్రపరిచిన పిండాన్ని ఎంపిక చేసిన ఆవులో ప్రవేశపెట్టి మేలు జాతి పశు సంపదను ఉత్పత్తి్ చేస్తారు. ఈ ప్రక్రియ అనుసరించి విజయనగరం జిల్లా ఆరికతోట పశువైద్యుడు డాక్టర్ సురేష్ రామభద్రపురం మండలంలో జగన్నాథపురం గ్రామంలో ఈ ఏడాది మార్చి 9వ తేదీన గిర్ ఆవు జాతి పిండాన్ని స్థానికంగా ఎంపిక చేసిన ఒక సంకరజాతి ఆవులో ప్రవేశపెట్టారు. ఈ విధంగా పిండాన్ని ప్రవేశ పెట్టిన ఆవు డిసెంబర్ 15తేదీన ఒక ఆరోగ్య వంతమైన గిర్ జాతి ఆడ పెయ్యికు జన్మనిచ్చింది. ఉత్తరాంధ్రలో విజయనగరం జిల్లాలో మొట్టమొదటి సారిగా విజయవంతంగా పిండ గర్బదారన ప్రక్రియ ద్వారా గిర్‌జాతి ఆడ దూడ జన్మనివ్వడం జిల్లాకు గర్వకారణమని జిల్లా సంయుక్త సంచాలకులు పశుసంవర్ధశాఖ పేర్కొన్నారు. ఈ దూడ ఆరోగ్య పరిస్థితిని చూసేందుకు పశు జిల్లా సంయుక్త సంచాలకు డాక్టర్ వి.రమణ వచ్చారు. ఈ ప్రక్రియను అందరూ వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్య్కరమంలో డాక్టర్ రాధాకృష్ణ, కార్యనిర్వహణ అధికారి, డిఎల్‌డిఎ, డాక్టర్ ఎల .విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## కిశోర బాలికల జీవితాలపై సరైన నిర్ణయాలు


**మెరకముడిదాం, డిసెంబర్ 18 ప్రభాతవార్త**



కౌమర దశలో ఉన్న కిశోరి బాలికలు వారి జీవితాలపై సరైన ఎంపికలు, నిర్ణయాలు తీసుకునే విధంగా తయారు చేసే బాధ్యత మనందరిపై ఉందని, ముఖ్యంగా అంగన్వాడీ సిబ్బంది పైన ఉందని మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి జి.బాస్కరరావు కూడా అన్నారు. బుధవారం మండల కార్యాలయంలో గల సమావేశం భవనం నందు ఎంపిడివో ఆధ్వర్యంలో మండలస్థాయి కిశోరి వికాసంపై ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఒక్కరోజు మండలస్థాయి శిక్షకుల శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి మాట్లాడుతూ 15 ఏళ్ళ నుంచి 19 ఏళ్ల వరకు గల బడిబయట పిల్లలను గుర్తించి వారిని గ్రూపులుగా ఏర్పాటు చేయాలన్నారు. వీటిపై చర్చించి ఎలాంటి కార్యక్రమాలు చేయాలో వారికి నేర్పించాలన్నారు. కౌమరదశ పథకాలు, కార్యక్రమాలపై వీరికి పూర్తి అవగాహన కల్పించాలని అన్నారు. బాల్య వివాహాలు తదితర అంశాలపై వీరికి పూర్తి అవగాహన ఉండేలా తయారు చేయాలన్నారు. ఈ శిక్షణ కార్య్కమంలో పాల్గొన్న స్త్రీ, సంక్షేమ శాఖ ప్రాజెక్టు అధికారిణి ఎం.రాజేశ్వరి మాట్లాడుతూ బాల్య వివాహ రహిత సమాజాన్ని నిర్మించడానికి అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు టి.శ్రీదేవి, జె.లక్ష్మి, నాగమణి, మంగలతో పాటు మండలస్థాయి అధికారులు, విఆర్‌ఒలు, కార్యదర్శులు ఉపాధ్యాయులు, ఎఎన్‌ఎంలు, మహిళా సంరక్షణా కార్యదర్శులు, అంగన్వాడీ కార్యకర్తలు ఎన్జీవో ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.

## కొండగుంపాంలో రక్తదాన శిబిరం నిర్వహణ


**నెల్లిమర్ల, డిసెంబరు 18 ప్రభాతవార్త :**



మండలంలోని కొండగుంపాంగ్రామంలో బుధవారం ఆ గ్రామానికి చెందిన పతివాడ రాంబాబు ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని తన తనయుడు స్వర్గీయ పతివాడ జశ ్వంత్ కార్తీక నాయుడు సా ్మరకార్థం నిర్వహించినట్లు రాంబాబు తెలిపారు. ఈ శిబిరానికి మిమ్స్ జనరల్ ఆసుపత్రి వైద్యులు హాజరై రక్త సేకరణ చేశారు. సుమారు 36 మంది యువకులు ఈ శిబిరానికి హాజరై రక్తదానం చేశారు. అలాగే గ్రామస్తులకు ఉచిత రక్తపరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో రాంబాబుతో పాటు గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే

**లక్కవరపుకోట, డిసెంబర్ 18 ప్రభాతవార్త**



గ్రామాలలో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరిచే భూ తగాదాలు లేకుండా చేసే ఉద్దేశ్యంతో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెలే ్య కోళ్ళ లలిత కుమారి అన్నారు. బుధవారం రంగరాయపురం గ్రామంలో జరిగిన సదస్సులో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం ఇతర సమస్యలు పరిష్కరించే దిశగా ముందుకు అడుగులు వేస్తుందని గత ప్రభుత్వం ప్రజల భూమి హక్కులను కాలరాసి చట్టాలను చేస్తే టీడీపీ కూటమి ప్రభుత్వం మాత్రం రైతుల భూ సమస్యలు పరిష్కరించి వారి హక్కులను కాపాడే ప్రయత్నం చేస్తుందని ప్రజలు ఈ విషయం గమనించాలన్నారు. ఈ సదస్సులో రంగారాయపురం నుంచి పది నుంచి వెంకన్నపాలెం 14 ఆర్జీలు వచ్చాయని వాటిని పరిశీలించి పరిష్కరిస్తామని తహశీల్దార్ ప్రసాదరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి మాణిక్యాల నాయుడు ఎంఈఒ కూర్మారావు మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు, సర్పంచ్ రామలక్ష్మి జగ్గన్న దొర, మల్లునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## టార్పన్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**విజయనగరం, డిసెంబర్ 18 ప్రభాతవార్త ప్రతినిధి**



ప్రస్తుత వర్షాలు కురుస్తున్నందున రైతులు పండించిన ధాన్యం తడవకుండా ఉండేందుకు ప్రభుత్వం అందజేస్తున్న టార్పాన్‌లను బుధవారం రాకోడు గ్రామంలో రైతులకు విజయనగరం ఎమ్మెల్యే పి.అదితి విజయలక్ష్మి గజపతిరాజు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

## క్షయవ్యాధిని నిర్మూలిద్దాం



**శృంగవరపుకోట, డిసెంబర్ 18 ప్రభాతవార్త**

క్షయవ్యాధి నిర్మూలిద్దామంటూ మండలంలోని గోపాలపల్లి గ్రామంలో జాతీయ క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కొట్టాం పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ హారిక డాక్టర్ లావణ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమ ంలో గ్రామ సచివాలయం పరిధిలో దగ్గు, కఫం, జ్వరం, బరువు తగ్గుట, ఆకలి తగ్గుట ఆయాసం రక్తపు జీరలు పడిన వారు అలాగే పొగాకు అలవాటు మధుమేహం హెచ్ఐ టీబ ఉన్నవారిపై దృష్టి పెట్టి పరీక్షలు నిర్వహించారు. వంద రోజుల పాటు టీబీ ఎలిమిన్ పోగ్రాం నిర్వహించామని వైద్యాదికారులు హరిక, లావణ్యలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ బి.శ్రీనివాస్ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులు

**రామభద్రపురం, డిసెంబర్ 18 ప్రభాతవార్త**



మండల పరిదిలో విజయవంతంగా రెవెన్యూ సదస్సులు కొనసాగుతున్నాయి. బుధవారం ఉదయం రామబద్రపురం గ్రామంలో మండల తహశీల్దార్ ఆకుల సులోచన రాణి ఆధ్వర ్యంలోటీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహఖ కార్యదర్శి చింతల రామకృష్ణ ఆధ్వర్యంఒ సదస్సు నిర్వహించి ఫిర్యాదులు స్వీకరించి చిన్న చిన్న భూ సమస్యలను అక్కడడక్కడ పరిష్కారం చేసి ముఖ్యంగా తల్లిదండ్రులు చనిపోయిన భూమి వివరాలు అలాగే సర్వే నెంబర్లు తప్పు పడటం వంటి రైతులు నుంచి దరఖాస్తులు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఒలు, అసిస్టెంట్ సర్వేయర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్ మృతి

**మక్కువ, డిసెంబర్ 18 ప్రభాతవార్త**

మండలంలోని పనసభద్ర పంచాయతీ పరిధిలో బంద మండంగి అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న దిమ్మిడి పెంటమ్మ అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఆమె మృతి పట్ల తోటి సిబ్బంది దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## పంచాయతీల్లో సుస్థిర అభివృద్ధిపై ముగిసిన శిక్షణ

**గరివిడి, డిసెంబర్ 18 ప్రభాతవార్త**



గ్రామ పంచాయతీల్లో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల నెరవేర్చేందుకు గాను మండల పరిషత్ కార్యాలయంలో రెండు రోజులు పాటు ఈవోపిఆర్‌డి ఎల్.పుష్పాంజలి ఆధ్వర్యంలో జరిగిన శిక్షణా తరగతులు విజయవతంగా ముగిశాయి. ఈ నెల 16,17 తేదీల్లో మండలంలో గల 30 పంచాయతీలకు చెందిన సర్పంచ్‌లు, 23 గ్రామ సచివాలయ సిబ్బందికి నిర్వహించిన శిక్షణలో పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలుకి సంబందించి దిశా నిర్దేశం చేశారు. ఎంపిడివో సుబ్రహ్మణ్యం మండల పరిపాలన అధికారి గవర మధుసూధనరావు, విస్తరణాధికారి పుష్పాంజలి తదితరులు రెండురోజుల శిఒణలో అనేక అంశాలు వివరించారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**నెల్లిమర్ల, డిసెంబరు 18 ప్రభాతవార్త**




గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు, ప్రధానంగా భూయజమానులు సద్వినియోగం చేసుకోవాలని మండల నోడల్ అదికారి ,గృహ నిర్మాణ శాఖ జిల్లా పి.డి పి.కూర్మినాయుడు అన్నారు. మండలంలోని ఒమ్మి గ్రామంలో బుధవారం రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో ముందుగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సదస్సులో నోడల్ అధికారి కూర్మినాయుడు మాట్లాడుతూ భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ఈ సదస్సులు దోహదపడతాయని అన్నారు. సమస్యలకు సంబంధించి తమకు వినతులు అందజేస్తే పరిష్కార చర్యలు చపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు అంబళ్ల అప్పలనాయుడు, టిడిపి నాయకులు దన్నాన రామ్మూర్తి, రెడ్డి నారాయణరావు, రెడ్డి సత్యం,మండల సర్వేయర్ టి.దివ్య మానస,ెఆర్ఐ వేణుగోపాల్, విఆర్ఓ మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రదాన లక్ష్యం




**చీపురుపల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త**

రైతు సంక్షేమ అభివృద్ధి ప్రదాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం కృషి జరుపుతుందని చీపురుపల్లి తహశీల్దార్ ఎం.రాజారావు అన్నారు. మీ భూమి మీ హక్కు నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన గ్రామ రెవెన్యూ సదస్సులో భాగంగా బుధవారం నాడు చీపురుపల్లి మంలం నడిపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హాజరై రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. మీ భూమి మీ హక్కు నినాదంతో ప్రజలు భూముల రక్షణ కల్పించే విధంగా ల్యాండ్ గ్రాఫింగ్ యాక్ట్ 2024ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. దీనిలో భాగంగానే గ్రాసదస్సులు నిర్వహించి గ్రామాలు వారిగా భూ సమస్యలపైన రైతులు నుంచి ఫిర్యాదులను స్వీకరిస్తున్నామన్నారు. భూ సమస్యపైన బాధిత రైతులు ప్రభుత్వం చుట్టూ తిరగకుండా ప్రభుత్వమే ప్రజల వద్దకు వచ్చి వారి సమస్యలను తెలుసుకుని కార్యక్రమంలో భాగంగా పరిష్కారం చేపడతామన్నారు. భూమి కొలతల్లో తేడాలు సర్వే నెంబర్లులో మార్పులు వారసత్వం పేర్లు నమోదు సరిహద్దు సమస ్యలుఎ తేడాలు ఏవైనా ఉంటే ఈ గ్రామ సభలో రైతులు ఫిర్యాదులు చేయాలని ఆయన రైతులకు వివరించారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామ్‌కుమార్ విఆర్‌వో అప్పారావు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గ ఆలయానికి సైకిల్ యాత్ర చేపట్టిన దీక్షాధారులు

**నెల్లిమర్ల, డిసెంబరు 18 ప్రభాతవార్త**



నెల్లిమర్ల మండలానికి చెందిన ఇద్దరు భవానీ దీక్షాధారులు విజయవాడ కనకదుర్గ ఆలయానికి సైకిల్ యాత్ర చేపట్టారు. మండలంలోని ఒమ్మి గ్రామానికి చెందిన అంబళ్ల అప్పలనాయుడు, అలుగోలు గ్రామానికి చెందిన కోరాడ గోవర్ధన్ ఇద్దరు స్నేహితులు. వీరిద్దరు 41 రోజుల భవానీ మాల దీక్షను స్వీకరించారు. దీక్షా కాలం పూర్తవడంతో వీరిద్దరు బుధవారం ఒమ్మి నుంచి సైకిల్ యాత్ర ప్రారంభించారు. వీరిని ఆయా గ్రామాల గ్రామ పెద్దలు, పలువురు దీక్షాధారులు అభినందించారు.

# శ్రీకాకుళం వార్త



## వినియోగదారుల హక్కులపై అవగాహన



**హిరమండలం, డిసెంబర్ 18 ప్రభాతవార్త**

స్థానిక శ్రీరామేశ్వరి డిగ్రీ కళాశాల, శ్రీరామ జూనియర్ కళాశాల విద్యార్థులకు బుధవారం జాతీయ వినియోగదారుల అధ్యక్షులు ఏవి సురేష్ వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మోసపూరిత ప్రకటనపై జాగ్రత్త వహించాలని, మనం తీసుకునే ప్రతి వస్తువు నాణ్యతను పరిశీలించాలని, ప్రతి వినియోగదారుడు తన వస్తువులను తీసుకునేటప్పుడు ఖచ్చితంగా రసీదును పొందాలని, అలా పొందినప్పుడే వినియోగదారులకు హక్కులనేవి వర్తిస్తాయని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులచే వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పిస్తూ ప్రమాణం చేయించారు. విద్యార్థులతో ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశా కరస్పాండెంట్ ఆర్.గోపాలరావు మాస్టారు, హిరమండల శ్రీసత్యసాయి సేవా సంస్థల జోనల్ కన్వీనర్ సురేష్, కళాశాల ఏఓ జి.సురేష్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గజపతిరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శాంతారావు, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## మహిళా ఉపాధ్యాయిని పరామర్శించిన ఎంపీపీ

**కవిటి, డిసెంబర్ 18 ప్రభాతవార్త**



మండలంలోని బైరిపురం గ్రామానికి చెందిన మహిళా ఉపాధ్యాయురాలు భారతిపై బంగారాన్ని దోచుకునే క్రమంలో గుర్తు తెలియని అగంతకుడు దాడి చేయడంతో ఆమె తీవ్రంగా గాయపడింది. విషయం తెలుసుకున్న స్థానిక ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్ బుధవారం మమిళా ఉపాధ్యాయిని స్వగ్రామైన బైరిపురం గ్రామానికి చేరుకుని ఉపాధ్యాయురాలు భారతిని పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని అన్నారు. ఉద్దాన ప్రాంతంలో ఇటువంటి ఘటన జరగడం బాధాకరమని ఈ ఘటనతో ఉద్దాన ప్రాంతమంతా ఒక్కసారిగా ఉలిక్కిపడిందని, పోలీసులు అప్రమత్తంగా ఉండి ఇటువంటివి జరగకుండా చూడాలని అన్నారు. పరామర్శించిన వారిలో ఎంపీపీతో పాటు మాజీ ఏఎంసి వైస్‌చైర్మన్ యలమంచి నీలయ్య, ఎంపీటీసీ ప్రతినిధి పిరియా ఆనంద్, ఎన్ని అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో రెవెన్యూ సదస్సులు



**సంతకవిటి, డిసెంబర్ 18 ప్రభాతవార్త**

మండలంలో బుధవారం గోవిందపురం, ముకుందపురం గ్రామాల్లో రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలు తహశీల్దార్ బి.సత్యం గ్రామాల్లో పరిష్కారం కాని భూసమస్యలు ప్రభుత్వం పరిష్కారం చేసేందుకు కృషి చేస్తుందన్నారు. గ్రామాల్లో ఉండే రైతులందరూ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భూపట్టాల్లో గాని ఎటువంటి తేడా ఉన్న ఒకరు భూమిపై ఒకరిపై మారి ఉన్న దాన్ని సరి చేస్తారని సూచించారు. అనంతరం ప్రజల నుంచి వచ్చే సమస్యలను వినతిపత్రాలను తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి.సత్యం, డిటి, ఆర్ఐ కృపారావు, కంప్యూటర్ ఆపరేటర్లు, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చెరువును తలపిస్తున్న పాలకొండ రహదారి



**రాజాం, డిసెంబర్ 18 ప్రభాతవార్త**

రాజాం నుంచి పాలకొండ వెళ్లే రహదారులు చాలా దయానియా పరిస్థితుల్లో ఉన్నాయి. రహదారులు విస్తీర్ణపనులు చేపడుతున్నప్పటికీ పురోగతి కనిపిం చడం లేదు. ఈ నేపథ్యంలో డోలపేట సమీపంలో రహదారులు, చెరువులను తలపిస్తున్నట్లుగా మారడంతో వాహన చోదకులు నానా అవస్థలు పడక తప్పడం లేదు. కనీసం ఈ రహదారులపై అధికారులు దృష్టి సారించకపోవడం అయోమయానికి గురి కాక తప్పడం లేదు.

## సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలి



**సంతకవిటి, డిసెంబర్ 18 ప్రభాతవార్త**

మండలంలో బుధవారం సర్పంచ్‌లకు విస్తరణ అభివృద్ధి కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఎస్ నుంచి శిక్షణకు వచ్చిన రాజేష్ మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు అవసరమైన ప్రణాళికలను సర్పంచ్‌లు, కార్యదర్శులు సిద్ధం చేసుకోవాలని సూచించాఉ. తొమ్మిది రంగాల్లో పంచాయతీలో అభివృద్ధి సాధించాలంటే ఆయా అంశాలకు సంబంధించి ప్రణాళికలను సుస్తీతంగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమం ఏపిఎం దరికుమార్, టిఓటిలు మోహన్, సత్యనారాయణ, సర్పంచ్‌లు గట్టి భానురావు, రవీంద్ర, బత్తుల జ్యోతి, పంచాయతీ కార్యదర్శులు రామారావు, మణికుమార్, దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.

## సంతబొమ్మాళిలో ఘనంగా 'రామన్న' జన్మదిన వేడుకలు

**సంతబొమ్మాళి, డిసెంబర్ 18 ప్రభాతవార్త**



కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు (రామన్న) జన్మదిన వేడుకలు సంతబొమ్మాళిలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మండలం నలుమూలల నుంచి తెలుగుదేశం తమ్ముళ్లు సంతబొమ్మాళి చేరుకుని స్థానిక పంచముఖంజనేయస్వామి ఆలయంలో ముందుగా పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయి పంచి రామన్నకు జేజేలు పలికారు. మండల పార్టీ నాయకులు జీరు భీమారావు, చిదపాన ధర్మార్జునరెరడ్డి, రెడ్డి అప్పన్న, అట్టాడ రాంప్రసాద్, సుగ్గు శాంతిస్వరూప్, కర్రి విష్ణుమూర్తి, కూచెట్టి కాంతారావు, మెండ అప్పారావు, పలువురు నీటి సంఘం అధ్యక్షులు, తెలుగు యువత, ఐటీడీపి ప్రతినిధులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, తెదేపా కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


## ఘనంగా రామ్మోహన్‌నాయుడు పుట్టినరోజు వేడుకలు

**శ్రీకాకుళం, డిసెంబర్ 18 ప్రభాతవార్త**



శ్రీకాకుళం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో కేంద్ర పౌర విమానయాన శాఖమంత్రికి కింజరాపు రామ్మోహన్ నాయుడు 38వ పుట్టినరోజు సందర్భంగా శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు 38వ పుట్టిన రోజు సందర్భంగా శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ జిల్లా కేంద్ర గ్రంథాలయంకు వచ్చి మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ రామ్మోహన్‌నాయుడు తండ్రికి తగ్గ తనయుడిగా ఆయన ఆశయాలకు గొప్ప వారసుడిగా యావత్ భారతదేశ ప్రజలతో కీర్తింపబడుతున్నారని రాజకీయాల్లోకి అడుగు పెట్టిన పుష్కర కాలంలోనే కేంద్రమంత్రి స్థాయికి ఎదిగిన రామ్మోహన్‌నాయుడు క్రమశిక్షణ మనందరికీ ఆదర్శనీయమని అన్నారు. ఆయనతో పాటు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బుర్రి కుమార్ రాజు తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు మెండ దాసునాయుడు, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ను నాగార్జున, ప్రతాప్, రాష్ట్ర కార్యదర్శి దుంగ భాస్కర్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు మాదారపు వెంకటేష్, అరవల రవీంద్ర, డిప్యూటీ లైబ్రేరియన్ వివిజిఎస్ శంకరరావు మరియు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీ జన్మదినం సందర్భంగా రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ



**కొత్తూరు, డిసెంబర్ 18 ప్రభాతవార్త**

మండల కేంద్రం కొత్తూరు నాలుగు రోడ్ల కూడలిలో ఒకటైన బత్తిలి ప్రధాన రహదారి మార్గంలోని ఓ ప్రైవేట్ కళ్యాణ మండపంలో మండల తెలుగుదేశం నేతలు, సర్పంచ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా కేంద్ర పౌర విమాన యాన మంత్రి, శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. దేశం నేతలు మాట్లాడుతూ దేశంలోనే అతి పిన్న వయస్కుడిగా, పార్లమెంట్ సభ్యులుగానే కాకుండా కేంద్ర మంత్రి పదవిని చేపట్టిన తిరుగులేని నాయకుడిగా ప్రసిద్ధి చెందారని ముక్తకంఠంతో కొనియాడారు. అంత కంటే ముందు కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు జన్మదిన వేడుకల సందర్భాన్ని పురస్కరించుకుని కేరింతలు కొడుతూ నేతలు, కార్యకర్తలు కేక్ కట్ చేసి కేంద్రమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంపీ రామ్మోహన్ నాయుడు పేరున కొత్తూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్య చికిత్సలు పొందుతున్న పలువురు రోగులకు పండ్లు, రొట్టెలు పంచి పెట్టారు. తెదేపా సీనియర్ నాయకుడు అగతముడి బైరాగినాయుడు, అగతముడి మాధవరావు, అగతముడి అరుణ్‌కుమార్, పొత్రకొండ మోహనరావు, నాగల్ల అప్పన్న, గెడ్డవలస కమలాకర్, టి.తిరుపతిరావు, లోకుస్వామి, వీరభద్రస్వామి తదితరులతో పాటు ఆసుపత్రి వైద్యాధికారులు పాల్గొన్నారు.

## మహిళ హత్య కేసులో నిందితుడు అరెస్ట్



**ఆముదాలవలస, డిసెంబర్ 18 ప్రభాతవార్త**

గాజుల కొల్లివలస గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి దామోదర పద్మ హత్య కేసులో నిందితుడైన సొండి సురేష్‌ను ఆమదాలవలస పోలీసులు అరెస్ట్ చేసిన కోర్టుకు తరలించారు. బుధవారం పోలీస్ సర్కిల్ కార్యాలయం డిఎస్‌పి సిహెచ్ వివేకానంద విలేకర్లతో మాట్లాడుతూ గాజుల కొల్లివలస గ్రామానికి చెందిన దామోదర పద్మను భర్త దామోదర కృష్ణ ఇటీవల మరణించడంతో పద్మ తన ఇంటి వద్ద కిరాణా షాపు పెట్టుకుని జీవిస్తున్నట్లు వివరించారు. ఆ సమయంలో అదే గ్రామానికి చెందిన సొండి సురేష్ ఆమెతో చనువుగా ఉంటూ తరచూ ఫోన్‌లో మాట్లాడుతూ అవసరానికి డబ్బులు తీసుకుని అక్రమ సంబంధం పెట్టుకోగా సుమారు మూడు నెలల నుంచి పద్మ ముద్దాయి అయిన సురేష్‌తో మాట్లాడకుండా వేరే వారితో చనువుగా ఉండి వారి ఇరువురుతో అక్రమ సంబంధం పెట్టుకుందనే అనుమానంతో సురేష్ ఎలా అయినా పద్మను చంపాలనే ఉద్దేశ్యంతో ముందుగా వేసుకున్న పథకం ప్రకారం ఆదివారం రాత్రి సుమారు 9.30 సమయంలో తనతో తీసకుని వచ్చిన పదునైన బాకుతో అందరూ చూస్తుండగా పద్మ యొక్క ఎడమవైపు ఛాతిపైన పొడిచి కిందకు తోసివేసి శ్రీసంగమేశ్వర కొండపైకి పారిపోయి దాక్కొని అప్పటి నుంచి అందరి ముందు పద్మను చెడ్డ దానిలా చిత్రీకరించాలనే ఉద్దేశ్యంతో తనతో శారీరకంగా కలిసినప్పుడు ఫోన్‌లో వీడియో తీసి ఉంచి వాని పద్మ యొక్క వాట్సాప్‌ను తన ఫోన్ క్యూఆర్ కోడ్ ద్వారా పెట్టుకుని అందులో గ్రూప్ క్రియేట్ చేసి అందులో వారితో శారీరకంగా కలిసిన వీడియోలను పెట్టగా సొండి సురేష్ లోకేషన్ ఆధారంగా సంగమేశ్వర కొండ దగ్గర పోలీసులు అదుపులో తీసుకుని అరెస్ట్ చేసినట్లు డిఎస్‌పి సిహెచ్ వివేకానంద తెలిపారు. సొండి సురేష్ 2023 జూన్ నెలలో పోలాకి మండలం ప్రియాగ్రహంకు చెందిన ఒక మహిళ వాలంటీర్‌ను వేధింపులకు గురి చేసి ఆమె ఫోటోలు, వీడియోలు ఉన్నాయని చెప్పినట్లు వినకపోతే సోషల్ మీడియా గ్రూపులో పెడతానని బెదిరించాడు. దీనిపై అప్పట్లో పోలాకి పోలీస్‌స్టేషన్‌లో కూడా కేసు నమోదు అయినట్లు విచారణలో తేలిందని డీఎస్పీ వివరించారు. ముద్దాయిని అరెస్ట్ చేసి కోర్టుకు తరలించినట్లు తెలిపారు. ముద్దాయిని అదుపులోకి తీసుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించి కేసు చేధించడంలో ప్రతిభ కనబర్చిన సీఐ సత్యనారాయణకు, ఎస్సై కె.వెంకటేష్‌కు, పోలీస్ సిబ్బందికి డీఎస్పీ వివేకానంద ప్రత్యేకంగా అభినందించారు.

## దండుగోపాలపురంలో వినియోగదారుల వారోత్సవాలు ర్యాలీ

**సంతబొమ్మాళి, డిసెంబర్ 18 ప్రభాతవార్త**




మండలంలోని దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం వినియోగదారుల వారోత్సవాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో వినియోగదారులు క్లబ్‌లు ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పురవీధుల్లో భారీ ర్యాలీ తీసి వినియోగదారుడా మేలుకో– నీహక్కులు తెలుసుకో, అరికడదాం అరికడదాం ఆన్‌లైన్ మోసాలు అరికడదాం అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో హెచ్‌ఎం చైతన్య, ఉపాధ్యాయులు మాట్లాడుతూ మోసపూరిత ప్రకటనలు, ఆన్‌లైన్ మోసాలు, కల్తీ సరుకులు, ఓటిపిపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరభద్రరావు, ఆదికేశవరెడ్డి, లక్ష్మీకాంతం, తిరుపతిరావు, నాగేశ్వరరావు, లక్ష్మీ, పార్వతి, ఉమ, రాము, చిన్నారావు, మురళీధరరాజు, రవికుమార్, విజయలక్ష్మి, మార్కండేయులు, దయాసాగర్, శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దడమే సంస్థ లక్ష్యం

**ఆముదాలవలస, డిసెంబర్ 18 ప్రభాతవార్త**




మహిళలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దడమే న్యూ లైఫ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ సంస్థ ముఖ్య ఉద్దేశ్యమని ఆ సంస్థ డైరెక్టర్ కె.శ్యామ్ మాథ్యూన్ అన్నారు. బుధవారం పురపాలక సంఘం పరిధిలోని ఏడవ వార్డు చింతాడలో న్యూలైఫ్ హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చ్ ప్రాంగణంలో నడపబడుతున్న న్యూలైఫ్ టైలరింగ్ శిక్షణా కేంద్రంలోని మహిళలకు కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు స్వయం సాధికారత సాధించాలని అన్నారు. ఆరు నెలల కాలం పాటు తమ సంస్థలో టైలరింగ్ విభాగంలో శిక్షణ పొందిన తొమ్మిదవ బ్యాచ్ మహిళలకు ఆర్థికంగా చేయూతనందిస్తూ కుట్టు మిషన్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం న్యూలైఫ్ టైలరింగ్ సెంటర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పాస్టర్ జి.కృపావరం మాట్లాడుతూ ఈనాడు ఎంతో మంది మహిళలు టైలరింగ్ శిక్షణ ద్వారా ఉపాధి పొందుతూ వారి కుటుంబాలను సంరక్షించుకుంటున్నారని అన్నారు. టైలరింగ్ శిక్షణ ద్వారా ఉపాధి పొందుతూ వారి కుటుంబాలను సంరక్షించుకుంటున్నారని అన్నారు. టైలరింగ్ శిక్షణను వినియోగించుకుంటూ ప్రతి మహిళ సద్వినియోగపర్చుకుని ఆర్థికంగా, సామాజికంగా చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కర్యాక్రమానికి పలువురు పెద్దలు వచ్చి అందరికీ అభినందనలు తెలిపారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

**రేగిడి, డిసెంబర్ 18 ప్రభాతవార్త**

మండలం బూరాడ గ్రామానికి చెందిన వావిలపల్లి సత్యనారాయణ గత కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలవ్వడంతో అతని చికిత్స నిమిత్తం రూ.231618 లు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం సీనియర్ తెదేపా నాయకులు కోండ్రు జగదీష్ బుధవారం బూరాడ గ్రామం వెళ్లి చెక్కును స్వయంగా అందజేసి తన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోండ్రు జగదీష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజారోగ్యం మీద దృష్టి సారించి పేద ప్రజానీకానికి నాణ్యమైన వైద్యసేవలందించేందుకు పూనుకున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎంతో మంది పేద ప్రజానీకానికి వారి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించడం ద్వారా ప్రభుత్వం భరోసాగా నిలుస్తుందన్నారు. వీరితోపాటు మండల సీనియర్ టీడీపీ నాయకులు ఉన్నారు.


## డామ్ క్యాపిటల్ అడ్వైజర్స్ పబ్లిక్ ఆఫర్ ప్రారంభం

**టెక్కలి, డిసెంబర్ 18 ప్రభాతవార్త**

డామ్ క్యాపిటల్ అడ్వైజర్స్ లిమిటెడ్ గురువారం తన ప్రారంభ పబ్లిక్ ఆఫర్ (ఆఫర్)ని ప్రారంభించాలని ప్రతిపాదించింది. బిడ్/ఆఫర్ ముగింపు తేదీ సోమవారం కాగా యాంకర్ ఇన్వెస్టర్ బిడ్డింగ్ తేదీ అనేది బిడ్/ఆఫర్ ప్రారంభ తేదీకి ముందు బుధవారం నిర్ణయించబడింది. ఆఫర్ యొక్క ప్రైస్ బ్యాండ్ ఒక్కో ఈక్విటీ షేరుకు రూ.269 నుంచి ఒక్కో ఈక్విటీ షేర్‌కు రూ.283లుగా నిర్ణయించబడింది. కనిష్టం 53 ఈక్విటీ షేర్లకోసం, ఆ తర్వాత 53 ఈక్విటీ షేర్ల గుణిజాలలో వేలం వేయవచ్చు. కంపెనీ యొక్క ఒక్కొక్కటి రూ.2 ముఖ విలువ కలిగిన 29,690,900 ఈక్విటీ షేర్లు ప్రారంభ పబ్లిక్ ఆఫర్‌గా వున్నాయి. రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ ద్వారా అందిచే ఈక్విటీ షేర్లు బిఎస్ఈ లిమిటెడ్, నేషనల్ స్టాక్ ఎక్చేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌లో జాబితా చేయబడాలని ప్రతిపాదించబడ్డాయి.

## కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు పుట్టినరోజు వేడుకలు

**ఇచ్ఛాపురం,డిసెంబర్ 18 ప్రభాతవార్త**



కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఆలయ ఆవరణలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దాసరి రాజు, మాజీ ఎంపీపీ దక్కత ఢిల్లీరావు, పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు కాళ్ల ధర్మారావు, కొండ శంకర్‌రెడ్డి, సాడి సహదేవరెడ్డి, మేరుగు సూర్యనారాయణరెడ్డి, బోరప్రసాద్, సాడి ఢిల్లీ, నందికి జాని, నందికి వెంకటరెడ్డి, రంగాల శ్రీను, వూనా సంతోష్, దక్కత కామేశ్వరరావు, గిన్ని చిన్న, దుక్క రామారావు, జనసేన నాయకులు దాసరి రాజు, ఆశి లీలారాణి, కర్రి నాగరాజు, ప్రసాద్, శేఖర్, కలియా గౌడో తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మాంగనీస్ తవ్వకాలపై విజిలెన్స్ అధికారులు మెరుపు దాడులు

**రాజాం, డిసెంబర్ 18 ప్రభాతవార్త**



రాజాం మండలం గార్రాజు చీపురుపల్లిలో అక్రమంగా మాంగనీస్ త్రవ్వకాలు జరుగుతున్నట్లు సమాచారం మేరకు విజిలెన్స్ అధికారులు ఆకస్మికంగా దాడులు జరిపిన పిదప ఆ ప్రదేశంలో అక్రమంగా మైనింగ్ చేస్తూ ప్రొక్లయినర్‌తో తవ్వి ట్రాక్టర్ సహాయంతో రవాణా చేస్తుండగా అధికారులు వాటిని పట్టుకుని సీజ్ చేయడం జరిగింది. ఈ అక్రమ తవ్వకాలకు కారకులైన చింత గుంటి ఢిల్లీశ్వరరావు, తోట జోసఫ్, బూరాడ సురేష్‌లపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రాంతీయ నిఘా అధికారులు మాట్లాడుతూ మాంగనీస్ ఖనిజాన్ని ఎవరైనా అక్రమంగా తవ్వడం గాని, రవాణా చేస్తూ పట్టుబడితే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. అలాగే వారిపై నిరంతరంగా నిఘా పెడుతున్నామని తెలిపారు. ఈ తనిఖీలో అధికారులు డి.సతీష్‌కుమార్, సీఐ ఎం.సురేష్‌కుమార్, విజయనగరం జిల్లా గనుల భూగర్భ అధికారులు సి.మోహనరావు, డిడిఎస్ రాంబాబు, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

## పోలీస్ జాగిలంతో సోదాలు

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 18 ప్రభాతవార్త**



పోలీస్ జాగిలం రాణితో సోదాలు నిర్వహించారు. పట్టణ పోలీస్‌స్టేషన్ పురుషోత్తపురం కాలనీలో గంజాయి కోసం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. టౌన్ ఎస్సై ఈ.చిన్నంనాయుడు ఆధ్వర్యంలో అన్ని దుకాణాలు, ఇళ్లు, కూడళ్లలో సోదాలు నిర్వహించారు. గంజాయి అమ్మినా, కొన్న, సేవించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నాన్ డయేరియా కేసుల్లో డీహైడ్రేషన్‌పై అశ్రద్ధ

**గార, డిసెంబర్ 18 ప్రభాతవార్త**

నాన్ డయేరియా కేసుల్లో డీహైడ్రేషన్‌పై అశ్రద్ధ వహిస్తున్నారని కెన్‌వ్యూ ఇండియా 'ది హైడ్రేషన్ గ్యాప్ ఫర్ నాన్ డయేరియా ఇల్నెసెస్' నివేదికలో వెల్లడైంది. నాన్ డయేరియా కేసుల్లో జ్వరాలు, శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లు, వైరల్ వ్యాధులు, వేడి వల్ల కలిగే అలసట, బలహీనత తదితర ఉన్నాయి. నాన్ డయేరియా కేసుల్లో ఫ్లూయిడ్స్, ఎలక్ట్రోలైట్స్, ఎనర్జీ (ఎఫ్ఈఈ) పాత్రపై ఈ తాజా నివేదికను విడుదల చేశారు. డయేరియా కారణంగా కలిగే డీహైడ్రేషన్ చికిత్సకు మార్గదర్శకాలు ఉన్నాయి. నాన్ డయేరియా సమయంలో కలిగే డీహైడ్రేషన్ నిర్వహణకు ఫ్లూయిడ్స్, ఎలక్ట్రోలైట్స్, ఎనర్జీ సమతుల్యం పునరుద్ధరించడం చాలా అవసరం. శాస్త్రీయంగా రూపొందించిన ద్రావణాలు ఉపయోగించడం మంచిదే. అయితే, భారత్‌లో ఈ ఎఫ్ఈఈ వినియోగంపై సరైన అవగాహన లేదు.

## రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీల్లో మండలానికి ఐదు బహుమతులు

**కోటబొమ్మాళి, డిసెంబర్ 18 ప్రభాతవార్త**



యుటిఎఫ్ స్వర్ణోత్సవాలు సందర్భంగా ఈ నెల 15వ తేదీన విజయవాడలో ఉపాధ్యాయులకు నిర్వహించిన రాష్ట్ర సాంస్కృతిక పోటీలలో మండలానికి ఐదు బహుమతులు వచ్చాయని యుటిఎఫ్ నాయకులు యర్నాగుల వాసుదేవరావు బుధవారం తెలిపారు. మండలం కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆంగ్ల ఉపాధ్యాయులు షన్ముఖ మాస్టర్‌కు టీచర్ 2040 ఏడీ నాటికకు ప్రథమ బహుమతి, పప్పెట్రీకి ప్రథమ బహుమతి మరియు అభ్యుదయ గీతాలతో ప్రత్యేక ప్రశంసాబహుమతి మొత్తం మూడు బహుమతులను కైవసం చేసుకున్నారు. శ్రీకాకుళం జిల్లా నుంచి రాష్ట్ర పోటీలకు ఐదుగురు పాల్గొనగా మొత్తం 8 బహుమతులు పొందారు. ఇందులో కోటబొమ్మాళి మండలానికి చెందిన షన్ముఖరావుకు 3, బడగల చిన్నారావుకు 2 మొత్తం ఐదు బహుమతులు తీసుకురావడంతో యుటిఎఫ్ జిల్లా మండల శాఖ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే నందిగాంకు చెందిన బి.శంకరరావు, పాతపట్నంకి చెందిన చిరంజీవి, టెక్కలికి చెందిన దుర్యోధనలు ఒక్కొక్కటి చొప్పున బహుమతులు పొందారు. వీరికి జనవరి 5వ తేదీ నుంచి కాకినాడలో జరిగే స్వర్ణోత్సవ మహాసభలో బహుమతులు అందజేస్తారు.

## సర్పంచ్ శంకరరావు ఆధ్వర్యంలో ముమ్మరంగా సీసీ కల్వర్టు పనులు



**కొత్తూరు, డిసెంబర్ 18 ప్రభాతవార్త**

కొత్తూరు మండలం మెట్టూరు బిట్ 1 వంశధార నిర్వాసిత పంచాయతీ పరిధిలో బిట్ 1 సర్పంచ్ అదపాకల శంకరరావు పర్యవేక్షణలో యుద్ధప్రాదిపదికన చురుకుగా సీసీ కల్వర్టు పనులు జరుగుతున్నట్లు సర్పంచ్ శంకరరావు బుధవారం తెలిపారు. పాడైపోయిన కల్వర్టులు నుంచి నీరు, చెత్త ఎక్కడికక్కడే నిల్వ ఉంటూ ప్రజలు నానా అవస్థలు పడుతున్న నేపథ్యంలో ఇదే విషయమై ఇది వరలో శ్రీకాకుళం ఎంపీ, కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు దృష్టికి తీసుకు వెళ్లినట్లు ప్రకటనలో వివరించారు. గ్రామ పంచాయతీ ప్రజల డ్రైనేజీ అవస్థలు గుర్తించిన ఆయన నిర్మాణం కోసం రూ.2.50లక్షలు నిధులు మంజూరు చేసినట్లు సర్పంచ్ శంకరరావు తెలిపారు. మంజూరైన ఎంపీ లాడ్స్‌తో యుద్ధప్రాతిపదికన పంచాయతీలో రోడ్ నెంబర్ 2,3,6,9 వీధుల్లో పాత కల్వర్టులను పూర్తిగా తొలగించి వాటి స్థానంలో కొత్తగా పనులు నిర్మాణం చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఆయా వీధుల్లో ఎంపీ నిధులతో సుమారు 16 అడుగులు నూతనంగా నిర్మాణ పనులు జరగడానికి సహకరించిన శ్రీకాకుళం ఎంపీ, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు మెట్టూరు బిట్ 1 సర్పంచ్ అదపాకల శంకరరావుతో పాటు గ్రామపంచాయతీ ప్రజలు పెద్దఎత్తున హర్షం వ్యక్తం చేయడంతో సహా ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## పిరియా సారయ్య కుటుంబానికి పరామర్శ

**కంచిలి, డిసెంబర్ 18 ప్రభాతవార్త**



కంచిలి మండలం చిన్న కొజ్జిరియా పంచాయతీ, గ్రామానికి చెందిన స్వర్గీయ పిరియా సారయ్య (75) ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబాన్ని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మరియు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా విజయసాయిరాజ్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొనప సీతారాం, బొడ్డ శివాజీ, గొనప నారాయణమూర్తి, చెట్ట సహదేవ్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా రామ్మోహన్‌నాయుడు జన్మదిన వేడుకలు



**కంచిలి, డిసెంబర్ 18 ప్రభాతవార్త**

స్థానిక రాధాకృష్ణ మందిరంలో పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు 38వ జన్మదిన వేడుకలు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా రాధాకృష్ణ మందిరంలో ప్రత్యేకపూజలు నిర్వహించి అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వయసులో చిన్నవాడైన పార్లమెంట్‌లో పెద్దల సమక్షంలో ముందుస్థానంలో నిలబడిన వ్యక్తి ప్రధాన మంత్రి నుంచి మిగతా నాయకుల నుంచి మంచి వ్యక్తిగా గుర్తింపు సంపాదించుకున్నారని అన్నారు. దివంగత తండ్రి కింజరాపు ఎర్రన్నాయుడు వలే దేశ కీర్తిని ఉన్నతస్థాయిలో నిలిపే వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బంగారు కురయ్య, మాదిన రామారావు, మండల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ జన్మదిన వేడుకలు

**మెళియాపుట్టి, డిసెంబర్ 18 ప్రభాతవార్త**



మెళియాపుట్టి మండలంలో శ్రీకాకుళం జిల్లా పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు జన్మదిన వేడుకలు తెలుగుదేశం పార్టీ నాయకులు స్థానిక వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు భాస్కర్ గౌడ్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ అనపాన రాజశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ సలాన మోహనరావు, తెలుగు యువత అధ్యక్షులు బసవ పరమేశ్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## తుపాన్ పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి



**మెళియాపుట్టి, డిసెంబర్ 18 ప్రభాతవార్త**

రానున్న మూడు రోజులు అధిక వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులందరూ కూడా అప్రమత్తంగా ఉండాలని మెళియాపుట్టి మండల తహశీల్దార్ బి.పాపారావు సూచించారు. మండల వ్యవసాయాధికారి ఎస్.దాన కర్ణుడు, పౌరసరఫరాల డిప్యూటీ తహశీల్దార్ బి.ప్రసాదరావుతో కలిసి పెద్దపద్మాపురం, పడ్డ, డబరు, కోసమల, పట్టుపురం, చాపర గ్రామాల్లో పర్యటించి రైతులకు తుఫాన్ పట్ల అప్రమత్తం చేశారు. రైతులు కోతలు నాలుగు రోజుల పాటు వాయిదా వేసుకోవాలని సూచించారు. నూర్పిడి చేసిన ధాన్యాన్ని సురక్షితమైన పరిసరాల్లో పెట్టుకుని టార్పాలిన్‌లు కప్పుకోవాలని సూచించారు.

# రష్మిక శుభారంభం

మహిళల టేబుల్ టెన్నిస్‌లో



ఢిల్లీ: అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) మహిళల డబ్ల్యూ-50 టోర్నమెంట్లో తెలంగాణ క్రీడాకారిణి భమిడిపాటి శ్రీవల్లి రష్మిక శుభారంభం చేసింది. ముంబైలో జరిగిన సింగిల్స్ తొలి రౌండ్లో రష్మిక 6-4, 6-2తో థాయ్‌లాండ్‌కు చెందిన బుస్‌యావి థామ్ చూఐవాట్‌పై గెలుపొంది తద్వారా ప్రిక్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. 83 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో రష్మిక నాలుగు ఏస్‌లు సంధించి, మూడు డబుల్ ఫాల్ట్‌లు చేసింది. ఇతర తొలి రౌండ్ మ్యాచ్‌ల్లో భారత్‌కు చెందిన రియా భాటియా 6-3, 6-4తో భారత్‌కే చెందిన తనీషా కశ్యప్పై, టాప్ సీడ్ అంకితా రైనా 1-6, 6-4, 6-4తో గ్రీస్‌కు చెందిన వాలెంటినిపై నెగ్గగా, భారత్‌కు చెందిన నిట్టూరి ఆకాంక్ష 6-7 (8/10), 4-6తో జపాన్‌కు చెందిన నహోసాటో చేతిలో ఓడిపోయింది. ఇక డబుల్స్ విభాగంలో తెలంగాణకే చెందిన సహజ యామలపల్లి క్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టింది. తొలి రౌండ్లో సహజ- జపాన్‌కు చెందిన హిరోకొ కువాటా ద్వయం 6-3, 4-6, 10-7తో సూపర్ టైబ్రేక్‌లో భారత్‌కు చెందిన వైష్ణవి-పూజా జంటపై గెలిచింది.

# జైపూర్ గెలుపు



## ప్రొ కబడ్డీలో.. బెంగళూరు ఓటమి

ఢిల్లీ: ప్రొ కబడ్డీ లీగ్‌లో భాగంగా జరిగిన మ్యాచ్‌లో మాజీ చాంపియన్ జైపూర్ పింక్ పాంథర్స్ 35-26 పాయింట్ల తేడాతో బెంగళూరు బుల్స్‌పై గెలుపొందింది. పింక్ పాంథర్స్ తరఫున స్టార్ రెయిడర్ అర్జున్ దేశ్వాల్ 17 పాయింట్లతో విజృంభించాడు. బెంగళూరు బుల్స్ స్టార్ రెయిడర్ ప్రదీప్ నర్వాల్ 5 పాయింట్లకే పరిమితమయ్యాడు. ఓవరాల్‌గా ఈ మ్యాచ్‌లో పింక్ పాంథర్స్ 20 రెయిడ్ పాయింట్లు సాధించగా, బుల్స్ 12 రెయిడ్ పాయింట్లకే పరిమితమైంది. తాజా సీజన్లో 20 మ్యాచ్‌లు ఆడిన పింక్ పాంథర్స్ 11 విజయాలు, 7 పరాజయాలు, 2 టైలతో 64 పాయిం ట్లు ఖాతాలో వేసుకొని పట్టికలో ఐదో స్థానానికి చేరింది. మరోవైపు 20 మ్యాచ్‌లు ఆడిన బుల్స్ 2 విజయాలు, 17 పరాజయాలు, ఒక టైతో పట్టిక అట్టడుగున కొనసాగుతోంది. మరోవైపు యూపీ యోధాస్ జట్టు ప్లే ఆఫ్స్‌కు చేరువైంది. తాజా సీజన్లో ఇప్పటికే హరియాణా స్టీలర్స్, దబంగ్ ఢిల్లీ జట్లు ప్లే ఆఫ్స్‌కు చేరుకోగా, యూపీ యోధాస్ పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి ఎగబాకింది. తాజాగా జరిగిన మ్యాచ్‌లో యూపీ యోధాస్ 31-24 పాయింట్ల తేడాతో హరియాణా స్టీలర్స్‌పై విజయం సాధించింది. యూపీ యోధాస్ తరఫున భవానీ రాజ్‌పుత్ 11 పాయింట్లు సాధించగా, స్టీలర్స్ తరఫున వినయ్, విశాల్ చెరో 6 పాయింట్లు సాధించారు. కాగా లీగ్‌లో ఇప్పటి వరకు 20 మ్యాచ్‌లు ఆడిన యోధాస్ 11 విజయాలు, 6 పరాజయాలు, 3 టైలతో 69 పాయింట్లు ఖాతాలో వేసుకొని ప్లే ఆఫ్స్‌కు అడుగు దూరంలో నిలిచింది. ఇప్పటికే బెర్త్ ఖరారు చేసుకున్న స్టీలర్స్ వరుసగా రెండో మ్యాచ్‌లో పరాజయం పాలైంది.

## మహిళల రెండో టి20లో..

# భారత్ ఘోర ఓటమి

### 9 వికెట్ల తేడాతో వెస్టిండీస్ విజయం

ఢిల్లీ: వెస్టిండీస్‌తో జరిగిన రెండో టీ20లో భారత్ ఘోర పరాజయాన్ని అందుకుంది. ఏకంగా తొమ్మిది వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. దీంతో మూడు మ్యాచ్‌ల సిరీస్ 11తో సమం అయింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన టీమ్ ఇండియా నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని విండీస్ ఒక వికెట్ కోల్పోయి 15.4 ఓవర్లలోనే ఛేదించింది. ఓపెనర్ హేలీ మాథ్యూస్ (47 బంతుల్లో 85 పరుగులు, 17 ఫోర్లు) సూపర్ ఇన్నింగ్స్‌తో అదరగొట్టింది. మ్యాచ్‌ను ఏకపక్షం చేసేసింది. మరో క్వినా జోసెఫ్ (22 బంతుల్లో 38 పరుగులు, 6 ఫోర్లు, 2 సిక్స్‌లు) దూకుడు ప్రదర్శించింది. ఓపెనర్లు తొలి వికెట్‌కు 66 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. షెమైన్ (26 బంతుల్లో 29 పరుగులు, 4 ఫోర్లు)తో కలిసి హేలీ మాథ్యూస్ జట్టుకు భారీ విజయాన్ని అందించింది. సిరీస్‌లోని నిర్ణయాత్మక మూడో టీ20 జరగనుంది.

ఇక మొదట టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమ్ ఇండియా, నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది. స్మృతి మంధాన (41 బంతుల్లో 62 పరుగులు 9 ఫోర్లు, 1 సిక్స్) మరోసారి హాఫ్ సెంచరీతో మెరిసింది. చివర్లో రిచా ఘోష్ (17 బంతుల్లో 32 పరుగులు 6 ఫోర్లు) దూకుడు ప్రదర్శించింది. జెమీమా రోడ్రిగ్స్ (13), దీప్తి శర్మ (17) పరుగులు చేశారు. ఉమా ఛెత్రి (4), రాఘవి బిస్త్ (5), సజీవన్ సజన (2) సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితమయ్యారు. విండీస్ బౌలర్లలో అఫీ ఫ్లెచర్, హేలీ మాథ్యూస్, హెన్రీ, డియాండ్రా డాటిన్ తలో రెండు వికెట్లు పడగొట్టారు.





## ఐసిసి ర్యాంకులో

# బుమ్రా టాప్



### బ్యాటర్లలో నంబర్ వన్ జోరూట్

ఢిల్లీ: ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) తాజాగా ప్రకటించిన టెస్టు క్రికెట్ ర్యాంకుల్లో భారత స్టార్ పేసర్ జస్ప్రీత్ బూమ్రా టాప్ ర్యాంకర్ గా కొనసాగుతున్నారు. టెస్టు బౌలింగ్ ర్యాంకుల్లో బూమ్రా అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నారు. ప్రస్తుతం బుమ్రా 890 పాయింట్లతో ప్రథమ స్థానంలో ఉండగా..దక్షిణాఫ్రికా పేసర్ కగిసో రబాడ 856 పాయింట్లతో ద్వితీయ స్థానంలో ఉన్నాడు. తాజాగా అంతర్జాతీయ క్రికెట్ కు వీడ్కోలు పలికిన రవిచంద్రన్ అశ్విన్ 797 పాయింట్లుతో ఐదో స్థానంలో ఉన్నాడు. ఆసీస్ తో అడిలైడ్ టెస్టులో మాత్రమే అతడు ఆడాడు. వీరిద్దరు కాకుండా రవీంద్ర జడేజా 786 పాయింట్లతో భారత్ తరఫున టాప్ 10లో ఉన్నారు. ఇక ఐసీసీ టెస్టు బ్యాటర్ల ర్యాంకింగ్స్ లో జో రూట్ మళ్లీ అగ్రస్థానానికి చేరుకున్నాడు. న్యూజిలాండ్ తో మూడో టెస్టులో ఇంగ్లండ్ ఓడినప్పటికీ, రూట్ సెంచరీతో రాణించడంతో సహచరుడు 876 పాయింట్లతో ఉన్న హ్యారీ బ్రూక్ ను వెనక్కినెట్టి 895 పాయింట్లతో నంబర్ వన్ ర్యాంకు సాధించాడు. టాప్ 10లో భారత్ నుంచి యశస్వి జైస్వాల్ 811 పాయింట్లు, రిషబ్ పంత్ 724 పాయింట్లు మాత్రమే ఉన్నారు. ఇక టెస్టు ఫార్మాట్ ఆల్ రౌండర్ల జాబితాలో భారత ఆటగాళ్లు రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్, అక్షర్ పటేల్ టాప్ 10లో చోటు దక్కించుకున్నారు. జడేజా 415 పాయింట్లతో టాప్ వన్ లో ఉండగా, అశ్విన్ 283 పాయింట్లతో మూడో స్థానం, అక్షర్ పటేల్ 234 పాయింట్లతో పదో స్థానంలో నిలిచారు. టీ20 బ్యాటర్లలో ట్రావిస్ హెడ్ 855 పాయింట్లు, ఫిల్ సాల్ట్ 829 పాయింట్లు, తిలక్ వర్మ 806 పాయింట్లు, సూర్యకుమార్ యాదవ్ 788 పాయింట్లు, జోస్ బట్లర్ 717 పాయింట్లతో టాప్ 5లో కొనసాగుతున్నారు. బౌలింగ్ ర్యాంకుల్లో విండీస్ ఆటగాడు అకీల్ హుసేన్ 707 పాయింట్లతో మూడు స్థానాలను ఎగబాకి అగ్రస్థానంలోకి వచ్చాడు. భారత్ నుంచి ఆరో స్థానంలో రవి బిష్ణయ్ 666 పాయింట్లు, ఎనిమిదవ స్థానంలో అర్షదీప్ సింగ్ 656 పాయింట్లతో కొనసాగుతున్నారు.



## భారత్, ఆస్ట్రేలియా

# టెస్టు డ్రా

### 1-1తో సమంగా నిలిచిన ఇరు జట్లు

ఢిల్లీ: భారత్ ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న గబ్బా టెస్టు డ్రా గా ముగిసింది. 275 పరుగుల లక్ష్యంలో బరి లోకి దిగిన భారత్ టీ విరామ సమయానికి భారత్ 80తో నిలిచింది. ఆటకు వర్షం తీవ్ర అంతరాయం కలిగించడం వల్ల మ్యాచ్‌ను డ్రా గా ముగిస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. దీంతో ఐదు టెస్టుల సిరీస్‌లో ఇరు జట్లు 1-1తో సమంగా నిలిచాయి. భారీ సెంచరీతో అదరగొట్టిన ఆస్ట్రేలియా బ్యాటర్ ట్రావిస్ హెడ్‌కు ఖిమ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుఖి లభించింది. ఇక ఐదో రోజు బుధవారం ప్రారంభం నుంచే ఆటకు వర్షం అంతరాయం కలిగింది. ఓవర్ నైట్ స్కోర్ 9 వికెట్లు నష్టంతో 252 పరుగులతో ఐదో రోజు ఆట ప్రారంభించిన టీమ్‌ఇండియా, మరో 8 పరుగులు జోడించింది. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ స్కోర్ 10 వికెట్లు నష్టానికి 260 పరుగులు ఉంది. ఆ తర్వాత సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభం అవ్వడానికి ముందు మళ్లీ వర్షం అడ్డుకుంది. వర్షంవల్ల తొలి సెషన్‌లో దాదాపు గంటన్నర ఆలస్యంగా ఆట ప్రారంభమైంది. దీంతో ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌ను దూకుడుగా ఆడేయడం ప్రారంభించింది. టీమ్‌ఇండియా బౌలర్లపై ఎదురుదాడికి దిగాలనే ఉద్దేశంతో ఆసీస్ బ్యాటర్లు క్రీజులోకి వచ్చారు. కానీ, భారత బౌలర్ల దెబ్బకు వారి ప్రణాళికలు పటాపంచలు అయ్యాయి. ఈ క్రమంలోనే టీమ్‌ఇండియా బౌలింగ్ దళం ఎవరినీ కుదురుకోనీయకుండా పెవిలియన్‌కు చేర్చింది. కాగా ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌ను 897 స్కోర్ వద్ద డిక్లేర్డ్ చేసింది. దీంతో తొలి ఇన్నింగ్స్ లీడ్ 185 పరుగులు కలుపుకొని భారత్‌కు 275 రన్స్ టార్గెట్ నిర్దేశించింది. భారత్ బ్యాటింగ్ ప్రారంభమైన కొద్ది సేపటికే మళ్లీ వర్షం పలకరించింది. ఇక వర్షం తగ్గే సూచనలు లేకపోవడం వల్ల అంపైర్లు మ్యాచ్‌ను డ్రాగా ప్రకటించారు. ఇక భారత్ ఆసీస్ మధ్య నాలుగో టెస్టు డిసెంబర్ 26న ప్రారంభం కానుంది.

## మాల్యా ఆస్తులు జప్తు..రూ.14వేల కోట్లు బ్యాంకులకు జమ



న్యూఢిల్లీ, డిసెంబరు 18: బ్యాంకు రుణాలను ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయిన ఆర్థిక నేర స్థుల నుంచి ఈ ఏడాది రూ.22 వేల కోట్లు రాబట్టామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్ సభలో వెల్లడించారు. పరారీలో ఉన్న వ్యాపారవేత్త విజయ్ మాల్యాకు దేశంలో ఉన్న ఆస్తులను వేలం వేసి రూ.14 వేల కోట్లు బ్యాంకుల్లో జమ చేసినట్లు వివరించారు. అదే విధంగా గుజరాత్‌కు చెందిన వజ్రాల వ్యాపారి, బ్యాంకు రుణాల ఎగవేతదారు నీరవ్ మోడీ ఆస్తులు అమ్మి వెయ్యి కోట్లు వసూలు చేశామన్నారు. మిగతా ఎగ వేతదారుల నుంచి ఏడు వేల కోట్లు వసూలు చేసి మొత్తంగా రూ.22,280 కోట్లు వివిధ బ్యాంకులకు జమ చేశా మని చెప్పారు. ఇందు కోసం ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్ట రేట్ (ఇడి), బ్యాంకులు సంయుక్తంగా ముంబైలోని స్పెషల్ కోర్టును ఆశ్రయించాయని తెలిపారు. ఎగవేతదారులకు సంబంధించి ఇడి అటాచ్ చేసిన ఆస్తులను స్పెషల్ కోర్టు ఆదేశాలతో బ్యాంకులు, ఇడి అధికారులు విక్రయించారని వివ రించారు. మరో వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీకి చెందిన రూ.2,566కోట్ల విలువైన ఆస్తు లను ఇడి అటాచ్ చేసిందని, ఈ ఆస్తులను కూడా వేలంవేసేందుకు స్పెషల్‌కోర్టు అనుమతిచ్చిందని నిర్మలా సీతా రామన్ చెప్పారు. పంజాబ్ నేషనల్ బ్యాంకు నుంచి తీసు కున్న సుమారు 13 వేల కోట్లకు పైగా రుణాలను చోక్సీ చెల్లిం చలేదని తెలిపారు. దీంతో ఈడీ జప్తుచేసిన ఆస్తు లను వేలం వేసి పంజాబ్ నేషనల్ బ్యాంకుతోపాటు ఇతర రుణదాతలకు చెల్లించాలని ముంబై స్పెష ల్ కోర్టు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. పీఎంఎల్ఏచట్టం ఆధారంగా రుణాల ఎగవేతదారుల నుంచి సొమ్మురాబడు తున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు.

## రేఖా ఝున్‌ఝున్ వాలా షేర్ల పతనం

ముంబై, డిసెంబరు 18: దివంగత బిగ్ బుల్ రాకేష్ ఝున్ ఝున్‌వాలా తర్వాత చాలా మంది స్టాక్ మార్కెట్ పెట్టుబడిదారులు ఆయన భార్య రేఖాను మార్గదర్శకంగా భావిస్తూ ఆమె పోర్ట్ ఫోలియోను చాలా మంది గమనిస్తున్నారు. ఇదే విధంగా అనేక మంది ప్రముఖ పెట్టు బడిదారుల స్టాక్ పెట్టుబడులకు సంబంధించిన వివరాలను చాలా మంది స్టాక్ మార్కెట్ పెట్టుబడిదారులు నిరంతరం ట్రాక్ చేస్తూనే ఉన్నారు. బుధవారం దేశీయ స్టాక్ మార్కెట్ల లో రేఖా ఝున్‌ఝున్‌వాలా పెట్టుబడులను కలిగి ఉన్న ఒక స్టాక్ అల్లకల్లోలం సృష్టిస్తోంది. వాటర్ ట్రీట్‌మెంట్ కంపెనీ వీఏ టెక్ వాబాగ్ ఇంట్రాడేలో కంపెనీ షేర్లు 19శాతం పడిపోయి రూ.1522.30కి చేరుకున్నాయి. వాస్తవానికి కంపెనీ షేర్లకు ఇంత డ్యామేజ్ జరగడానికి అసలు కారణం సౌదీ అరేబియాకు చెందిన సౌదీ వాటర్ అథారిటీ కంపెనీతో రూ.2700 కోట్ల విలువైన ఆర్డర్ రద్దు చేసుకోవడమే. గడచిన యేడాది కాలంలో కంపెనీ స్టాక్ తన ఇన్వెస్టర్లకు దాదాపు 140 శాతానికిపైగా రాబడిని అందించిన విషయం విదితమే. అయితే ప్రస్తుతం కంపెనీలో ప్రముఖ ఇన్వెస్టర్ రేఖా ఝున్‌ఝున్‌వాలా భారీగా వాటాలను హోల్డ్ చేస్తున్నారని వెల్లడైంది. ఝున్‌ఝున్‌వాలా కంపెనీకి చెందిన 50 లక్షల షేర్లను హోల్డ్ చేస్తున్నట్లు వెల్లడైంది. ఇది మొత్తం కంపెనీలో 8శాతం వాటాకు సమానమైనదిగా తెలుస్తోంది. ఇదే క్రమంలో కంపెనీకి చెందిన 8,23,691 షేర్లను మోతీలాల్ ఓస్వాల్ స్మాల్ క్యాప్ ఫండ్ కూడా హోల్డ్ చేస్తున్నట్లు అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం తెలుస్తోంది.

## 33.33% ప్రీమియంతో విశాల్ మెగామార్ట్ లిస్టింగ్

ముంబై, డిసెంబరు 18: దేశవ్యాప్తంగా సూపర్ మార్ట్‌ను విశాల్ మెగామార్ట్ తొలి ఇష్యూ బుధవారం దలాల్ స్ట్రీట్‌లో ఎంట్రీ ఇచ్చింది. ఇన్వె స్టర్లు ఎంతో ఆసక్తిగా ఈ ఐపీఓ షేర్లు మార్కెట్లో నమోదయ్యాయి. ఎన్ఎస్ఈలో రూ.104 వద్ద షేర్లు ప్రారంభమయ్యాయి. అంటే ఇష్యూ ధర రూ.78తో పోలిస్తే 33.33 శాతం ప్రీమియంతో జాబితా అయ్యాయి. రూ.8 వేల కోట్లు సమీకరణే లక్ష్యంగా విశాల్ మెగామార్ట్ తొలి పబ్లిక్ ఇష్యూకు వచ్చింది. ధరల శ్రేణిని రూ.7478గా నిర్ణయించింది. ఈ ఐపీఓ పూర్తి ఆఫర్ ఫర్ సెల్ రూపంలో నిర్వహించబడుతుంది. సబ్‌స్క్రిప్షన్ మొదలైన తొలిరోజు నుంచే మంచి స్పందనతో దూసుకెళ్లింది. చివరిరోజున 28 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయ్యింది. అత్యధికంగా క్వాలిఫైడ్ ఇనిస్టిట్యూషనల్ బయ్యర్ల కోట్ల 85.11 రెట్ల సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. నాన్ ఇన్స్టిట్యూషనల్ కోటా 15 రెట్లు సబ్‌స్క్రైబ్ అయ్యింది, రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 2.43 రెట్లు సబ్స్క్రిప్షన్ అందుకుంది. ఇప్పటికే యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి ఈ కంపెనీ రూ.2400 కోట్లు సమీకరించింది. ఫిన్‌టెక్ సంస్థ వన్ మొబిక్విక్ షేర్లు స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్టయ్యాయి. రూ.442.25 వద్ద స్టాక్ మార్కెట్లో ఎంట్రీ ఇచ్చాయి. అంటే లిస్టింగ్ ధర రూ.279తో ప్రస్తుత ఏకంగా 58.51శాతం ప్రీమియంతో దూసుకెళ్లాయి. మొబిక్విక్ సబ్‌స్క్రిప్షన్ తొలిరోజే అనూహ్య ఆదరణ సంపాదించుకుంది. తొలి గంటలోనే పూర్తి సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. ఇక చివరిరోజు ఏకంగా 119.38 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయింది. ఐపిఓలో భాగంగా మొత్తం 1.18 కోట్ల (1,18,71,696) షేర్లు జారీ చేయాలని నిర్ణయించుకుంది. రూ.572 కోట్ల ఐపిఓలో భాగంగా ధరల శ్రేణిని కంపెనీ 265-279రూపాయలుగా నిర్ణయించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.